

సాగరమాల ద్వారా మత్స్యకారులకు న్యాయం: మంత్రి అచ్చెన్నాయుడు

# అఖండ భూమి

AKANDA BHOOMI TELUGU DAILY

ఎడిటర్ : యం. ఈశ్వరయ్య — సంచలన దినపత్రిక



మున్సిపల్ ఎన్నికలు.. ప్రజలు కాంగ్రెస్‌కు బ్రహ్మరథం పట్టారు

ప్రచురణ:కర్నూలు,ఆంధ్రప్రదేశ్ సంపుటి : 03 సంచిక : 359 ఎడిటర్ : ఎం ఈశ్వరయ్య పేజిలు : 08, శనివారం 14-02-2026 సెల్ : 9440912389, 9490315559 వెల రూ. 2 రూ/

Published From kurnool : Circulated at Srikakulam,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor, Kurnool,

## అందుకే ఏకైక ప్రతిపక్ష పార్టీ అయిన వైఎస్సార్‌సీపీని ప్రధాన ప్రతిపక్షంగా గుర్తించడం లేదు

**తారిఖ్ రెహ్మాన్‌కు మోదీ అభినందనలు**

మాకు ఏం సంబంధం: వైఎస్ జగన్

ప్రభుత్వాన్ని గట్టిగా నిలదీయాలి: వైఎస్ జగన్

మండలిలో సంఖ్యా బలం ఉంది కాబట్టి ప్రజా సమస్యలపై గట్టిగా గొంతెత్తాలి

ఎమ్మెల్సీలకు వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ సీఎం వైఎస్ జగన్ దిశా నిర్దేశం

తిరుమల లడ్డూ విషయంలో చంద్రబాబు ఒక అబద్ధాన్ని సృష్టించి దానికి రెక్కలు కట్టారు

వైఎస్సార్‌సీపీపై నిరంతరం బురదజల్లుతూ దుష్ప్రచారం చేస్తున్నారు



శాసనసభలో ప్రజల తరఫున మన గొంతు వినిపించకూడదని ప్రభుత్వం కుట్ర చేస్తోందని, అందుకే ఏకైక ప్రతిపక్ష పార్టీ అయినప్పటికీ ప్రధాన ప్రతిపక్షంగా గుర్తించడం లేదని వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. కౌన్సిల్ (శాసన మండలి)లో మనకు మంచి సంఖ్యా బలం ఉందని, మిగతా 2లో

## ప్రత్యేక హోదా అడిగే సత్తా జగన్‌కు లేదు



ప్రధాని మోదీ చేతిలో సీఎం జగన్ కీలుబొమ్మగా మారారన్న షర్మిల

ఉపాధి హామీ పరిరక్షణ యాత్రలో భాగంగా నెల్లూరు జిల్లాలో పర్యటన

కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకాన్ని నీరుగారుస్తోందని ఆరోపణ

ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ప్రధాని నరేంద్ర మోదీ చేతిలో కీలుబొమ్మలా మారారని, బీజేపీని ఎదిరించే సత్తా ఆయనలో మిగతా 2లో

## జగన్ హయాంలో మద్యనిషేధం పేరుతో రేట్లు పెంచారు

**కల్తీ మద్యం స్కాంపై సిట్ విచారణ**

ఏపీ అసెంబ్లీ సమావేశాలు మూడో రోజు ప్రారంభమయ్యాయి. శుక్రవారం సభలో ప్రశ్నోత్తరాలు కొనసాగుతున్నాయి.

కల్తీ మద్యంపై సభ్యులు అడిగిన ప్రశ్నకు ఏపీ మంత్రి కొల్లు రవీంద్ర సమాధానం ఇచ్చారు.

కల్తీ మద్యంపై ఏపీ అసెంబ్లీలో వాడీవేడిగా చర్చలు జరుగుతున్నాయి.



ఏపీ అసెంబ్లీ సమావేశాలు మూడో రోజు ప్రారంభమయ్యాయి. శుక్రవారం సభలో ప్రశ్నోత్తరాలు కొనసాగుతున్నాయి. కల్తీ మద్యంపై మిగతా 2లో

## గతంలో హెరిటేజ్ సంస్థ రూ. 278కే నెయ్యి సరఫరా చేసింది



- తిరుపతి లడ్డూ నెయ్యి: చంద్రబాబుపై భూమన ఆరోపణలు
- తిరుపతి లడ్డూ నెయ్యి సరఫరాపై సీఎం చంద్రబాబును ప్రశ్నించిన భూమన
- ఇప్పుడు అదే సంస్థ రూ. 658కి సరఫరా చేయడంపై తీవ్ర ఆరోపణలు
- ధరల వ్యత్యాసం, నాణ్యతపై చంద్రబాబు సమాధానం చెప్పాలని డిమాండ్

తిరుపతి లడ్డూ ప్రసాదం తయారీకి ఉపయోగించే నెయ్యి ధర, నాణ్యత విషయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు రెండు నాల్కల ధోరణి అవలంబిస్తున్నారని వైసీపీ తీవ్రంగా విమర్శించింది. టీటీడీ మాజీ ఛైర్మన్, వైసీపీ నేత భూమన కరుణాకర్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ ఈ ఆరోపణలు చేశారు.గతంలో 2014-19 మధ్య మిగతా 2లో

ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దుతామన్న మంత్రి

వైసీపీ హయాంలో రూ.4064.59 కోట్లు ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు ఉన్నాయన్న మంత్రి

శాసనమండలిలో వైసీపీని నిలదీసిన నిలదీసిన మంత్రి నారా లోకేశ్

వైసీపీ హయాంలో రూ.4064.59 కోట్ల మేర ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు ఉన్నాయని విద్య, ఐటీ శాఖల మంత్రి మంత్రి నారా లోకేశ్ అన్నారు.

వైసీపీకి చిత్తశుద్ధి ఉంటే వీటిపై చర్చించేందుకు రావాలని, తాము సిద్ధంగా ఉన్నామని తెలిపారు.

ఆరోపణలు చేసి పారిపోవడం సరికాదని హితవు పలికారు. వాకౌట్ చేయడం వైసీపీకి ఫ్యాషన్‌గా మారిందని ఆగ్రహం వ్యక్తం చేశారు

ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలపై శాసనమండలిలో ప్రశ్నోత్తరాల సమయంలో అధికార, ప్రతిపక్షాల మధ్య మాటల యుద్ధం జరిగింది.

విపక్ష నేత బొత్స సత్యనారాయణ మున్సిపల్ శాఖ మంత్రిగా ఉన్నప్పుడు అన్న కాంటీన్లు మూసివేయబోమని సభలో చెప్పి మాటతప్పారని, ఇప్పుడు వైసీపీ పాలనలో ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు లేవంటూ నీతులు చెబుతున్నారని అన్నారు.

## 40 శాతం పాఠశాలలు 2 స్టార్ కంటే తక్కువగా ఉన్నాయి

**ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలను మెరుగుపరుస్తాం**

**వాకౌట్ చేయడం వైసీపీకి ఫ్యాషన్‌గా మారింది: నారా లోకేశ్**

**ఆరోపణలు చేసి పారిపోవడం సరికాదు**

**వైసీపీకి చిత్తశుద్ధి ఉంటే చర్చించేందుకు సిద్ధంగా ఉన్నాయి**

**నాడు-నేడుపై చిత్తశుద్ధి ఉంటే పెండింగ్ బిల్లులు ఎందుకు చెల్లించలేదు**

వైసీపీ హయాంలో రూ.4064.59 కోట్ల మేర ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు ఉన్నాయని విద్య, ఐటీ శాఖల మంత్రి మంత్రి నారా లోకేశ్ అన్నారు. వైసీపీకి చిత్తశుద్ధి ఉంటే వీటిపై చర్చించేందుకు రావాలని, తాము సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఆరోపణలు చేసి

టెన్త్, ఇంటర్ విద్యార్థులకు 100 రోజుల ప్రణాళిక అమలు చేస్తున్నాం. వాకౌట్ చేయడం వైసీపీకి ఫ్యాషన్. ఈ తలుపు నుంచి వెళతారు.



పారిపోవడం సరికాదని హితవు పలికారు. వాకౌట్ చేయడం వైసీపీకి ఫ్యాషన్‌గా మారిందని మిగతా 2లో

## అల్లు అర్జున్ సిగ్గుపడేలా అంబటి రాంబాబు సైగలు ఉన్నాయి



- నిన్న పుష్ప స్టైల్లో సైగలు చేసిన అంబటి రాంబాబు
- అంబటి కులం కార్డు బయటకు తీశారని అనురాధ మండిపాటు
- బీసీలను, ఆర్యవైశ్యులను దోచుకున్నారని ఆరోపణ
- తమ పార్టీ శ్రేణులను ఉత్సాహపరిచే విధంగా ఆయన రప్పా రప్పా పోజులు ఇచ్చారు.

నిన్న గుంటూరు కోర్టుకు తరలిస్తున్న సమయంలో పుష్ప సినిమా స్టైల్లో మాజీ మంత్రి, వైసీపీ నేత అంబటి రాంబాబు తగ్గేదే లే అంటూ సైగలు చేసిన సంగతి తెలిసిందే. తమ పార్టీ శ్రేణులను ఉత్సాహపరిచే విధంగా ఆయన రప్పా రప్పాఃపోజులు ఇచ్చారు. మిగతా 2లో


## ఇమ్రాన్‌ఖాన్ 85 శాతం కంటి చూపు కోల్పోయారు..!



ప్రస్తుతం ఆడియాలో జైల్లో ఉన్న పాకిస్తాన్ మాజీ ప్రధాని ఇమ్రాన్‌ఖాన్ ఆరోగ్య పరిస్థితి ఆందోళన కల్గిస్తున్నట్లు పలు నివేదికలు చెబుతున్నాయి.

ప్రస్తుతం ఆడియాలో జైల్లో ఉన్న పాకిస్తాన్ మాజీ ప్రధాని ఇమ్రాన్‌ఖాన్ ఆరోగ్య పరిస్థితి ఆందోళన కల్గిస్తున్నట్లు పలు నివేదికలు చెబుతున్నాయి. ఇప్పటికే ఎన్నో అనారోగ్య సమస్యలతో సతమవుతువుతున్న మిగతా 2లో

## భారత్‌తో ఒప్పందం చరిత్రాత్మకం: ట్రంప్



తాము భారతదేశంతో కుదుర్చుకున్న నూతన వాణిజ్య ఒప్పందం చరిత్రాత్మకమైనదని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అభివర్ణించారు.

వాషింగ్టన్: తాము భారతదేశంతో కుదుర్చుకున్న నూతన మిగతా 2లో

## భవిష్యత్ నేత కిమ్ జు యే



త్వరలో అధికారికంగా ప్రకటించనున్న కిమ్ జొంగ్ ఉన్

ఇప్పటికే వేదికను సిద్ధం చేసిన ఉత్తర కొరియా నేత

దక్షిణ కొరియా నిఘా వర్గాల తాజా అంచనా

సియోల్: ఉత్తరకొరియా అధ్యక్షుడు కిమ్ జొంగ్ ఉన్(42) తమ కుటుంబ పాలనను మిగతా 2లో

## జగన్‌కు విధ్వంసం, శవ రాజకీయాలంటే ఇష్టం



- జగన్ ఒక 'మర్చంట్ ఆఫ్ డెత్'... సోమిరెడ్డి తీవ్ర వ్యాఖ్యలు
- వైసీపీ అధినేత జగన్‌ను 'మర్చంట్ ఆఫ్ డెత్' అంటూ అభివర్ణించిన సోమిరెడ్డి
- ర్యాలీల్లో చనిపోయిన కార్యకర్తలను కూడా పరామర్శించరని విమర్శ
- తల్లిదండ్రులను దూషించే వారిని శిక్షించేలా ప్రత్యేక చట్టం తేవాలని డిమాండ్ మిగతా 2లో

రూ.10 కోట్లతో నిర్మించిన శ్రీకాళహస్తి గిరిప్రదక్షిణ మార్గాన్ని ప్రారంభించిన పవన్ కళ్యాణ్

రూ.40 కోట్లతో 22 ప్రధాన ఆలయాలకు రహదారుల నిర్మాణం చేపడుతున్నట్లు ప్రకటనపాలక మండళ్లు బాధ్యతాయుతంగా వ్యవహరిస్తే దేవాలయాల్లో ఎలాంటి అపచారాలు, తప్పులు జరగవని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు.

గత ప్రభుత్వ హయాంలో తిరుమల వంటి పుణ్యక్షేత్రంలోనే ఎన్నో అపచారాలు జరిగాయని, నాటి పాలక మండలి సరిగ్గా పనిచేసి ఉంటే ఆ పరిస్థితి వచ్చేది కాదని ఆయన విమర్శించారు.

రాజకీయాలకు అతీతంగా ఆలయాలను పరిరక్షించాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని సూచించారు

శుక్రవారం సచివాలయం నుంచి శ్రీకాళహస్తి గిరిప్రదక్షిణ మార్గాన్ని పవన్ కల్యాణ్ వర్చువల్‌గా ప్రారంభించారు.

సుమారు రూ.10 కోట్ల వ్యయంతో ఈ రహదారిని నిర్మించారు.

ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి, తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, దేవాదాయ శాఖ కార్యదర్శి డాక్టర్ హరి జవహర్ లాల్ పాల్గొన్నారు.

## పాలకమండళ్లు బాధ్యతగా ఉంటే ఆలయాల్లో అపచారాలు జరగవు

**తిరుమలలో అపచారాలకు నాటి పాలక మండలే కారణం**

**గత ప్రభుత్వ హయాంలో తిరుమలలో అనేక తప్పులు జరిగాయి**

**ఆలయాల అభివృద్ధి, ధర్మ పరిరక్షణకు కూటమి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుంది**



మన ఆలయాలు నాగరికతకు, సంస్కృతికి, వారసత్వానికి చిహ్నాలు. వాటి పరిరక్షణ మనందరి బాధ్యత. గత ప్రభుత్వం ఆలయాల పరిరక్షణను పూర్తిగా నిర్లక్ష్యం చేసింది.

పాలక మండళ్లు బాధ్యతాయుతంగా వ్యవహరిస్తే దేవాలయాల్లో ఎలాంటి అపచారాలు, తప్పులు జరగవని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. గత ప్రభుత్వ హయాంలో మిగతా 2లో

## అంబటి రాంబాబు తల్లిని తిడితే ఒకటి... మీ తల్లిని అంటే ఒకటా?



- శాసనమండలిలో అంబటి అంశంపై మాట్లాడిన బొత్స
- అంబటిపై దాడి చేయడం వల్లే ఆయన ఘాటుగా స్పందించారని వ్యాఖ్య
- అంబటిని వేధించిన వారంతా మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరిక

ఏపీ రాజకీయాల్లో మాజీ మంత్రి అంబటి రాంబాబు అరెస్ట్ వ్యవహారం వేడి పుట్టిస్తోంది. ఈ అంశంపై మిగతా 2లో

## ఇమ్రాన్‌ఖాన్ 85 శాతం కంటి చూపు కోల్పోయారు..!

ఇమ్రాన్‌ఖాన్ యొక్క కంటి చూపు సన్నగిల్లుతున్నట్లు కోర్టు నియమించిన న్యాయవాది సమర్పించిన నివేదికలో స్పష్టం చేశారు. ఇమ్రాన్ ఖాన్ తన కుడి కంటిలో 85% చూపు కోల్పోయి, ప్రస్తుతం కేవలం 15% మాత్రమే మిగిలి ఉందని వైద్య నివేదికలు వెల్లడించిన విషయాన్ని సదరు లాయర్ పేర్కొన్నారు. ఇమ్రాన్ పట్ల ఉద్దేశపూర్వకంగా అత్యంత అమానుషంగా అడియాలా జైలు అధికారులు వ్యవహరిస్తున్న తీరుతోనే కంటి చూపు సన్నగిల్లినట్లు ఆరోపిస్తున్నారు ఆయన సన్నిహితులు. గతేడాది అక్టోబర్ వరకు ఆయనకు సాధారణ చూపు ఉన్నప్పటికీ, తరువాత రక్త గడ్డకట్టడం (ఎశ్రీశీసీ ఎశ్రీశీ) వల్ల తీవ్రమైన నష్టం జరిగినట్లు వైద్యులు తెలిపారు. దీనిపై సుప్రీంకోర్టు జోక్యం చేసుకుని అత్యవసర వైద్య పరీక్షలు నిర్వహించాలని ఆదేశించింది. కొన్ని నివేదికలు ఆయనకు సరైన వైద్య సేవలు అందించకపోవడం వల్లే ఈ సమస్య మరింత తీవ్రమైందని పేర్కొంటున్నాయి. ఇమ్రాన్ ఖాన్ ఆరోగ్య పరిస్థితి పాకిస్తాన్‌లో రాజకీయంగా పెద్ద చర్చనీయాంశంగా మారింది. ఆయన చూపు కోల్పోవడం వైద్యపరమైన సమస్య మాత్రమే కాకుండా, జైలు పరిస్థితులు మరియు ప్రభుత్వ వైఖరిపై కూడా ప్రశ్నలు లేవనెత్తుతోంది.

## భారత్‌తో ఒప్పందం చరిత్రాత్మకం: ట్రంప్

వాణిజ్య ఒప్పందం చరిత్రాత్మకమైనదని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అభివర్ణించారు. మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ ఒప్పందం కారణంగా అమెరికా నుంచి బొగ్గు ఎగుమతులు భారీగా పెరుగుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. అమెరికా ప్రస్తుతం ప్రపంచంలోనే నంబర్ వన్ ఇంధన ఉత్పత్తిదారుగా ఎదిగిందన్నారు. జపాన్, కొరియా తదితర దేశాలతో పాటు భారత్‌తో కుదిరిన ఈ తాజా ఒప్పందాలు అమెరికా ఇంధన ఎగుమతులను మరింత విస్తృతం చేస్తాయని ట్రంప్ అన్నారు. తమ దేశ బొగ్గు ప్రపంచంలోనే అత్యుత్తమ నాణ్యత కలిగినదని ట్రంప్ పేర్కొన్నారు. గత ఏడాది ఫిబ్రవరిలో ప్రారంభమైన భారత్–అమెరికా వాణిజ్య చర్చలు దాదాపు ఏడాది కాలం పాటు సాగి, చివరకు ఒక కొలిక్కి వచ్చాయి. గత వారంలో ప్రధాని నరేంద్ర మోదీ, అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మధ్య జరిగిన టెలిఫోన్ సంభాషణలో ఈ తాత్కాలిక ఒప్పందానికి సంబంధించిన విధివిధానాలు ఖరారయ్యాయి. 2025 ఆగస్టులో రష్యా నుంచి ఇంధన కొనుగోళ్లు చేస్తున్నారనే నెపంతో అమెరికా.. భారత్‌పై 50 శాతం సుంకాలను విధించడంతో చర్చలు స్తంభించాయి. అయితే, తాజా దౌత్యపరమైన ముందడుగుతో ఇరు దేశాల మధ్య సత్సంబంధాలను చక్కదిద్దింది. ఈ నూతన ఒప్పందం ప్రకారం భారతీయ ఉత్పత్తులపై అమెరికా విధిస్తున్న దిగుమతి సుంకాలు భారీగా తగ్గనున్నాయి.

## భవిష్యత్ నేత కిమ్ జు యే

నాలుగో తరంలోనూ కొనసాగించేందుకు ప్రయత్నాలను వేగవంతం చేశారు. ఇందులో భాగంగా దేశ భావి నేతగా 13 ఏళ్ల కుమార్తె కిమ్ జుయేను త్వరలో ప్రకటించే అవకాశాలున్నాయి. ఈ విషయాన్ని సోదర దేశం దక్షిణ కొరియా నిఘా వర్గాలు వెల్లడించాయి. ఇటీవల దక్షిణకొరియా పార్లమెంట్ సభ్యులతో జరిగిన నేషనల్ ఇంటెలిజెన్స్ సర?వస్(ఎన్ఐఎస్) ఉన్నతాధికారులు సమావేశంలో ఈ అంశం చర్చకు వచ్చింది. ఈ నెలాఖరున జరిగే అధికార కమ్యూనిస్ట్ పార్టీ విస్తృత సమావేశంలో కిమ్ వచ్చే ఐదేళ్లలో సాధించాల్సిన ప్రభుత్వ ప్రధాన లక్ష్యాలను వెల్లడించడంతోపాటు తన అధికార నియంత్రణను పదిలం చేసుకునేందుకు చర్యలు తీసుకుంటారు. కిమ్ తన కుమార్తె కిమ్ జుయేను మొట్టమొదటిసారిగా 2022 నవంబర్‌లో జరిగిన క్షిపణి పరీక్షను తిలకించేందుకు తనతోపాటు తీసుకువచ్చారు.

## గతంలో హెరిటేజ్ సంస్థ రూ. 278కే నెయ్యి సరఫరా చేసింది

చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు, ఆయన కుటుంబానికి చెందిన హెరిటేజ్ ఫుడ్స్ తయారీ యూనిట్ అయిన ఇందాపూర్ ఫుడ్స్ అండ్ డెయిరీ ప్రొడక్ట్స్.. టీటీడీకి కేజీ నెయ్యిని రూ. 278 నుంచి రూ. 306 ధరలకే సరఫరా చేసిందని భూమన గుర్తుచేశారు. రూ. 300 లోపు నాణ్యమైన నెయ్యి ఎలా వస్తుందని ఇప్పుడు ప్రశ్నిస్తున్న చంద్రబాబు, ఆనాడు సరఫరా చేసిన నెయ్యి నాణ్యతపై సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

## అల్లు అర్జున్ సిగ్గుపడేలా అంబటి రాంబాబు సైగలు ఉన్నాయి

ఈ క్రమంలో అంబటిపై టీడీపీ ఎమ్మెల్సీ, శాసనమండలి చీఫ్ విప్ పంచుమర్తి అనురాధ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. హీరో అల్లు అర్జున్ కూడా సిగ్గుపడేలా అంబటి సైగలు ఉన్నాయని ఆమె ఎద్దేవా చేశారు. అన్ని వర్గాల ప్రజలను దోచుకున్న అంబటి... ఇప్పుడు కులం కార్డు బయటకు తీశారని పంచుమర్తి మండిపడ్డారు. అంబటిలాంటి అరాచక శక్తులకు కులాన్ని వాడుకునే అర్హత లేదని అన్నారు. కాపులతో పాటు, ఇతర సామాజిక వర్గాలను కూడా ఇబ్బంది పెట్టిన చరిత్ర అంబటిదని దుయ్యబట్టారు. చిరంజీవి, పవన్ కల్యాణ్ లను జగన్ తిట్టించినప్పుడు అంబటికి కాపు కులం గుర్తుకు రాలేదా? అని ప్రశ్నించారు. బీసీలను, ఆర్యవైశ్యులను అంబటి దోచుకున్నారని మండిపడ్డారు. మహిళలపై మురికి వ్యాఖ్యలు చేసిన నీచమైన వ్యక్తి అంబటి అని అనురాధ విమర్శించారు. ఆయన ఆడియో కాల్స్ బయటకు వచ్చినప్పుడే కుటుంబ సభ్యులు గడ్డి పెట్టి ఉంటే... ఈరోజు వారు రోడ్డెక్కాల్సిన అవసరం వచ్చి ఉండేది కాదని అన్నారు. కాపులను తాగుబోతులు అన్న అంబటిని కాపు సామాజికవర్గం దగ్గరకు రానివ్వదని చెప్పారు.

## జగన్‌కు విధ్వంసం, శవ రాజకీయాలంటే ఇష్టం

మాజీ మంత్రి, టీడీపీ సీనియర్ నేత సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి.. వైసీపీ అధినేత జగన్ పై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. జగన్‌ను 'మర్చంట్ ఆఫ్ డెత్' (మృత్యు వ్యాపారి) అని అభివర్ణించారు. జగన్‌కు విధ్వంసం, శవ రాజకీయాలు అంటే ఎంతో ఇష్టమని సోమిరెడ్డి విమర్శనాస్త్రాలు సంధించారు. ఈ సందర్భంగా సోమిరెడ్డి మాట్లాడుతూ.. "డిక్కీలో శవాన్ని వేసుకుని వచ్చిన తన ఎమ్మెల్సీ భుజాన్ని తట్టే నైజం జగన్‌ది. తన ర్యాలీలోనే కార్యకర్తలు చనిపోతే కనీసం పరామర్శకు వెళ్లరు. కానీ, బూతులు తిట్టిన వారిని మాత్రం పరామర్శిస్తారు. ర్యాలీలు చేపట్టి ఒకరిద్దరు చనిపోయేలా చేస్తారు. అందుకే జగన్‌ను 'మర్చంట్ ఆఫ్ డెత్' అంటాను" అని తీవ్రంగా విమర్శించారు. కేవలం శవ రాజకీయాలు చేసేందుకే జగన్ తన పార్టీని స్థాపించారని ఆయన ఆరోపించారు. రాజకీయ ప్రత్యర్థుల తల్లిదండ్రులను దూషించిన వారిని జగన్ కనీసం కట్టడి చేయరని సోమిరెడ్డి మండిపడ్డారు. రాజకీయాల్లో ఇలాంటి సంస్కృతి మంచిది కాదన్నారు. నేతల తల్లిదండ్రులను దూషించే వారిని కఠినంగా శిక్షించేందుకు వీలుగా రాష్ట్రంలో ఒక ప్రత్యేక చట్టాన్ని తీసుకురావాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఏపీ అసెంబ్లీలో వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై మాజీ మంత్రి, సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. జగన్ రెడ్డిని 'మర్చంట్ ఆఫ్ డెత్' అంటూ అభివర్ణించారు.

## అంబటి రాంబాబు తల్లిని తిడితే ఒకటి... మీ తల్లిని అంటే ఒకటా?

శాసనమండలిలో వైసీపీ ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. అంబటి రాంబాబు తల్లిని తిడితే ఒకటి... మీ తల్లిని అంటే ఒకటా? అని ఆయన ప్రశ్నించారు. మహిళల విషయంలో ఎవరు తప్పు చేసినా తప్పేనని అన్నారు. అంబటి రాంబాబు తల్లిని తిట్టిన వీడియోలు ఉన్నాయని తెలిపారు. అంబటిపై దాడి చేయడం వల్లే ఆయన ఘాటుగా స్పందించారని బొత్స అన్నారు. ఆయన విజ్ఞత కలిగిన వ్యక్తి కాబట్టే క్షమాపణ చెప్పారని తెలిపారు. అంబటిని వేధించిన వారంతా భవిష్యత్తుల్లో మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. ప్రజాస్వామ్యంలో ప్రజాప్రతినిధుల ఇళ్లపై దాడి చేయడం సరికాదని అన్నారు. మాజీ మంత్రి జోగి రమేశ్ ఇంటిపై కూడా దాడి చేశారని విమర్శించారు. మహిళలను బయటకు తీసుకొచ్చి రాజకీయ మైలేజీ కోసం ప్రయత్నిస్తున్నారని మండిపడ్డారు. ఆంధ్రప్రదేశ్ శాసనమండలిలో ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలపై రచ్చ మొదలైంది.

## సాగరమాల ద్వారా మత్స్యకారులకు న్యాయం: మంత్రి అచ్చెన్నాయుడు

ఏపీ అసెంబ్లీ సమావేశాల్లో మూడోరోజు ప్రశ్నోత్తరాల కార్యక్రమం కొనసాగుతోంది. పెందుర్తి నియోజకవర్గంలో మినీ జెట్టి నిర్మాణంపై పంచకర్ల రమేశ్ బాబు ప్రశ్నించారు. ఆయన అడిగిన ప్రశ్నకు ఏపీ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు సమాధానం ఇచ్చారు. జువలదిన్నె, మచిలీపట్నం వంటి ఫిషింగ్ హార్బర్‌ల నిర్మాణాలు తుది దశలో ఉన్నాయని వివరించారు. పనులు లేని సమయంలో రూ.10 వేల నుంచి రూ.20 వేలకు పెంచి పని కల్పించామన్నారు. విశాఖపట్నం హార్బర్ చాలా దారుణంగా తయారైందని అన్నారు. విశాఖపట్నం పోర్టు అథారిటీ ఆధ్వర్యంలో అధునాతన పనులు చేస్తున్నామని చెప్పుకొచ్చారు. సాగరమాల కార్యక్రమం ద్వారా మత్స్యకారులను న్యాయం చేస్తామన్నారు. కాకినాడ ఫిషింగ్ హార్బర్‌ను మరింత అభివృద్ధి చేస్తామని తెలిపారు. ముత్యాలమ్మపాలెం జెట్టి నిర్మాణానికి సరైనదని ప్రభుత్వం రిపోర్టు కూడా ఇచ్చిందని అచ్చెన్నాయుడు పేర్కొన్నారు.

## మున్సిపల్ ఎన్నికలు.. ప్రజలు కాంగ్రెస్‌కు బ్రహ్మరథం పట్టారు

మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ అత్యధిక స్థానాలు గెలుచుకుంది. హస్తం పార్టీ విజయంపై తెలంగాణ ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు కీలక వ్యాఖ్యలు చేశారు. గాంధీభవన్ వేదికగా మంత్రి జూపల్లి శుక్రవారం మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్‌పై నమ్మకంతో మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు స్పష్టమైన తీర్పు ఇచ్చారని చెప్పుకొచ్చారు. ఎన్నికలు ఏవైనా విజయం కాంగ్రెస్‌దేనని మరోసారి రుజువైందన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి బ్రహ్మరథం పట్టారన్నారు. సీఎం రేవంత్ రెడ్డి సారథ్యంలోని ప్రజా ప్రభుత్వ పనితీరుకు ఈ ఫలితాలే నిదర్శనమని మంత్రి జూపల్లి కృష్ణారావు చెప్పుకొచ్చారు. తమ పాలన పట్ల ప్రజలు సంతృప్తిగా ఉన్నారని తెలిపారు. ఇది కాంగ్రెస్ పార్టీ శ్రేణుల సమష్టి విజయమన్నారు. ప్రతిపక్షాల విమర్శలను ప్రజలు పట్టించుకోవడం లేదని చెప్పుకొచ్చారు.

# 40 శాతం పాఠశాలలు 2 స్టార్ కంటే తక్కువగా ఉన్నాయి

ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలపై శాసనమండలిలో ప్రశ్నోత్తరాల సమయంలో అధికార, ప్రతిపక్షాల మధ్య మాటల యుద్ధం జరిగింది. ముందుగా మంత్రి డోలా బాలవీరాంజనేయ స్వామి మాట్లాడుతూ, విపక్ష నేత బొత్స సత్యనారాయణ మున్సిపల్ శాఖ మంత్రిగా ఉన్నప్పుడు అన్న కాంటీన్లు మూసివేయబోమని సభలో చెప్పి మాటతప్పారని, ఇప్పుడు వైసీపీ పాలనలో ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు లేవంటూ నీతులు చెబుతున్నారని అన్నారు. దీనిపై మంత్రి లోకేశ్ స్పందిస్తూ, మండలి వైసీపీ పక్ష నేత బొత్స సత్యనారాయణ ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు లేవని చెబుతున్నారని, 2020- 2021 ఏడాది క్యూ-4 పెండింగ్ 683.1 కోట్లు, 2023-24 క్యూ-2, క్యూ-3, క్యూ-4 బకాయిలు 1753.98 కోట్లు, 2023-24 ఏడాది గమనిస్తే ఎంటీఎఫ్ ఎరియర్లు సుమారు రూ.895 కోట్లు బకాయిలు పెట్టారని అన్నారు. వైసీపీ ప్రభుత్వంలో ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించినట్లు సభ్యులు చెబుతున్నారని, ప్రభుత్వం మారే సమయం లోనూ రూ.645 కోట్ల బకాయిలు చెల్లించలేదని అన్నారు. తాను ఈ విషయాలను పూర్తి ఆధారాలతో చెబుతున్నానని లోకేశ్ అన్నారు. విద్యాశాఖ మంత్రిగా మాట్లాడేందుకు తనకు హక్కు ఉందని స్పష్టం చేశారు. ఈ వ్యాఖ్యలపై బొత్స స్పందిస్తూ, వైసీపీ హయాంలో రూ.4 వేల కోట్ల బకాయిలు లేవని, రెండు వాయిదాలు మాత్రమే ఉన్నాయని తెలిపారు. ఈ ప్రభుత్వం ఇంటర్ విద్యను పట్టించుకోవడం లేదని ఆరోపించారు. ఇందుకు నిరసనగా వాకౌట్ చేస్తున్నట్లు చెప్పారు. వైసీపీ వాకౌట్ చేయడంపై నారా లోకేశ్ స్పందించారు. "నిజాలు చేదుగా ఉంటాయి. వైసీపీ సభ్యులు అబద్దాలు చెప్పి బయటకు వెళుతున్నారు. ఇంటర్ విద్యపై దృష్టి పెట్టడం లేదంటున్నారు. ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో 70 వేల మంది విద్యార్థులు పెరిగారు. అదీ ఈ ప్రభుత్వ చిత్తశుద్ధి. వైసీపీ ఐదేళ్ల కాలంలో కనీసం పుస్తకాలు, బ్యాగ్స్ ఇవ్వలేదు. మధ్యాహ్న భోజనం రద్దు చేసి వెళ్లిపోయారు. ఇప్పుడు మమ్మల్ని ప్రశ్నించే నైతిక హక్కు లేదు. మేం ఇంటర్ లో మధ్యాహ్న భోజన పథకాన్ని పునరుద్ధరించాం. పుస్తకాలు ఇస్తున్నాం. టెన్త్, ఇంటర్ విద్యార్థులకు 100 రోజుల ప్రణాళిక అమలు చేస్తున్నాం. వాకౌట్ చేయడం వైసీపీకి ఫ్యాషన్. ఈ తలుపు నుంచి వెళతారు. హాయిగా టీ తాగి ఆ తలుపు నుంచి వస్తారు" అని ఎద్దేవా చేశారు. చిత్తశుద్ధి ఉంటే వైసీపీ మా ప్రశ్నలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. తమకు చిత్తశుద్ధి ఉంది కాబట్టే సమాధానం ఇస్తున్నామని అన్నారు. సమస్యలు లేవని మేం చెప్పడం లేదన్నారు. వాటిని వినడానికి అలాగే పరిష్కరించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని అన్నారు. పరదాలు కట్టుకుని తాము తిరగడం లేదని మంత్రి లోకేశ్ అన్నారు. ఇప్పుడు అసెంబ్లీకి ముఖ్యమంత్రి వస్తుంటే ప్రజలు నవ్వుతూ చేతులు ఊపుతున్నారని, గత ముఖ్యమంత్రి మాత్రం రోడ్లపై 3వేల మంది పోలీసులను పెట్టేవారని ఎద్దేవా చేశారు. నాడు యుద్ధవాతావరణం ఉండేదని అన్నారు. ఇప్పుడు ప్రజలు ప్రశాంతంగా, హాయిగా తిరగగలుగుతున్నారని, ఇదీ తమ చిత్తశుద్ధి అన్నారు. ఆరోపణలు చేసి పారిపోవడం సరికాదని, విపక్ష నేతను పిలిపించాలని అన్నారు. వైసీపీ హయాంలో 12 లక్షల మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలకు దూరం అయ్యారని విమర్శించారు. ప్రశ్నించే హక్కు తనకు ఉందని, వైసీపీకి చిత్తశుద్ధి ఉంటే చర్చించేందుకు సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలను మెరుగుపరుస్తామని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ పేర్కొన్నారు. పాఠశాలలకు సంబంధించి శాసనమండలిలో సభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రి సమాధానం చెప్పారు. 2020 నుంచి 2026 వరకు ఆర్థిక సంవత్సరాల వారీగా మనబడి నాడు-నేడు, మనబడి-మన భవిష్యత్ పథకాల కింద ఖర్చు చేసిన నిధుల వివరాలు, ఆయా పథకాల కింద పూర్తిగా అభివృద్ధి చేసిన, ఇంకా అభివృద్ధి చేయాల్సిన పాఠశాలల వివరాలపై సభ్యులు పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, టి.కల్పలత, ఎంవీ రామచంద్రారెడ్డి ప్రశ్నించారు. మంత్రి లోకేశ్ స్పందిస్తూ, కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కోసం రూ.7,500 కోట్లు ఖర్చుపెట్టాల్సిన అవసరం ఉందని అధికారులు తమ దృష్టికి తీసుకువచ్చారని అన్నారు. అయితే ప్రతి పాఠశాలకు స్టార్ రేటింగ్ ఇవ్వాలని తాను సూచించానని అన్నారు. 18 అంశాలపై ఈ రేటింగ్ ఇచ్చి పలు అంశాలను గమనించామని అన్నారు. సుమారు 40 శాతం పాఠశాలలు 2 స్టార్ కంటే తక్కువగా ఉన్నాయని, వీటిని అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో ఉన్నామని అన్నారు. క్రిటికల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ చాలా ముఖ్యమని అన్నారు. నేను చిత్తూరు పర్యటకు వెళ్లినప్పుడు కొన్ని పాఠశాలల్లో లీక్ ప్రూఫ్ భవనాలు లేవు. పేయింటింగ్, కూర్చోవడానికి బెంచీలు, ఇతర మౌలిక సదుపాయాలు లేవు. ముందు లీక్ ప్రూవ్ బిల్డింగ్స్, బెంచీలు, పెయింటింగ్, ఫర్నిచర్, వాటర్, టాయిలెట్స్ అందించాలని మేం లక్ష్యంగా పెట్టుకున్నాం. పాఠశాలల్లో పెండింగ్ వర్క్స్ ఎక్కడ ఉన్నాయో మొత్తం సమీక్ష చేస్తున్నాం. జీవో 117కు ప్రత్యామ్నాయంగా మోడల్ ప్రైమరీ స్కూల్స్ కింద తరగతికో ఉపాధ్యాయుడు విధానాన్ని తీసుకువచ్చాం. గతంలో కేవలం 3 శాతం పాఠశాలల్లో తరగతికో ఉపాధ్యాయుడు ఉంటే ఇప్పుడు 33 శాతానికి తీసుకువచ్చాం.

# పాలకమండళ్లు బాధ్యతగా ఉంటే ఆలయాల్లో అపచారాలు జరగవు

తిరుమల వంటి పుణ్యక్షేత్రంలోనే ఎన్నో అపచారాలు జరిగాయని, నాటి పాలక మండలి సరిగ్గా పనిచేసి ఉంటే ఆ పరిస్థితి వచ్చేది కాదని ఆయన విమర్శించారు. రాజకీయాలకు అతీతంగా ఆలయాలను పరిరక్షించాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని సూచించారు. శుక్రవారం సచివాలయం నుంచి శ్రీకాళహస్తి గిరిప్రదక్షిణ మార్గాన్ని పవన్ కల్యాణ్ వర్చువల్‌గా ప్రారంభించారు. సుమారు రూ.10 కోట్ల వ్యయంతో ఈ రహదారిని నిర్మించారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి, తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, దేవాదాయ శాఖ కార్యదర్శి డాక్టర్ హరి జవహర్ లాల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ మాట్లాడుతూ.. మన ఆలయాలు నాగరికతకు, సంస్కృతికి, వారసత్వానికి చిహ్నాలు. వాటి పరిరక్షణ మనందరి బాధ్యత. గత ప్రభుత్వం ఆలయాల పరిరక్షణను పూర్తిగా నిర్లక్ష్యం చేసింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక, మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి నేతృత్వంలో ఆలయాల అభివృద్ధికి, ధర్మ పరిరక్షణకు పెద్దపీట వేస్తున్నాం,c అని అన్నారు. అరుణాచలంలో మాదిరిగా శ్రీకాళహస్తిలోనూ గిరిప్రదక్షిణ చేయాలన్న కోరిక తనకు ఉందని, త్వరలోనే క్షేత్రాన్ని సందర్శించి స్వామి, అమ్మవార్లను దర్శించుకుంటానని తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మార్గనిర్దేశకత్వంలో, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రంలోని ఆలయాలను అభివృద్ధి చేస్తున్నట్లు పవన్ కల్యాణ్ వివరించారు. దేవాదాయ శాఖ సహకారంతో రూ.40 కోట్లకు పైగా నిధులతో 22 ప్రధాన దేవాలయాలకు రహదారి వసతి కల్పిస్తున్నామని తెలిపారు. కోటప్పకొండ, వాడపల్లి సహా అనేక క్షేత్రాల్లో రోడ్ల నిర్మాణం చేపట్టామని పేర్కొన్నారు. శివరాత్రి బ్రహ్మోత్సవాల అనంతరం గిరిప్రదక్షిణ మార్గంలో మొక్కలు నాటే కార్యక్రమం చేపడతామని చెప్పారు. అరుణాచలం తరహాలో ప్రతి పౌర్ణమికీ శ్రీకాళహస్తిలో కైలాసగిరి ప్రదక్షిణ నిర్వహించాలని నూతన పాలక మండలికి ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి నుంచి తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్లు, ఆలయ ఛైర్మన్ కొట్టే సాయి ప్రసాద్, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కోలా ఆనంద్, ఆలయ ఈవో బాపిరెడ్డి, ఇతర అధికారులు వర్చువల్‌గా పాల్గొన్నారు. వారసత్వం, కళాసంపద, ధర్మ పరిరక్షణ.. ఆలయాల చుట్టూనే ఉందని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు. నాగరికతకు ఆలయాలు చిహ్నాలని పేర్కొన్నారు. శ్రీకాళహస్తిలో గిరి ప్రదక్షిణను శుక్రవారం వర్చువల్‌గా ప్రారంభించారు డిప్యూటీ సీఎం. ఈ సందర్భంగా పవన్ మాట్లాడుతూ.. శ్రీకాళహస్తి ఆలయ దర్శనానికి త్వరలోనే తప్పకుండా వస్తానన్నారు. జగన్ హయాంలో పలు ఆలయాల్లో అపచరాలు చాలా జరిగాయని ఈ సందర్భంగా ప్రస్తావించారాయన. వైసీపీ హయాంలో పాలకమండళ్లు వారి విధులను సరిగ్గా నిర్వహించి ఉంటే తిరుమలతో పాటు ఆలయాల చుట్టూ ఇన్ని అపచారాలు జరిగేవి కాదని పవన్ తెలిపారు. రాజకీయాలకు తావు లేకుండా దేవుడికి కృతజ్ఞత పూర్వకంగా పాలకమండళ్లు పని చేయాలని సూచించారు. 22 కిలోమీటర్ల గిరి ప్రదక్షిణకు రూ.10 కోట్ల రూపాయలు వెచ్చించామని తెలిపారు. ప్రతి ఒక్క భక్తునికీ ఈ గిరి ప్రదక్షిణతో ద్వారా కైలాసగిరి ప్రదక్షిణ చేసిన ఫలతం దక్కాలన్నారు. 22 ప్రధాన ఆలయాలతో పాటు అనేక ఆలయాలకు వెళ్లే రోడ్లను అభివృద్ధి చేస్తున్నామని పవన్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పాల్గొని గవర్నర్‌కు ధన్యవాదాలు తెలిపారు. అనంతరం కేంద్ర బడ్జెట్‌పై చర్చలు కొనసాగాయి. 5 కోట్ల మంది ప్రజల ఆకాంక్షలను మోసుకెళ్లే బడ్జెట్ ఇదని చెప్పుకొచ్చారు. అపార అనుభవంతో గత ప్రభుత్వ వారసత్వ సమస్యలను సీఎం చంద్రబాబు పరిష్కరిస్తున్నారని చెప్పుకొచ్చారు. మరో మూడు నెలల్లో కూటమి ప్రభుత్వం రెండేళ్లు పూర్తిచేసుకుంటుందని తెలిపారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీని ప్రశంసించారు. 'నీలో సాహసం ఉంటే దేశం అంధకారంలో ఉంటుందా...' అని కవి శేషేంద్ర చెప్పిన కవితను.. మోదీని ఉద్దేశించి కొనియాడారు పవన్ కల్యాణ్ సంక్షేమ ఆంధ్రప్రదేశ్ మాత్రమే కాదని ఆధ్యాత్మిక ఆంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దుతామని.. ఇందుకోసం అనేక కార్యక్రమాలు చేపట్టామని ఏపీ దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి పేర్కొన్నారు. 15,016 ఆలయాలకు పాలకమండళ్లను వేయాల్సి ఉందని తెలిపారు.

# అందుకే ఏకైక ప్రతిపక్ష పార్టీ అయిన వైఎస్సార్‌సీపీని ప్రధాన ప్రతిపక్షంగా గుర్తించడం లేదు

ప్రజా సమస్యలపై గొంతెత్తి ప్రభుత్వాన్ని గట్టిగా నిలదీయాలని ఎమ్మెల్సీలకు దిశా నిర్దేశం చేశారు. తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో గురువారం వైఎస్ జగన్ అధ్యక్షతన పార్టీ శాసనసభాపక్ష సమావేశం జరిగింది. ఈ సందర్భంగా బడ్జెట్ సమావేశాల నేపథ్యంలో అనుసరించాల్సిన వ్యూహంపై సభ్యులకు దిశా నిర్దేశం చేశారు. 'అందరూ యుద్ధంలో ఉన్నారు. నా కంటే మీకే ఇంకా బాగా తెలుసు. అందుకే మీరు కూడా సమర్థవంతంగా పోరాడతారు. మనకు శాసనసభలో బలం తక్కువ. అక్కడ మన గొంతు వినపడకూడదన్న సంకల్పంతో ప్రభుత్వం ఉంది. సభలో ఉన్న ఏకైక ప్రతిపక్షం వైఎస్సార్‌సీపీ మాత్రమే. అయినా ప్రధాన ప్రతిపక్షంగా గుర్తింపు ఇవ్వడం లేదు. ఎందుకంటే, మనకు ఆ గుర్తింపును ఇస్తే, విపక్ష నేతకు కూడా సీఎంకు ఎంత సమయం ఇస్తారో దాదాపుగా అంతే సమయం మాట్లాడే అవకాశం ఇవ్వాల్సి వస్తుంది. అలా ఇవ్వడం ఇష్టం లేదు కాబట్టే, మన పార్టీని ప్రధాన ప్రతిపక్షంగా గుర్తించడం లేదు. ఇలాంటి పరిస్థితుల్లో ప్రజా సమస్యలపై గొంతెత్తలేం కాబట్టి, ఇక్కడ మీడియాతో మాట్లాడుతున్నాం. ఆధారాలతో సహా, అన్నీ వివరిస్తున్నాం' అన్నారు. ఈ సందర్భంగా వైఎస్ జగన్ ఇంకా ఏమన్నారంటే..

వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో సమావేశంలో మాట్లాడుతున్న వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కౌన్సిల్‌లో మనకు బలం ఉంది. కాబట్టి మనకు మాట్లాడే అవకాశం వస్తుంది. మనకు మైక్ ఇస్తారు కాబట్టి, ప్రజల సమస్యలను గట్టిగా వినిపించే వీలుంది. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలన్నీ మీకు తెలుసు. సబ్జెక్టుల వారీగా పూర్తి అవగాహన పెంచుకోండి. అప్పుడే మనం గట్టిగా మాట్లాడగలం. దేనికైనా మంచి ప్రిపరేషన్ అవసరం. అవగాహన పెంచుకుంటే బాగా మాట్లాడగలుగుతాం. ఏ అంశంపై మాట్లాడినా తగిన ఆధారాలు, సాక్ష్యాలు చూపి మాట్లాడాలి. అప్పుడే మన గొంతు బలంగా పోతుంది. తిరుమల లడ్డూ ప్రసాదం విషయంలో చంద్రబాబు ఒక అబద్ధాన్ని సృష్టించి దానికి రెక్కలు కట్టారు. అంబటి రాంబాబు, జోగి రమేష్ ఇళ్లపై దాడులు, విడదల రజిని, బొల్లా బ్రహ్మనాయుడు, భూమన కరుణాకర్‌రెడ్డిలపై దాడులు కానీ, కాకాణి గోవర్ధన్‌రెడ్డిపై అక్రమ కేసులు.. ఇవన్నీ తిరుమల లడ్డూ వ్యవహారంలో ప్రశ్నించడాన్ని తట్టుకోలేక చంద్రబాబు చేసినవే. చివరకు చంద్రబాబుకు మంచి బుద్ధి ప్రసాదించాలని మనం గుళ్లలో పూజలు చేసినా, చంద్రబాబు తట్టుకోలేకపోతున్నారు. ఏకంగా భౌతిక దాడులు చేస్తున్నారు. ఒక అబద్ధం సృష్టించి, దానికి రెక్కలు కట్టి ప్రచారం చేయడం తొలిసారి చూస్తున్నాం. అసలు కల్తీ నెయ్యి సరఫరాకు, వైఎస్సార్‌సీపీకి ఏమాత్రం సంబంధం లేదు. టీటీడీలో నెయ్యి సేకరణకు ఒక నిర్దిష్టమైన పటిష్ట విధానం ఉంది. నెయ్యి తెచ్చిన ట్యాంకర్లు కేంద్ర ప్రభుత్వం అక్రిడేటెడ్ ల్యాబ్ నుంచి సర్టిఫికెట్ తీసుకురావాలి. అలా వచ్చిన ట్యాంకర్‌లోని నెయ్యిని మళ్లీ టీటీడీ కూడా పరీక్షిస్తుంది. ఆ రిపోర్టు కూడా పాజిటివ్‌గా ఉంటేనే లోపలికి పంపిస్తారు. ఇదే పద్ధతిలో నాణ్యత లేక మన హయాంలో 18 సార్లు ట్యాంకర్లు వెనక్కు పంపాం. అంతకు ముందు చంద్రబాబు హయాంలో కూడా 201419 మధ్య 15 ట్యాంకర్లు వెనక్కు పంపారు. మరి ఇలాంటి పద్ధతి ఉన్నప్పటికీ కూడా దొడ్డిదారిన రిజెక్ట్ చేసినవి, తిరిగి టీటీడీకి వచ్చాయంటే, దానికి సమాధానం చెప్పాల్సింది చంద్రబాబే కదా? మరి వీటన్నింటినీ మన పార్టీకి, మన ప్రభుత్వ కాలానికి ఆపాదించి రోజూ బురద చల్లుతున్నారు. వాస్తవానికి సీబీఐ చార్జిషీటులో అభియోగాలు ఎదుర్కొంటున్న కంపెనీలే 201419 మధ్య కూడా నెయ్యిని సరఫరా చేశాయి. ప్రీమియర్ డెయిరీ 2016, 2017, 2018లో కూడా నెయ్యి సరఫరా చేసింది. కానీ, కేవలం మన ప్రభుత్వానికి ఆపాదించి కుట్రలు చేస్తున్నారు.

# జగన్ హయాంలో మద్యనిషేధం పేరుతో రేట్లు పెంచారు

సభ్యులు అడిగిన ప్రశ్నకు ఏపీ మంత్రి కొల్లు రవీంద్ర సమాధానం ఇచ్చారు. కల్తీ మద్యంపై ఏపీ అసెంబ్లీలో వాడీవేడిగా చర్చలు జరుగుతున్నాయి. కల్తీ మద్యానికి సంబంధించి 29 కేసులు నమోదు చేశామని తెలిపారు. కల్తీ మద్యం తరలింపునకు ఉపయోగించిన 34 వాహనాలను సీజ్ చేశామని చెప్పుకొచ్చారు. వైసీపీ హయాంలో ఇతర రాష్ట్రాల నుంచి ఏపీకి తీసుకొచ్చిన నాన్ డ్యూటీ పెయిడ్ లిక్కర్‌పై 31,081 కేసులు నమోదయ్యాయని తెలిపారు. ఈ కేసుల్లో రవాణాకు ఎన్‌డీపీఎల్ అక్రమ రవాణాకు ఉపయోగించిన 10,232 వాహనాలను స్వాధీనం చేసుకున్నట్టు మంత్రి రవీంద్ర పేర్కొన్నారు. కల్తీ మద్యం స్కాంపై 13 ల్యాబ్‌లలో సిట్ అధికారులు పరిశీలించిన తర్వాతే విచారణ చేస్తున్నారని తెలిపారు. వైసీపీ హయాంలో ఎన్నికల ముందు సంపూర్ణ మద్యనిషేధం అని చెప్పి తర్వాత రేట్లు పెంచారని ధ్వజమెత్తారు. వైసీపీ హయాంలో మద్యం ధర పెంచారని.. చాలా మంది ఈ ధరలు చెల్లించలేక జంగారెడ్డిగూడెం లాంటి చోట కల్తీ మద్యం తాగి చనిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. మద్యం సరఫరాను నాడు అంతా ఒక మాఫియాలా చేశారని ఆరోపించారు. ములకల చెరువు కల్తీ మద్యం కేసులో వైసీపీ హయాంలో మంత్రులుగా పనిచేసిన వారు కూడా నిందితులుగా ఉన్నారని ప్రస్తావించారు. కూటమి ప్రభుత్వంలో ఎక్కడ కల్తీ లిక్కర్ సరఫరా జరగకుండా నవోదయం పేరుతో క్యాంపెయిన్ చేస్తున్నామన్నారు. జగన్ హయాంలో దశలవారీ మద్యం నిషేధమని చెప్పి తుంగలో తొక్కిందని మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్ అన్నారు. ఈ కేసులో ముద్దాయిల్లో విజయసాయి రెడ్డి ఒకరిగా ఉన్నారని ప్రస్తావించారు. కింగ్ పిన్, ఆయన వెనుక ఉన్న కింగ్ ఎవరో ఈ కేసులో బయటకు రావాలని చెప్పారు. రూ.3,500 కోట్ల స్కాంలో 360 రోజులయినా బెయిల్ ఇవ్వమని సుప్రీంకోర్టు స్పష్టం చేసిందని అన్నారుఈ కేసుపై సిట్ అధికారులు విచారణ చేస్తున్నారని.. ఈ స్కాంలో రూ.3500 కోట్లు కుంభకోణం జరిగినట్లుగా తెలుస్తోందన్నారు. మద్యం ధర పెంచితే తాగరనే సాకుతో నాణ్యమైన మద్యాన్ని మందుబాబుల నుంచి దూరం చేశారని అన్నారు. కూటమి అధికారంలోకి వచ్చాక నాణ్యమైన మద్యాన్ని రూ.99లకే అందిస్తోందని చెప్పుకొచ్చారు. జగన్ హయాంలో తప్పు చేశారని.. నాటి ప్రభుత్వం తీసుకున్న అసంబద్ధమైన విధానం మంచిది కాదని ఎమ్మెల్యే కృష్ణ ప్రసాద్ పేర్కొన్నారు. కానీ రాష్ట్రం వచ్చాక తీరని అన్యాయం జరిగిందని కేసీఆర్ కుమార్తె, జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆరోపించారు. బాగ్ లింగంపల్లిలో తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో జరిగిన ఉద్యమకారుల ఆత్మగౌరవ సభలో కవిత మాట్లాడుతూ... ఉద్యమ సోయి లేని రేవంత్ రెడ్డి సీఎం కావడం తెలంగాణ చేసుకున్న దౌర్భాగ్యమని మండిపడ్డారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను రాబోయే బడ్జెట్‌లో కాంగ్రెస్ ప్రభుత్వం తప్పక నెరవేర్చాలని డిమాండ్ చేశారు. హామీలు నెరవేర్చకపోతే ఊరుకోబోమని హెచ్చరించారు. బీఆర్ఎస్‌కు అధికారం ఇచ్చినా చేదు జ్ఞాపకాలే మిగిలాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రొఫెసర్ కోదండరామ్, ఆకునూరి మురళి వంటివారు రేవంత్‌తో కలవడంతోనే తాము కాంగ్రెస్‌ను నమ్మామని... కానీ రెండున్నరేళ్లుగా ప్రొఫెసర్ కోదండరామ్ మాట్లాడటం లేదని కవిత విమర్శించారు. బడ్జెట్ లో హామీలకు సంబంధించిన నిర్ణయాలు లేకపోతే కోదండరామ్ ను ప్రశ్నిస్తామని హెచ్చరించారు. త్వరలోనే కొత్త రాజకీయ పార్టీ పెడతామని కవిత ప్రకటించారు. అది పక్కా రాజకీయ పార్టీ కాదని, తెలంగాణ అస్తిత్వాన్ని కాపాడే పార్టీ అని స్పష్టం చేశారు. సహనశీలత లేకపోవడం, అహంకారం కారణంగానే బీఆర్ఎస్ అధికారం కోల్పోయిందని, మంచితనం, భోళాతనం తెలంగాణ తత్వమని చెప్పారు. అవి కోల్పోతే మనల్ని మనం కోల్పోయినట్టేనని అన్నారు. ఉద్యమకారులు, అమరవీరుల కుటుంబాల వైపే ధర్మం ఉందని, వారి కోసం పోరాటం చేస్తామని కవిత ప్రకటించారు. జయశంకర్ సార్ విగ్రహం కేబీఆర్ పార్క్‌లో లేదా ట్యాంక్ బండ్‌పై పెట్టాలని అప్పట్లో మున్సిపల్ శాఖ మంత్రిని ఎన్నోసార్లు అభ్యర్థించినా సాధ్యం కాలేదని అన్నారు.

# ప్రత్యేక హోదా అడిగే సత్తా జగన్‌కు లేదు

ఎప్పుడో చచ్చిపోయిందని ఏపీ కాంగ్రెస్ కమిటీ (ఏపీసీసీ) అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్రస్థాయిలో విమర్శించారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తేనే రాష్ట్రంలో సువర్ణ అధ్యాయం మొదలవుతుందని అన్నారు. 'ఉపాధి హామీ పరిరక్షణ యాత్ర'లో భాగంగా గురువారం ఆమె నెల్లూరు జిల్లాలో పర్యటించారు. మనుబోలు మండలం అక్కంపేటలో జరిగిన బహిరంగ సభలో షర్మిల మాట్లాడారు. తొలుత తన తండ్రి, దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ "రాష్ట్రానికి ప్రత్యేక హోదా కావాలని అడిగే ఒక్క నాయకుడు కూడా రాష్ట్రంలో లేరు. రాష్ట్రంలోని అన్ని పార్టీల ఎంపీలు బీజేపీకి బినామీలుగా మారారు" అని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకాన్ని నీరుగారుస్తోందని, పథకం పునరుద్ధరణ జరిగే వరకు తమ పోరాటం ఆగదని స్పష్టం చేశారు. అనంతరం కావలి మండలం ఆముదాలదిన్నెలోనూ షర్మిల పర్యటించి, ఉపాధి హామీ పథకంపై కేంద్ర ప్రభుత్వ వైఖరిని ఎండగట్టారు. ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కిరణ్‌కుమార్‌తో పాటు పలువురు రాష్ట్ర, జిల్లా స్థాయి నాయకులు పాల్గొన్నారు. అనుభవం లేదని వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా అధికార డీఎంకేపై విజయ్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. సేలంలో శుక్రవారం జరిగిన ఎన్నికల ర్యాలీలో విజయ్ మాట్లాడారు. 'నా ఓటు.. నా హక్కు. ఎవరూ దాన్ని కొనలేరు' అంటూ ప్రతిజ్ఞ చేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. 'ఎన్నికల సమయంలో అనేక మంది వచ్చి మీకు వేల రూపాయలు ఇస్తారు. అది మీ డబ్బే.. దాన్ని తీసుకోండి. సొమ్ము తీసుకున్న తర్వాత.. గట్టిగా విజిల్ వేయండి' అని విజయ్ తన పార్టీ గుర్తును ప్రస్తావించారు. ఈ పోరాటం డీఎంకే, టీవీకే మధ్యనే ఉందన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో ప్రభుత్వం విఫలమైందని విజయ్ ఆరోపించారు. హామీలపై ప్రభుత్వం ప్రజలకు అసత్యాలు చెబుతూనే ఉందని విమర్శించారు. రాష్ట్రంలోని మహిళలకు భద్రత ఉందంటూ సీఎం గొప్పలు చెబుతున్నారని, అయితే వారిపై నేరాలు ఎందుకు పెరుగుతున్నాయని టీవీకే చీఫ్ ప్రశ్నించారు. తాను ఏ పార్టీని దెబ్బతీయాలనే ఉద్దేశంతో రాజకీయాల్లోకి రాలేదని, రాష్ట్ర ప్రజల కోసం మాత్రమే వచ్చానని స్పష్టంచేశారు. దోపిడీల్లో కూడా అనుభవం ఉంది. కానీ మాకు అందులో కూడా అనుభవం లేదు' అని కౌంటర్ ఇచ్చారు. కాంగ్రెస్‌తో పొత్తుకు రెడీ అంటున్న స్టాలిన్.. కాంగ్రెస్‌తో పొత్తు పనిచేయదంటూ గతంలో చేసిన వ్యాఖ్యలను విజయ్ గుర్తుచేశారు. తమిళనాడులోని మహిళలకు డీఎంకే ప్రభుత్వం రూ.5,000 అకౌంట్లో వేసిన సంగతి తెలిసిందే. అయితే, ఈ అంశంపై టీవీకే పార్టీ అధినేత, నటుడు విజయ్ స్పందించారు. ఎప్పుడూ లేనిది ఇప్పుడు ఒకేసారి అడ్వాన్స్‌గా డబ్బులు వేయడం ఏంటని ప్రశ్నించారు. అంతేకాదు.. మహిళలు ఆ డబ్బులు తీసుకుని, తన పార్టీ టీవీకేకు అండగా నిలవాలని సూచించారు. తన విజిల్ గుర్తు అధికార పార్టీని భయపెడుతోందని, అందువల్లే ఈ డబ్బులు పంపిణీ చేశారని విజయ్ అభిప్రాయపడ్డారు.

అఖండ భూమి

శనివారం 14-02-2026

# చరిత్ర సృష్టించిన భారతీయ కిరణం..!




**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 13 (అఖండ భూమి న్యూస్):** ప్రపంచ చదరంగం (చెస్) చరిత్రలోనే ఒక అద్భుతం జరిగింది. చైనాకు చెందిన డింగ్ లిరెన్‌ను ఓడించి, మన భారతీయ గ్రాండ్ మాస్టర్ డి. గుకేష్ ప్రపంచంలోనే అతి పిన్న వయస్కుడైన యంగెస్ట్ వరల్డ్ చెస్ ఛాంపియన్‌గా నిలిచాడు. వయసు చిన్నదే అయినా, సాధించిన విజయం మాత్రం ఆకాశమంత ఎత్తు!. మన దేశానికి ఇంతటి గొప్ప పేరు తెచ్చిన గుకేష్‌కు మనస్ఫూర్తిగా అభినందనలు తెలుపుదాం.

# బలపడిన భారత పాస్‌పోర్ట్.. 75వ స్థానానికి జంప్..!

హెన్లీ పాస్‌పోర్ట్ ఇండెక్స్‌లో 75వ స్థానానికి చేరిన భారత్

గతేడాది 85వ ర్యాంకు నుంచి 10 స్థానాలు మెరుగుదల

భారత పాస్‌పోర్ట్‌తో 56 దేశాలకు వీసా రహిత ప్రయాణం

జాబితాలో అగ్రస్థానంలో నిలిచిన సింగపూర్ పాస్‌పోర్ట్




**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; ఫిబ్రవరి 13 (అఖండ భూమి న్యూస్);** ప్రపంచంలోని అత్యంత శక్తిమంతమైన పాస్‌పోర్ట్‌ల జాబితాలో భారత్ తన స్థానాన్ని గణనీయంగా మెరుగుపరచుకుంది. హెన్లీ పాస్‌పోర్ట్ ఇండెక్స్ తాజాగా విడుదల చేసిన ర్యాంకింగ్స్‌లో భారత పాస్‌పోర్ట్ 75వ స్థానంలో నిలిచింది. గతేడాది 85వ స్థానంలో ఉన్న భారత్, ఈసారి ఏకంగా 10 స్థానాలు ఎగబాకడం విశేషం. ఈ తాజా ర్యాంకు ప్రకారం భారత పాస్‌పోర్ట్ ఉన్నవారు ముందస్తు వీసా అవసరం లేకుండా 56 దేశాలకు ప్రయాణించే వీలుంది. అంతర్జాతీయంగా భారతీయులకు ప్రయాణ సౌలభ్యం పెరిగిందనడానికి ఈ మెరుగైన ర్యాంకే నిదర్శనం. అయితే, గతంతో పోలిస్తే భారత్ మెరుగైనప్పటికీ ఇది అత్యుత్తమ ర్యాంకు కాదు. 2006లో భారత్ 71వ స్థానాన్ని సాధించడమే ఇప్పటివరకు అత్యుత్తమ ప్రదర్శన. 2024లో 80వ స్థానానికి, ఆ తర్వాత 85వ స్థానానికి పడిపోయిన భారత ర్యాంకు ఇప్పుడు తిరిగి పుంజుకుంది. ఈ జాబితాలో సింగపూర్ పాస్‌పోర్ట్ మరోసారి ప్రపంచంలోనే అత్యంత శక్తిమంతమైనదిగా నిలిచింది. సింగపూర్ పౌరులు 192 దేశాలకు వీసా లేకుండా ప్రయాణించవచ్చు. జపాన్, దక్షిణ కొరియా సంయుక్తంగా రెండో స్థానంలో (187 దేశాలు) ఉండగా, స్వీడన్, యూఏఈ మూడో స్థానంలో (186 దేశాలు) ఉన్నాయి. ఫ్రాన్స్, జర్మనీ, ఇటలీ, స్పెయిన్, స్విట్జర్లాండ్ నాలుగో ర్యాంకును పంచుకున్నాయి. ఆస్ట్రేలియా, యూకే, కెనడా, న్యూజిలాండ్ వంటి దేశాలు టాప్ 10లో చోటు దక్కించుకున్నాయి.

# ఇందిరమ్మ ఇల్లు నూతన గృహప్రవేశానికి హాజరైన కాంగ్రెస్ నాయకులు



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; ఫిబ్రవరి 13 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి జిల్లా దోమకొండ మండలంలోని సీతారాంపూర్ గ్రామంలో కేసు రెడ్డి వినీత్ రెడ్డి నూతన గృహప్రవేశం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు హాజరై అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ ఇల్లు నిర్మాణానికి కృషిచేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలికి కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి సభ్యులు తీగల తిరుమల గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షులు అనంతరెడ్డి, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి అబ్రబోయిన స్వామి, సర్పంచ్ సంజీవ్ గోపాల్ రెడ్డి,నల్లపు శ్రీనివాస్ సిద్ధారెడ్డి, స్వామి,నర్సారెడ్డి,సుధాకర్, షమ్మీ రాములు, జీవన్ రెడ్డి,సురేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకల సందర్భంగా వాలీబాల్ టోర్నమెంట్ ప్రారంభం యువత క్రీడల్లో రాణించాలని పిలుపు

జనంపల్లి అనిరుధ్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరు








**మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 13 (అఖండ భూమి న్యూస్):** సద్గురు సంతు సేవాలాల్ మహారాజ్ 287వ జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని రాజాపూర్ మండల కేంద్రంలోని జెడ్‌పిహెచ్ఎస్ పాఠశాల ప్రాంగణంలో నిర్వహించిన సేవాలాల్ మహారాజ్ వాలీబాల్ టోర్నమెంట్ ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై టోర్నమెంట్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే క్రీడాకారులతో స్నేహపూర్వకంగా మాట్లాడి వారిలో ఉత్సాహాన్ని నింపారు. యువత క్రీడల్లో పాల్గొనడం ద్వారా శారీరకంగా దృఢంగా, మానసికంగా చురుకుగా ఎదుగుతారని ఆయన పేర్కొన్నారు. క్రీడలు వ్యక్తిత్వ వికాసానికి దోహదపడటమే కాకుండా క్రమశిక్షణ, పట్టుదల, ఐక్యత వంటి విలువలను పెంపొందిస్తాయని ఆయన అన్నారు. సేవాలాల్ మహారాజ్ బోధించిన సేవాభావం, సమానత్వం, సోదరభావం వంటి మహత్తర ఆశయాలను యువత ఆచరణలో పెట్టాలని ఎమ్మెల్యే సూచించారు. సమాజంలో ఐక్యతను బలోపేతం చేయడంలో ఇలాంటి క్రీడా పోటీలు కీలక పాత్ర పోషిస్తాయని ఆయన అభిప్రాయపడ్డారు. సేవాలాల్ మహారాజ్ జయంతి సందర్భంగా నిర్వహిస్తున్న ఈ టోర్నమెంట్ యువతలో స్ఫూర్తిని నింపే కార్యక్రమమని కొనియాడారు. టోర్నమెంట్‌లో పాల్గొంటున్న క్రీడాకారులకు ఎమ్మెల్యే అభినందనలు తెలియజేస్తూ, కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహిస్తున్న నిర్వాహకులకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. క్రీడల ద్వారా గ్రామీణ యువతకు ఉన్న ప్రతిభ వెలుగులోకి వస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి, స్థానిక ప్రజాప్రతినిధులు, క్రీడాకారులు, యువకులు, సేవాలాల్ మహారాజ్ భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేసిన మాజీ ఎంపీపీ పారుపల్లి కొండ బాబు



**అనకాపల్లి జిల్లా నాతవరం మండలం ఫిబ్రవరి 13 (అఖండ భూమి న్యూస్):** అనకాపల్లి జిల్లా నాతవరం గ్రామంలో ఏడవ వార్డులో సిసి రోడ్లు నిర్మాణానికి మాజీ ఎంపీపీ పారుపల్లి కొండబాబు శుక్రవారం కొబ్బరికాయ కొట్టి ప్రారంభించడం జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండవ విడతలో భాగంగా రాష్ట్ర శాసనసభాపతి చింతకాయల అయ్యన్నపాత్రుడు చొరవతో నాతవరం గ్రామంలో ఏడవ వార్డు ఎర్ర సతీష్ ఇంటి వద్ద నుండి బాబులు గారి బంద వరకు సిమెంట్ రోడ్లకు నిధులు మంజూరు చేసినందున రోడ్డు పనులను ప్రారంభించడం జరుగుతుందని ఆయన అన్నారు నాతవరం గ్రామంలో శతశాతం సిమెంట్ రోడ్లకు నిధులు మంజూరు చేయడం జరిగిందని వాటిని నాణ్యతతో కూడిన రోడ్లు వేసేందుకు నాయకులు పర్యవేక్షణ చేయాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పారుపల్లి లక్ష్మి నాతవరం గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పైల సూరిబాబు మాజీ కో-ఆపరేటివ్ బ్యాంక్ సొసైటీ అధ్యక్షులు శక్తి సత్యనారాయణ ఏడవ వార్డులో గల ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# బెల్లంపల్లి పురపాలక ఎన్నికల్లో గెలుపొందిన గెలుపు గుర్రాలు వీరే

**బెల్లంపల్లి ఫిబ్రవరి 13(అఖండ భూమీ న్యూస్):** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లిపట్టణంలో ఈ నెల 11న జరిగిన పురపాలక ఎన్నికల్లో భాగంగా శుక్రవారం ఓట్ల లెక్కింపు జరిగింది.పోలీస్ బందోబస్తు నాడుమ లెక్కింపు కార్యక్రమం ముగిసిన అనంతరం..పట్టణ పురపాలక విజేతలను ప్రకటించడం జరిగింది.1వ వార్డ్ బిఆర్ఎస్ అభ్యర్థి కొయ్యాడా ప్రసన్న గెలుపు,2వ వార్డ్ స్వతంత్ర అభ్యర్థి నిచ్చెకోలా వంశీ కృష్ణ గెలుపు,3వ వార్డ్ బిఆర్ఎస్ అభ్యర్థి లక్కాకుల సౌజన్య గెలుపు,4వ వార్డ్ బీఆర్ఎస్ అభ్యర్థి ఈటా కమల గెలుపు,5వ వార్డ్ బిఆర్ఎస్ అభ్యర్థి గోగార్ల స్వప్న గెలుపు,6వ వార్డ్ బీఆర్ఎస్ అభ్యర్థి సళ్ళ క్రిష్ణవేణి గెలుపు,7వ వార్డ్ కాంగ్రెస్ అభ్యర్థి దావ స్వాతి గెలుపు,8వ వార్డ్ కాంగ్రెస్ అభ్యర్థి నిజముద్దీన్ గెలుపు,9వ బిఆర్ఎస్ అభ్యర్థి కాంపెల్లి రాజాం గెలుపు,10వ వార్డ్ కాంగ్రెస్ అభ్యర్థి డీకొండ పద్మ గెలుపు,11వ వార్డ్ కాంగ్రెస్ గాలి సుమలత గెలుపు,12వ వార్డ్ బీఆర్ఎస్ అభ్యర్థి జరుపుల లక్ష్మి గెలుపు,13వ వార్డ్ బిఆర్ఎస్ అభ్యర్థి దొంగల రాజ్ కుమార్ గెలుపు, 14వ వార్డ్ బీఆర్ఎస్ అభ్యర్థి అసడీ మధు గెలుపు, 15వ వార్డ్ కాంగ్రెస్ అభ్యర్థి చింతల వసంత గెలుపు,16వ వార్డ్ స్వాతంత్ర అభ్యర్థి మత్తమల్ల రాయమల్లు గెలుపు,17వ వార్డ్ కాంగ్రెస్ అభ్యర్థి రాగంశెట్టి సత్యనారాయణ గెలుపు,18వ వార్డ్ బీఆర్ఎస్ అభ్యర్థి బత్తుల అనిత గెలుపు,19వ వార్డ్ బిఆర్ఎస్ అభ్యర్థి షేక్ సిమ్రాన్ గెలుపు,20వ వార్డ్ బీఆర్ఎస్ అభ్యర్థి తాండ్ర శ్రావంతి గెలుపు,21వ వార్డ్ బిఆర్ఎస్ అభ్యర్థి రాజనాల రమేష్ గెలుపు,22వ వార్డ్ స్వతంత్ర అభ్యర్థి పీక ఎల్లబాయి గెలుపు,23వ వార్డ్ కాంగ్రెస్ అభ్యర్థి జంగం కల్పన గెలుపు,24వ వార్డ్ కాంగ్రెస్ అభ్యర్థి దామెర విజయలత గెలుపు,25వ వార్డ్ కాంగ్రెస్ అభ్యర్థి కంకటి ప్రణిత గెలుపు,26వ వార్డ్ కాంగ్రెస్ అభ్యర్థి ఇప్ప కుమారస్వామి గెలుపు, 27వ వార్డ్ కాంగ్రెస్ అభ్యర్థి బేతి శ్రావణ్ కుమార్ గెలుపు,28వ వార్డ్ కాంగ్రెస్ అభ్యర్థి చిప్ప అర్చన గెలుపు, 29వ వార్డ్ కాంగ్రెస్ అభ్యర్థి మేడి పున్నం చెందు గెలుపు, 30వ వార్డ్ అభ్యర్థి స్వాతంత్ర అభ్యర్థి సుకేషిని భారద్వాజ్ గెలుపు,31వ వార్డ్ బిఆర్ఎస్ అభ్యర్థి బండారి శ్రవంతి గెలుపు,32వ వార్డ్ కాంగ్రెస్ అభ్యర్థి నీలి హరిక గెలుపు, 33వ వార్డ్ స్వతంత్ర అభ్యర్థి పోలు శ్రీనివాస గెలుపు,34వ వార్డ్ బీజేపి అభ్యర్థి కొక్కుల రామ్మూర్తి గెలిచారు. కాంగ్రెస్ పార్టీ 15 సీట్లు గెలువగా, బీఆర్ఎస్ 13సీట్లు దక్కిచ్చుకుంది,బిజెపి ఒక్క స్థానం దక్కించుకుంది.స్వతంత్ర అభ్యర్థులు 5 స్థానాలు గెలుచుకున్నారు. బెల్లంపల్లి ఏసీపీ రవికుమార్ ఆధ్వర్యంలో లో తగు బందోబస్త్ నిర్వహించి ఎలాంటి అవంచానియా సంఘటనలు జరగకుండా చూసారు.

# భద్రాచలం లో లక్ష్మీ నృసింహ యజ్ఞరాజం

9 లక్షల గోమయ సమిధలతో లక్ష్మీ నారసింహ యజ్ఞరాజం

దేశచరిత్ర లోనే కనీవినీ ఎరుగని రీతిలో మహా యజ్ఞం

జీవితంలో ఒక్కసారి దర్శించినా జన్మధన్యమే...

ప్రతినిత్యం జనసంద్రంగా కల్పవృక్ష నారసింహుని సన్నిధి

ఫిబ్రవరి 14 నుండి 5రోజులు పాటు సాగే ఈ మహా యజ్ఞరాజానికి ప్రముఖులు రాక

భద్రగిరి పులకించిపోయేలా ప్రత్యేక ఏర్పాట్లు చేసిన ఆశ్రమం నిర్వాహకులు డా. కృష్ణ చైతన్య స్వామి వారు

రాఘవ సింహుని దర్శనం ఎన్నో జన్మల పుణ్యంఫలం





**భద్రాచలం, ఫిబ్రవరి 13 (అఖండ భూమి న్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలంలోని కల్పవృక్ష నారసింహ స్వామి వారి దివ్య సన్నిధి లో లోక కళ్యాణార్థం నృసింహ ఉపాసకులు డా.కృష్ణ చైతన్య స్వామి వారి ఆధ్వర్యంలో యావత్ భారత దేశచరిత్ర లోనే మునుపెన్నడు జరగని విధంగా 9 లక్షల గోమయ పిడకలతో కల్పవృక్ష లక్ష్మీ నారసింహ యజ్ఞరాజం జరగనున్నదని ఆశ్రమం నిర్వాహకులు డా. కృష్ణ చైతన్య స్వామి అన్నారు. ఫిబ్రవరి 14 నుండి 18 వరకు అత్యంత భక్తి శ్రద్దలతో 18 మంది రుత్విక బృందం తో సాగే ఈ మహా యజ్ఞరాజానికి మంత్రులు,ఎమ్మెల్యే లు, ప్రముఖులు రానున్నారని ఇప్పటికే యాగానికి సంబందించిన పూర్తి ఏర్పాట్లు చేశామని అన్నారు.ఎన్ని వేలమంది భక్తులు వచ్చినా దర్శనంలో ఎటువంటి ఇబ్బంది కలగకుండా చూసే విధంగా ప్రత్యేక వాలంటీర్ బృందాలను నియమించామని అన్నారు.నిజంగా ఒక్కోరోజు ఒక్కో విశిష్టత కలిగిన హోమాలు జరగనున్నాయని 14వ తారీకు నాడు ఉదయం గోపూజ,కల్పవృక్ష నారసింహ స్వామి వారికి నవ కళాశాలతో తిరుమంజనం, రక్షాబంధనం,నృసింహ యాగ కళశ స్థాపన,అగ్ని ప్రతిష్ట, విద్యాహయగ్రీవహోమం, భూవరాహ హోమం,పూర్ణాహుతి, తీర్థ ప్రసాద వినియోగం ఉంటుంది. అలానే 15 వ తారీకు ఆదివారం మహా రుద్ర మృత్యుంజయ హోమం,శ్రీలక్ష్మీనృసింహ మూల మంత్రహోమం,మంత్రరాజ హోమం జరుగుతుంది 16 వ తారీకు ఉద్యోగప్రాప్తి కోసం శ్రీసుదర్శన ఉద్యోగప్రాప్తి హోమం సకల విద్యా విజయహోమం నిర్వహించి ఉద్యోగప్రాప్తికై రక్ష కట్టడం జరుగుతుంది 17 వ తారీకు మంగళవారం మాఘ అమావాస్య సందర్భంగా అరుణహోమం,సూర్య నారాయణ హోమం,ఆయుష్య హోమంతో పాటు సంతానప్రాప్తి కై వైనతేయహోమం చేసి గరుడ ప్రసాదం అందిస్తామని అన్నారు.అలానే 18 వ తారీకు మహానృసింహ మంత్రరాజ హోమం మహాపూర్ణాహుతి ఉంటుందని సాయంత్రం కల్పవృక్ష లక్ష్మీనారసింహ స్వామి వారి తిరు కళ్యాణమహోత్సవం తదనంతరం కళ్యాణప్రాప్తి కై కళ్యాణ కంకణం స్వామి వారి ప్రసాదంగా జీలకర్ర బెల్లం ఇస్తామని అన్నారు.5 రోజుల కాలం పాటు సాగే ఈ మహా యజ్ఞం లో భక్తులు పాల్గొని స్వామి వారిని దర్శించి తరించాలని కోరారు.

# మాతా శిశు సంరక్షణకు ప్రత్యేక చర్యలు

నవజాత శిశువులకు యెన్నం హెల్త్ కిట్లు తల్లి, బిడ్డల ఆరోగ్యం సమాజ అభివృద్ధికి పునాది అని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి స్పష్టం







**మహబూబ్‌నగర్, ఫిబ్రవరి. (అఖండ భూమి న్యూస్ ) :** ప్రజా ప్రభుత్వంలో మాతా--శిశు సంరక్షణకు అత్యున్నత ప్రాధాన్యం కల్పిస్తున్నామని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. పట్టణంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో ప్రసవం జరిగిన నియోజకవర్గానికి చెందిన నవజాత శిశువులకు ఆయన తన స్వంత నిధులతో రూపొందించిన యెన్నం హెల్త్ కిట్లు, యెన్నం హెల్త్ కార్డులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం ద్వారా తల్లి, బిడ్డల ఆరోగ్య పరిరక్షణపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తున్నదని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోగ్యవంతమైన తల్లి, శిశువే సమాజ ప్రగతికి బలమైన పునాది అని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో గర్భిణీలు, నవజాత శిశువులు సరైన సమయంలో వైద్య సేవలు పొందేలా సమగ్ర చర్యలు చేపడుతున్నామని చెప్పారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసూతి సేవలను మరింత బలోపేతం చేయడం ద్వారా తల్లులు, శిశువులకు నాణ్యమైన వైద్య సదుపాయాలు అందేలా చర్యలు కొనసాగుతున్నాయని వెల్లడించారు.

### తల్లి బిడ్డల కోసం ప్రత్యేక హెల్త్ కిట్

యెన్నం హెల్త్ కిట్‌లో నవజాత శిశువుల సంరక్షణకు అవసరమైన దుస్తులు, శుభ్రత కోసం హైజీన్ వస్తువులు, దోమల నుంచి రక్షణ కల్పించే బెడ్ నెట్‌తో కూడిన ప్రత్యేక బెడ్ ఏర్పాటు చేశారు. ఈ కిట్ ద్వారా పేద కుటుంబాలకు చెందిన తల్లులు, శిశువులు ప్రారంభ దశ నుంచే మెరుగైన సంరక్షణ పొందే అవకాశం కలుగుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

### సంవత్సరం పాటు ఉచిత వైద్య పర్యవేక్షణ

తల్లి, బిడ్డల ఆరోగ్యంపై నిరంతర పర్యవేక్షణ కోసం ప్రత్యేకంగా రూపొందించిన యెన్నం హెల్త్ కార్డు అందజేశారు. ఈ కార్డు ద్వారా శిశువుల టీకాలు, తల్లి ఆరోగ్య పరీక్షలు, ఫాలోఅప్ చికిత్సల వివరాలు నమోదు చేయబడతాయని తెలిపారు. అదనంగా సూచించిన ప్రైవేట్ ఆసుపత్రుల్లో సంవత్సరం పాటు ఉచిత వైద్య సేవలు పొందే అవకాశం కల్పించామని వివరించారు. దీంతో తల్లి, శిశువుల ఆరోగ్య పరిస్థితిని నిరంతరం పర్యవేక్షించే వీలు ఉంటుందని తెలిపారు.

### ప్రసూతి వార్డుల పరిశీలన

కార్యక్రమం అనంతరం ఎమ్మెల్యే ఆసుపత్రిలోని ప్రసూతి వార్డులను సందర్శించి తల్లుల ఆరోగ్య పరిస్థితిని స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవలు, సదుపాయాలపై అధికారులతో చర్చించి అవసరమైన సూచనలు ఇచ్చారు. మాతా--శిశు మరణాల శాతం తగ్గించడం తమ ప్రధాన లక్ష్యమని, ప్రభుత్వ ఆసుపత్రుల్లో మౌలిక వసతులు మరింత మెరుగుపరిచే దిశగా చర్యలు కొనసాగుతాయని తెలిపారు.

### సంక్షేమ కార్యక్రమాలు కొనసాగిస్తాం

భవిష్యత్తులో కూడా ఇలాంటి సంక్షేమ కార్యక్రమాలను విస్తరించేందుకు కృషి చేస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ప్రతి తల్లి, శిశువు సురక్షితంగా ఆరోగ్యంగా ఉండేలా ప్రభుత్వం అన్ని విధాల చర్యలు తీసుకుంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వినోద్ కుమార్, ఆర్ఓ డాక్టర్ దుర్గ, హాస్పిటల్ డెవలప్మెంట్ కమిటీ సభ్యులు బెజ్జుగం రాఘవేందర్, పర్యవేక్షకులు గుండా మనోహర్, వైద్యులు, నర్సులు, ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఓట్ల లెక్కింపుకు పకడ్బందీ భద్రతా ఏర్పాట్లు

కౌంటింగ్ కేంద్రాలను స్వయంగా పరిశీలించిన జిల్లా ఎస్పీ డి.జానకి









**మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 13 . (అఖండ భూమి న్యూస్ ):** జిల్లాలో జరుగుతున్న మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియను ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు పోలీసులు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టారు. జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ డి.జానకి కౌంటింగ్ కేంద్రాలను స్వయంగా సందర్శించి భద్రతా చర్యలను సమీక్షించారు. జిల్లాలోని మహబూబ్‌నగర్ మున్సిపల్ కార్పొరేషన్‌తో పాటు భూత్పూర్, దేవరకద్ర మున్సిపాలిటీలకు సంబంధించిన ఓట్ల లెక్కింపు కార్యక్రమం కోసం అధికారులు విస్తృత ఏర్పాట్లు చేశారు. ఓట్ల లెక్కింపు నిర్వహిస్తున్న పాలమూరు యూనివర్సిటీ ప్రాంగణంలోని కౌంటింగ్ కేంద్రాన్ని జిల్లా ఎస్పీ సందర్శించి భద్రతా వ్యవస్థపై సమగ్ర సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కౌంటింగ్ కేంద్రాల వద్ద ఏర్పాటు చేసిన పోలీసు బందోబస్తు, సీసీ కెమెరాల పర్యవేక్షణ, ప్రవేశ--నిష్క్రమణ మార్గాల నియంత్రణ, బారికేడింగ్ ఏర్పాట్లు, స్ట్రాంగ్ రూమ్‌ల భద్రత, నిషేధాజ్ఞల అమలు తదితర అంశాలను అధికారులు పరిశీలించారు. ఓట్ల లెక్కింపు ప్రక్రియలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా భారీ స్థాయిలో పోలీసు బలగాలను మోహరింపజేశారు. అదేవిధంగా కౌంటింగ్ కేంద్రాల పరిసర ప్రాంతాల్లో గట్టి నిఘా కొనసాగిస్తున్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపు అత్యంత కీలక దశ అని పేర్కొన్నారు. ప్రజాస్వామ్య ప్రక్రియకు విఘాతం కలగకుండా పోలీసు శాఖ అప్రమత్తంగా పనిచేస్తోందని తెలిపారు. కౌంటింగ్ కేంద్రాల పరిధిలో నిషేధాజ్ఞలు అమలులో ఉన్నాయని, అనుమతి ఉన్న అధికారులు, ఏజెంట్లు, సిబ్బంది మాత్రమే కేంద్రంలోకి ప్రవేశించేందుకు అనుమతిస్తామని స్పష్టం చేశారు. చట్టాన్ని ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జిల్లా వ్యాప్తంగా అన్ని కౌంటింగ్ కేంద్రాల వద్ద అదనపు పోలీసు బలగాలు, సివిల్ పోలీసులు, రిజర్వ్ సిబ్బందిని మోహరించి పకడ్బందీ భద్రతా చర్యలు చేపట్టినట్లు తెలిపారు. రాజకీయ పార్టీలు, అభ్యర్థులు, ప్రజలు పోలీసులకు సహకరించి ప్రశాంత వాతావరణం నెలకొల్పాలని జిల్లా ఎస్పీ కోరారు. ఓట్ల లెక్కింపు కార్యక్రమం సజావుగా పూర్తయ్యేలా అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో పనిచేస్తున్నారని పేర్కొన్నారు.

# ప్రత్తిపాడు నియోజకవర్గ వైసీపీ సోషల్ మీడియా అధ్యక్షులుగా గొంతిరెడ్డి సతీష్




ఇంచార్జి ముద్రగడ గిరిబాబుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన సతీష్

శుభాకాంక్షలు తెలిపిన బదిరెడ్డి గోవింద్

**ఏలేశ్వరం, ఫిబ్రవరి 13 (అఖండ భూమి న్యూస్):** ప్రత్తిపాడు నియోజకవర్గ వైసీపీ సోషల్ మీడియా వింగ్ అధ్యక్షులుగా ఎన్నిక చేసినందుకు ఇంచార్జ్ ముద్రగడగిరి బాబును గొంతిరెడ్డి సతీష్ మర్యాదపూర్వకంగా కలిసారు.వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్రెడ్డి ఆదేశాల మేరకు ప్రత్తిపాడు నియోజకవర్గ వైసిపి ఇంచార్జి ముద్రగడ గిరిబాబు సూచనలతో ప్రత్తిపాడు నియోజకవర్గ సోషల్ మీడియా వింగ్ అధ్యక్షులుగా ఎంపిక చేసినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.నాపై నమ్మకంతో నాకు అప్పగించిన బాధ్యతను సక్రమంగా నిర్వహిస్తూ,పార్టీ బలోపేతానికి నాయకులు సహకారంతో కృషి చేస్తానని అన్నారు.నాకు ఈ అవకాశం కల్పించిన గురువర్యులు ముద్రగడ పద్మనాభంకు,ఇంచార్జి ముద్రగడ గిరిబాబు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నామని ఈ సందర్భంగా గొంతిరెడ్డి సతీష్ మీడియాకి తెలిపారు.ఈ సందర్భంగా రాష్ట్ర వైసీపీ యువజన విభాగ కార్యదర్శి బదిరెడ్డి గోవింద్,యువ నాయకులు సిరిపురపు రాజేష్,లోగీసు శేఖర్,దత్తి రాజా,భీశెట్టి రాజా,బంటుమిల్లి శ్రవణ్,సూతి ప్రసన్న,భీశెట్టి స్వామి,బుద్ధ గణేష్,గాది చిన్నా తదితరులు సతీష్ కి శుభాకాంక్షలు తెలియచేశారు



Yuvajana Sramika Rythu Congress Party

తాడేపల్లి
తేది: 12.02.2026

పత్రికా ప్రకటన

పార్టీ అధ్యక్షులు శ్రీ వై.యస్. జగన్ మోహన్ రెడ్డి గారి ఆదేశాల మేరకు, "కాకినాడ జిల్లాకు చెందిన దిగువ పేర్కొన్న వారిని వివిధ హోదాలలో" నియమించడమైనది.

KAKINADA DISTRICT

DISTRICT AFFILIATED WING COMMITTEES

| S.No. | Designation | Name | Constituency |
|---|---|---|---|
| 1 | District Artisan Cell President | Irusumalla Vishnu | Kakinada City |
| 2 | District Vanijya Vibhagam Vice-President | Kedarasetti Nageswara Rao | Prathipadu |
| 3 | District Vanijya Vibhagam General Secretary | Kukkadapu Krishna Rao | Tuni |

CONSTITUENCY AFFILIATED WING PRESIDENTS

| S.No. | Designation | Name | Constituency |
|---|---|---|---|
| 1 | Jaggampeta Constituency Christian Minority Cell President | Gudala Santhi Prasad | Jaggampeta |
| 2 | Prathipadu Constituency Social Media Wing President | Gonthireddy Satish | Prathipadu |

# గ్రామపంచాయతీలలో పారిశుద్ధం నిర్వీర్యం అవుతున్న పట్టించుకోని అధికారులు





కాకినాడ జిల్లా జగ్గంపేట నియోజకవర్గ పరిధిలో ఈరోజు బహుజన సమాజ్ పార్టీ జగ్గంపేట నియోజకవర్గ ఇన్చార్జ్ అలాగే కాకినాడ జిల్లా అడ్వైజర్ నాగేశ్వరరావు గుర్రంపాలెం గ్రామాన్ని సందర్శించడం జరిగింది ఈ సందర్భంగా ఏ పేటలోకి వెళ్ళిన ఏ వీధిలోకి వెళ్లిన పారిశుద్ధ్యం చాలా దరిద్రంగా కనబడింది ఎక్కడకక్కడే రోడ్లపై నీరు రావడం కొన్నిచోట్ల నీరు నిలవడం ఎలా దర్శనమిస్తూ గ్రామమంతా పారిశుద్ధ్యం నాట్యమాడుతుంది అయితే ఒక ప్రక్కన పారిశుద్ధ కార్మికులకు జీతాలు లేక పంచాయతీ అకౌంట్లో డబ్బులు ఉన్నా తీలేని పరిస్థితి గతంలో వైసిపి పార్టీకి సంబంధించినటువంటి ప్రెసిడెంట్లు ఉండడం వలన అలాగే అధికారం ఉన్న ఈ కూటమి ప్రభుత్వం పని చేయలేని పరిస్థితి గడచిన ఈ 18 నెలల నుండి ప్రతి గ్రామము కూడా అల్లాడిపోతూ ఉంది ప్రజలందరూ కూడా ఎంతో నిరాశ చెందుతూ గ్రామాలలో ఏ పనులు చేయలేక చేయగలిగిన చేయడానికి డబ్బులు ఉన్నా దానిని బయటకు తీయలేక ఓపక్క అధికారులు మరోపక్క కూటమి నాయకులు ఓ ప్రక్క ప్రస్తుత కొనసాగుతున్న వైసిపి ప్రెసిడెంట్లు తో గ్రామ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు ఈ వర్షాకాలం అంతా దోమలతో అనేకమైనటువంటి మలేరియా వ్యాధులతో బాధపడుతూ ఈ ఎండాకాలంలో కూడా సరైనటువంటి గ్రామాలకు సంబంధించినటువంటి పనులను పూర్తి చేయలేక అధికారులు ఉండి ఉన్నట్టుగా వ్యవహరిస్తూ ఏ ఒక్క అధికారి కూడా చొరవ తీసుకుని గ్రామాలను అభివృద్ధి చేసే పనిని విరమించుకుంటున్నారు గ్రామాల పరిస్థితి ఎలా ఉందంటే రెండింటికి చెందని రేవల్ల లా తయారయ్యింది ఇప్పటికైనా పంచాయితీ అధికారులు గ్రామాలపై గ్రామపంచాయతీల పారిశుద్ధ్యం పై శ్రద్ధ చూపించాలని అలాగే ఈరోజు గుర్రం ఇదే గ్రామంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక అనే కార్యక్రమాన్ని కూడా ఇక్కడ నిర్వహించడం అధికారులకు ఈ పారిశుధ్యం కనిపించలేదా అక్కడికి వచ్చినటువంటి ఈ నాయకులకు ప్రజల సమస్యలతో పాటు గ్రామ పారిశుద్ధ్యం గ్రామ అభివృద్ధి కుంటుపడిపోతున్న ఇటువంటి కార్యక్రమాలు చేసే ముందు గ్రామాన్ని కూడా ఒక్కసారి అంతా సందర్శించి అప్పుడు ఈ సమస్యల పరిష్కార వేదిక అనేది నిర్వహించే బాగుంటుందని ఈ సందర్భంగా బహుజన సమాజ్ పార్టీ కాకినాడ జిల్లా అడ్వైజర్ మరియు జగ్గంపేట నియోజకవర్గ ఇన్చార్జ్ జుత్తుక నాగేశ్వరరావు మాట్లాడినారు.

# సీఐ విద్యాసాగర్ ఆధ్వర్యంలో ఆలమూరు పోలీస్ సిబ్బందికి ఘన వీడ్కోలు

**ఆలమూరు, ఫిబ్రవరి 13(అఖండ భూమి న్యూస్):** డా బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా,కొత్తపేట నియోజక వర్గం ఆలమూరు-శాంతి భద్రతల పరిరక్షణలో అహర్నిశలు శ్రమిస్తూ ప్రజల రక్షణకు అంకితభావంతో పనిచేసే పోలీసుల సేవలు సమాజానికి ఎంతో అవసరమని రావులపాలెం రూరల్ సీఐ విద్యాసాగర్,ఆలమూరు ఎసై నరేష్,కొత్తపేట నియోజక వర్గ,ఆలమూరు మండల ప్రముఖ నాయకులు అన్నారు. ఆలమూరు పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తూ పదోన్నతులు పొందిన, బదిలీపై వెళ్తున్న అధికారులు, సిబ్బందికి ఆయన ఆధ్వర్యంలో ఘనంగా అభినందన సభ స్థానిక కొత్తూరు ఎస్ జె ఆర్ ఫంక్షన్ హాల్ లో గురువారం సాయంత్రం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా సీఐ విద్యాసాగర్ మాట్లాడుతూ, పోలీస్ ఉద్యోగం అనేది అత్యంత బాధ్యతతో కూడుకున్నదని, క్రమశిక్షణ, నిబద్ధతతో పనిచేసి ఉన్నత స్థానాలకు చేరుకున్న సిబ్బందిని చూసి గర్వంగా ఉందన్నారు. ఆలమూరు పరిధిలో వీరు అందించిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు.ఎస్సై నరేష్ మాట్లాడుతూ, పదోన్నతి పొందిన వారు తమ కొత్త బాధ్యతల్లో కూడా ఇదే ఉత్సాహంతో పనిచేయాలని



ఆకాంక్షించారు. తోటి సిబ్బందితో సమన్వయం చేసుకుంటూ క్లిష్ట సమయాల్లో కూడా మొక్కవోని ధైర్యంతో పనిచేసిన వీరి తీరు శాఖకు గర్వకారణమని ప్రశంసించారు.కార్యక్రమంలో పాల్గొన్న పలువురు రాజకీయ, సామాజిక నాయకులు,సహా ఉద్యోగులు మాట్లాడుతూ పోలీస్ వ్యవస్థ సమాజానికి వెన్నెముక వంటిదని, ప్రజల కోసం తమ వ్యక్తిగత జీవితాలను త్యాగం చేస్తూ సేవలందించే పోలీసుల పాత్ర అమోఘమని అభినందించారు. ఈ సందర్భంగా పదోన్నతి పొందిన సిబ్బందిని శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ




సభలో డి. సూర్య చంద్రరావు (ఎస్సై), డి. సుబ్రహ్మణ్య స్వామి (ఏఎస్సై), సి.హెచ్. వీర్రాజు (హెచ్ సి-2536), బి. నేత్ర (హెచ్ సి-299), వై. రామకృష్ణ (పిసి-3696), ఎం. గోపాల కృష్ణ (పిసి-3647), ఆర్. సుబ్రహ్మణ్యం (పిసి-3477)లను ఘనంగా సత్కరించారు. చివరలో ఆహ్వానం మేరకు కార్య క్రమానికి విచ్చేసిన ప్రతి ఒక్కరు పుష్ప గుచ్చాలు,జ్ఞాపికలు అందచేసి వారి భవిష్యత్తు మరిన్ని విజయాలతో నిండాలని నాయకులు, సీఐ విద్యాసాగర్, ఎస్సై నరేష్ లు,సిబ్బంది ఆకాంక్షించారు.అనంతరం కార్యక్రమంలో పాల్గొన్న ప్రతిఒక్కరికి చక్కని ప్రేమ విందు ఏర్పాటు చేసారు.

# రమణయ్యపేట కొండరాజుల బాబుని దర్శించికున్న వైసిపి ఇంచార్జి ముద్రగడ గిరిబాబు






**ఏలేశ్వరం, ఫిబ్రవరి 13 (అఖండ భూమి న్యూస్):** ఏలేశ్వరం మండలం రమణయ్యపేటలో ఉన్న కొండరాజుల బాబు ఆలయాన్ని ప్రత్తిపాడు నియోజకవర్గ వైసిపి ఇంచార్జి ముద్రగడ గిరిబాబు దర్శించుకున్నారు.గ్రామ సర్పంచ్ రమేష్ రాజు ముద్రగడ గిరిబాబుకి సాదరంగా స్వాగతం పలికారు.అనంతరం కొండరాజులు బాబు ఆలయంలో ముద్రగడ గిరిబాబుతో పాటు మండల వైసీపీ పార్టీ శ్రేణులు ప్రత్యేక పూజలు చేపట్టారు.ఈ సందర్భంగా గ్రామ నాయకులు కలియుగ దైవం వెంకటేశ్వర స్వామి చిత్రపటాన్ని ముద్రగడ గిరిబాబుకు అందచేశారు.ఈ కార్యక్రమంలో పట్టా సుబ్బారావు,పడాల అప్పారావు దొర,సిరికోటి రామారావు,వైసిపి రాష్ట్ర యువజన విభాగ కార్యదర్శి బదిరెడ్డి గోవింద్,సీనియర్ నాయకులు గొల్లపల్లి కాశీ విశ్వనాథ్,మండల పార్టీ కన్వీనర్లు శిడగం వెంకటేశ్వరరావు,గొల్లపల్లి సురేష్,నాయకులు సామంతుల సూర్యకుమార్,భీశెట్టి అప్పలరాజు,గుల్లంపూడి గంగాధర్,సుంకర రాంబాబు,చంటిబాబు,గుమ్ములూరి వెంకటరమణ,సఖిరెడ్డి బుజ్జి,కాలారి సత్తిబాబు,యువ నాయకులు సిరిపురపు రాజేష్,లోగీసు శేఖర్,దత్తి రాజా,భీశెట్టి రాజా,బంటుమిల్లి శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాలు పొందాలంటే రైతులు ఫార్మర్ రిజిస్టర్ లో పేరునమోదు చేసుకోవాలి స్పెషల్ ఆఫీసర్ శ్రీకృష్ణదేవరాయలు

**మాచవరం ఫిబ్రవరి 13 (అఖండ భూమి న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తున్న అన్ని రకాల సంక్షేమ పథకాలు రైతులకు పొందాలంటే ప్రతి ఒక్క రైతు ఫార్మర్ రిజిస్టర్లు తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని మాచవరం మండల స్పెషల్ ఆఫీసర్ వ్యవసాయ ఏడి శ్రీకృష్ణదేవరాయలు అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు పంట నమోదు చేసుకునే అవకాశం కల్పించిందని ప్రతి ఒక్క రైతు నీ దగ్గర్లోని వ్యవసాయ సహాయకులను సంప్రదించి నమోదు ప్రక్రియ పూర్తి చేయాలన్నారు ఫిబ్రవరి 20వ తేదీ కల్లా ఈ నమోదు ప్రక్రియ పూర్తి చేసుకోవాలని తెలియజేశారు. ఇలా నమోదు చేసుకోవడం వల్ల రైతులకు సకాలంలో యూరియా మరియు ఇతర ఎరువులు పంపిణీతో పాటు పంట బీమా పీఎం కిసాన్ పథకాలకు ప్రయోజనాలు ఉంటాయన్నారు.రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని స్పెషల్ ఆఫీసర్ శ్రీకృష్ణదేవరాయలు కోరారు



# నందవరం గ్రామం లో అగ్ని ప్రమాదం





**బ్యూరో ఇన్చార్జి మధు నంద్యాల ఫిబ్రవరి 13 (అఖండ భూమి న్యూస్):** బనగానపల్లె మండలం నందవరం గ్రామంలో నివసిస్తున్న తెలుగుదేశం పార్టీ కార్యకర్త పెద్ద భాస్కరయ్య గారి పెద్ద మహాదేవుడు గారి పశువుల కొట్టం శుక్రవారం మధ్యాహ్నం సమయం లో ప్రమాదవశాత్తూ అగ్ని ప్రమాదాం జరిగింది 5 పెద్ద పాడి పశువులు ,3 దూడలు సహా మొత్తం 8 పశువులు చర్మం కాలి ప్రాణాలతో కొట్టుమిట్టలాడుతున్నాయి. కొట్టం లో ఉన్న వ్యవసాయ పని ముట్లు ( పైపులు ,గుంటిక, గొర్రు, పల్లమాను, పట్టే, ఇతరత్రా వస్తువులు )మంటల్లో కాలి పనికి రాకుండా పోయాయి. నాకు 4 లక్షల రూపాయల పైనే నష్టం వాటిల్లింది అని. నన్ను ప్రభుత్వం ఆదుకోవాలి అని రైతు కన్నీరు మున్నీరు అయ్యారు .

# రాష్ట్రస్థాయి ఎడ్ల పోటీల్లో వేటపాలెం ఎడ్ల జత ప్రథమ స్థానం



**మాచవరం ఫిబ్రవరి 13 (అఖండ భూమి న్యూస్):** మాచవరం లోని శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ గోపయ్య స్వామి వారి కళ్యాణ వేడుకలు పురస్కరించుకొని నిర్వహించిన రాష్ట్రస్థాయి ఎడ్ల పోటీల్లో గుంటూరు జిల్లా వేటపాలెం గ్రామానికి చెందిన రామకృష్ణ ఎడ్ల జత 3,062 అడుగుల దూరం లాగి ప్రథమ స్థానంలో నిలిచాయి, గుంటూరు జిల్లా పెదగొట్టి పాటు గ్రామానికి చెందిన లక్ష్మయ్య చౌదరి ఎడ్ల జత 3,019 అడుగుల దూరం లాగి రెండో స్థానంలో నిలిచాయి, ప్రకాశం జిల్లా పొట్లపాడు గ్రామానికి చెందిన గాయత్రి ఎడ్ల జత 2769 అడుగుల దూరంలాగి మూడో స్థానంలో నిలిచాయి పల్నాడు జిల్లా మాచవరం మండలం కొత్తపాలెం గ్రామానికి చెందిన యామని మోహన ఎడ్ల జత 2,756 అడుగుల దూరం లాగి నాలుగో స్థానంలో నిలిచాయి, ఈ పోటీల్లో గెలుపొందిన ఎడ్ల జత యజమానులకు నిర్వహణ కమిటీ నగదును మరియు షీల్డ్ లను అందజేశారు ఈ కార్యక్రమంలో లక్ష్మీ తిరుపతమ్మ దేవస్థాన కమిటీ సభ్యులు పాల్గొన్నారు

# త్రిపురాంతకేశ్వర స్వామి ఆలయానికి తారు రోడ్డు నిర్మాణం




**యర్రగొండపాలెం ఫిబ్రవరి 13 (అఖండ భూమి న్యూస్):** కుమారగిరి పై ఉన్న త్రిపురాంతకేశ్వర స్వామి ఆలయానికి శుక్రవారం రోజు యర్రగొండపాలెం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు ఆదేశాలతో తారు రోడ్డు నిర్మాణం మార్కాపురం జిల్లా త్రిపురాంతకం లోని పార్వతి సమేత త్రిపురాంతకేశ్వర స్వామి ఆలయం వద్ద భక్తుల సౌకర్యం కొరకు నూతన తారు రోడ్డు నిర్మాణం చేస్తున్న అధికారులు.15 వ తేదీన మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా స్వామి వారి ఆలయానికి వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చేసేందుకు నూతన తారు రోడ్డు నిర్మాణం చేయిస్తున్న ఎరిక్షన్ బాబు .. తారు రోడ్డు నిర్మాణం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. త్రిపురాంతకం లోని ప్రముఖ ఉమ్మడి ఆలయాల అభివృద్ధి టిడిపి అధికారంలో సీఎం చంద్రబాబునాయుడు పాలనలోనే జరిగిందని సంతోషం వ్యక్తం చేసిన టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# దేవుడిచ్చిన మానవజీవితాన్ని చేజేతులారా పాడు చేసుకోవద్దు

పాటంశెట్టి సూర్యచంద్ర

ఇండిపెండెంట్ ఎమ్మెల్యే అభ్యర్థి



**గోకవరం ఫిబ్రవరి 13 (అఖండ భూమి న్యూస్):** ఎన్నో జన్మల పుణ్యఫలం మానవ జీవితం.అటువంటి మానవ జీవితాన్ని చేజేతులారా పాడు చేసుకుని చింతించవద్దని పాటంశెట్టి సూర్యచంద్ర కోరారు. బూరుగుపూడి గ్రామంలో పాస్టర్ డేవిడ్ అభిషేకం గారి పర్యవేక్షణలో లిటిల్ ఫ్లాక్స్ పెంతుకోస్త మహాసభలో పాల్గొని దేవుడు ప్రసాదించిన మన శరీరాన్ని మనం కాపాడుకోవాలని సారా, బ్రాందీ, చుట్ట బీడి ,సిగరెట్ , గంజాయి,పాన్ పరాగ్ ,వ్యభిచారం , సోమరితనం వంటి దుర్వ్యసనాలకు లోనవకుండా ప్రతి ఒక్కరూ ఆనందంగా, ఆరోగ్యంగా, ఆర్థిక అభివృద్ధి చెందుతూ ఆదర్శంగా జీవించాలని పాటంశెట్టి సూర్యచంద్ర ప్రజలను కోరారు. పాస్టర్ అభిషేకం గారి సేవలను అభినందించారు మానవసేవయే మాధవ సేవగా భావించి ప్రతి ఒక్కరూ పరోపకారం దిశగా ఆలోచించాలని కష్టాల్లో ఉన్నవారిని, రోగగ్రస్తులను ఆదుకోవాలని, అందరూ సన్మార్గంలో నడిచే విధంగా మంచి సమాజం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని పాటంశెట్టి సూర్యచంద్ర విజ్ఞప్తి చేశారు

# మహా శివరాత్రి వేళ వీధి దీపాలు పునరుద్ధరణ





**కసాపురం ఫిబ్రవరి 13(అఖండ భూమి న్యూస్ ):** అనంతపురం జిల్లా గుంతకల్ మండలం కసాపురం గ్రామంలో వీధి దీపాల ఏర్పాటు మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పంచాయతీ యంత్రాంగం ముందస్తు చర్యలు చేపట్టింది. శివాలయాలకు వెళ్లే దారుల్లోనూ, గ్రామంలోని ప్రధాన వీధుల్లోనూ నూతనంగా వీధి దీపాలను ఏర్పాటు చేయడంతో పాటు, మరమ్మతులకు గురైన లైట్లను పునరుద్ధరించారు గ్రామంలోని వీధుల్లో చీకటి లేకుండా హైమాస్ట్ లైట్లు, ఎల్ఈడీ (రాజుణ) బల్బులను బిగించారు. గత కొద్దిరోజులుగా వెలగని వీధి దీపాలను గుర్తించి, విద్యుత్ సిబ్బంది తో మరమ్మతులు చేయించారు గ్రామ ప్రజలు ఈ సౌకర్యాలను వినియోగించుకుని పండుగను భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలి అని అలాగే చెత్తాచెదారాన్ని ఎక్కడపడితే అక్కడ వేయకుండా ప్లాస్టిక్ కవర్లను మురికి కాలువలో వేయకుండా గ్రీన్ అంబాసిడర్లకు సహకరించాలని పంచాయతీ కార్యదర్శి బాషా గారు మరియు సర్పంచ్ అనిత గారు తెలిపారు

# నంద్యాల ఎం.పీ డాక్టర్ బైరెడ్డి.శబరి శ్రీశైలం పాదయాత్ర షెడ్యూల్ ఇలా...!!





**నందికొట్కూరు ఫిబ్రవరి 13 (అఖండ భూమి న్యూస్):** మహా శివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు,లోక్ సభ టీ.డీ.పీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి.శబరి నల్లమల అభయారణ్యంలో కాలినడకన 42 కిలోమీటర్ల సాహస పాదయాత్ర ద్వారా శ్రీశైల భ్రమరాంబ,సమేత శ్రీ మల్లికార్జున స్వామి వార్లను దర్శనం చేసుకునున్నారు.కాలినడక సాహస పాదయాత్ర వివరాలు ఇలా ఉన్నాయి...!!శనివారం,14/02/2026 ఉదయం 04:00 గంటలకు:కర్నూలు నుండి బయలుదేరుతుంది.శనివారం ఉదయం 06:00 గంటలకు ఆత్మకూరు మండలం వెంకటాపురం శ్రీ మల్లేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు.శనివారం ఉదయం 06:30 గోశాయి కట్ట శ్రీ ఆంజనేయ స్వామికీ ప్రత్యేక పూజలు,అనంతరం నాగలూటి చెంచు గూడెంలోని ముర్తుజావలి దర్గాలో ప్రార్థన.శనివారం ఉదయం 07:30 -ఉదయం 08:30:నల్లమల అరణ్యంలో నాగలూటి వీరభద్రాలయం రస్తా లోని అటవీశాఖ భేష్ క్యాంప్ వద్ద అల్పాహార విరామం.అక్కడి నుంచి నాగలూటి వీరభద్రాలయం పూజలు,30 ఏళ్లుగా శ్రీశైలం పాద యాత్రికులకు అన్నదానం చేస్తున్న నిర్వాహకులతో మాట్లాడి తాపలు (మెట్ల మార్గం) ద్వారా నల్లమల అరణ్యంలోని పెద్ద చెరువు చెంచు గూడెంలో మధ్యాహ్నం 01:00 గం.02:00 గం.లకు చేరుకొని భోజన విరామం.పెచ్చేర్వు చెంచుగూడెం నుంచి పాదయాత్ర 4 గంటలకు మొదలై భీమునికొలను చేరుకున్న తర్వాత,ఒక గంట విశ్రాంతి.విశ్రాంతి తర్వాత భీముని కొలను నుంచి శ్రీశైలం బయలుదేరడం.శ్రీశైలం చేరుకున్న తర్వాత,నేరుగా దర్శనానికి బయలుదేరుతారు.

# గుర్రంపాలెంలోప్రజా సమస్యల పరిష్కార వేదిక మీకోసం కార్యక్రమం

ప్రజల అవసరాలు గుర్తించి వారి సమస్యలను పరిష్కరించడమే మీకోసం ముఖ్య ఉద్దేశం...

మండల టిడిపి అధ్యక్షులు జీనుమణి బాబు







**కాకినాడ జిల్లా జగ్గంపేట ఫిబ్రవరి 13 (అఖండ భూమి న్యూస్):** ప్రజా సమస్యల పరిష్కార వేదిక మీకోసం కార్యక్రమం ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా మారింది అని జగ్గంపేట మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జీనుమణి బాబు అన్నారు. జగ్గంపేట మండలం గుర్రంపాలెం గ్రామ సచివాలయం కార్యాలయాలో మీకోసం కార్యక్రమం ప్రతి శుక్రవారం గ్రామ సచివాలయంలో ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు ప్రజా ఫిర్యాదుల స్వీకరణ జరుగుతోంది. ఈ కార్యక్రమంలో సచివాలయ ఉద్యోగులు, కూటమి నాయకులు గ్రామ సచివాలయంలో అందుబాటులో ఉంటారని ఈ వేదిక ద్వారా ప్రజలు తమ సమస్యలను నేరుగా అధికారుల దృష్టికి తీసుకెళ్లి, సత్వర పరిష్కారం పొందవచ్చు అని ఆయన అన్నారు. ఈ వేదికను ఉపయోగించుకుని గ్రామంలోని ప్రజలందరూ మీ సమస్యలను, గ్రామ సమస్యలను పరిష్కరించుకోవాలని ఆయన ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి కార్యదర్శి ఎస్వీఎస్ అప్పలరాజు, దేవరపల్లి మూర్తి, అడబాల వెంకటేశ్వరరావు, పిలా మహేష్ దాట్ల సూరిబాబు రాజు , పడాల రాంబాబు, పడాల బాలాజీ, పడాల ఈశ్వరరావు, పోంద్రు బాలనాగు గ్రామ పంచాయతీ సెక్రెటరీ, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు

# రాష్ట్ర ప్రభుత్వం పెంచిన జీతాలపై హర్షం వ్యక్తం చేస్తున్న అంబులెన్స్ ఉద్యోగులు




**త్రిపురాంతకం ఫిబ్రవరి 13 (అఖండ భూమి న్యూస్):** ఆంధ్రప్రదేశ్ 108 అంబులెన్స్ సర్వీస్ లో ఉద్యోగులుగా పనిచేస్తున్న ఈ.యం.టి మరియు పైలెట్ లకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రభుత్వం అప్పటికే ఉన్న ఉద్యోగి యొక్క జీతం కు అదనంగా ఉద్యోగికి నెలకు 2000 రూపాయలను పెంచడం తో బాటు,5సం",10సం" సర్వీస్ పూర్తి చేసుకొన్న ఉద్యోగులకు ఆటోమేటిక్ స్లాబ్ అప్గ్రేడేషన్ చేయవలెనని నిర్ణయించడం ద్వారా వారికి మరింత ఆర్థిక వెసులుబాటును అందించారు. 108 అంబులెన్స్ ఉద్యోగులకు అందించిన ఆర్థిక పెంపుదలను ఉద్యోగులు అయిన ఈ.యం.టి మరియు పైలెట్లు అందరూ హర్షిస్తున్నారు.ఈ నెల నుండి స్లాబ్ అప్గ్రేడ్ చేసిన జీతాలు చేతికి అందడం తో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఉద్యోగులు అందరూ ఆంధ్రప్రదేశ్ 108 సర్వీస్లో ఏకైక సంఘం అయిన ఏపీ 108 సర్వీసెస్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ యూనియన్ (హెచ్-138 సిఐ. టియు అనుబంధం)ఉద్యోగ సంఘం ద్వారా ముఖ్యమంత్రి అభినందనలు భవ్య హెల్త్ సర్వీస్ ప్రైవేట్ లిమిటెడ్ అనే పాంప్లేట్ లను విధులు నిర్వహించే వాహనం ముందు ప్రదర్శిస్తూ వారికి ధన్యవాదాలు తెలియపరుస్తున్నాము.ఈ సందర్భంగా మేము చేస్తున్న విధినిర్వహణలో మరింత మెరుగైన సేవలు ఆపదలో ఉన్నవారికి అందించి ప్రభుత్వానికి మరియు భవ్య కంపెనీ వారికి మంచి పేరును తీసుకువస్తామని ఇందుమూలంగా తెలియచేస్తున్నాము. ఇందులో త్రిపురాంతకం అంబులెన్స్ 108 సిబ్బంది ప్రకాశం జిల్లా 108 కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి వెన్న గాలి రెడ్డి, ఈఎంటి ఆదినారాయణ పైలెట్ దూపాటి శ్రీను పాల్గొన్నారు.

# గద్దె మారుతీ ని పరామర్శించిన జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్



**కాకినాడ జిల్లా జగ్గంపేట ఫిబ్రవరి 13 (అఖండ భూమి న్యూస్):** జగ్గంపేట మండలం మర్రిపాక గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ సూపర్వైజర్ గద్దే మారుతి ఇటీవలే అనారోగ్యానికి గురై కాకినాడ ప్రైవేట్ హాస్పటల్ లో చికిత్స చేయించు కుని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నారు. ఆయనను శుక్రవారం కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు, జగ్గంపేట నియోజకవర్గం అభివృద్ధి కమిటీ చైర్మన్ జ్యోతుల నవీన్ పరామర్శించి ఆరోగ్య విషయాలు యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట రాష్ట్ర టిడిపి కార్యదర్శి ఎస్వీఎస్ అప్పలరాజు, మండల టిడిపి అధ్యక్షులు జీను మణి బాబు, జగ్గంపేట సొసైటీ చైర్మన్ బుర్రి సత్తిబాబు, తెలుగు యువత అధ్యక్షులు దేవరపల్లి మూర్తి, రాష్ట్ర తెలుగు యువత ఉపాధ్యక్షులు అడబాల వెంకటేశ్వరరావు మర్రిపాక గ్రామ టిడిపి నాయకులు పాల్గొన్నారు.

అఖండ భూమి

శనివారం 14-02-2026

# ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నాం

- ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్

- దివ్యాంగురాలికి వీల్ చైర్ అందచేత



**రాజమహేంద్రవరం : అఖండ భూమి;** ఒక దివ్యాంగురాలికి తాము ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నామని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ అన్నారు. స్థానిక 1వ డివిజన్ సుబ్బారావుపేటలో ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ ఇటీవల ప్రజా దర్బార్ నిర్వహించి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఇదే ప్రజా దర్బార్ కు తిప్పాని శివ దుర్గ అనే దివ్యాంగురాలు రాగా ఆమె వద్దకు ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ వెళ్లి మీ సమస్య ఏంటమ్మ అని అడగ్గా తనకు వీల్ చైర్ ఇప్పించాలని అభ్యర్థించింది. ఆమె అభ్యర్ధనపై స్పందించిన ఆయన తమ భవానీ ఛారిటబుల్ ట్రస్టు తరపున ఒక వీల్ చైర్ శివదుర్గకు ఈ రోజు తిలక్ రోడ్డులోని తన కార్యాలయంలో అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటువంటి దివ్యాంగులకు సేవ చేసేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని పిలుపునిచ్చారు. తమ భవానీ ఛారిటబుల్ ట్రస్టు తరపున ఇటువంటి సేవా కార్యక్రమాలను నిత్యం నిర్వహిస్తూనే ఉన్నామన్నారు. ప్రతి ఏటా అనేక మంది పేద విద్యార్థులకు వారి ఫీజు నిమిత్తం ఆర్థిక సహాయం చేయడం, అనారోగ్యంతో బాధపడే వారికి వైద్య ఖర్చుల నిమిత్తం ఆర్థిక సహాయం అందచేయడం జరుగుతోందన్నారు. అలాగే ఉచిత మెగా వైద్య శిబిరాలు నిర్వహించి ఉచితంగా మందులు అందచేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కడలి రామకృష్ణ, కొయ్యల రమణ, బుడ్డిగ రవి, చల్లా బాలమురళి, మామిడి శ్రీను, ఏసు తదితరులు పాల్గొన్నారు.

# కుండలేశ్వరంలో పర్యటించిన ఎస్పీ రాహుల్ మీనా



**కాట్రేనికోన ఫిబ్రవరి 13 (అఖండ భూమి న్యూస్):** జిల్లా ఎస్పీ రాహుల్ మీనా మండల పరిధిలోని కుండలేశ్వరంలో పర్యటించారు. వృద్ధ గౌతమి నది తీరాన ఉన్న స్నాన ఘట్టాన్ని పరిశీలించారు. గజ ఈతగాలను అందుబాటులో ఉంచాలని, భక్తులు నదిలో లోతుకు వెళ్లకుండా చూడాలని నిర్వాహకులను ఆదేశించారు. అంతకుముందు కుండరేశ్వర స్వామిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ వెంట అమలాపురం డిఎస్పి టి ఎస్ ఆర్ కే ప్రసాద్, ముమ్మిడివరం సిఐ మోహన్ కుమార్, ఎస్సై అవినాష్, గోకర కొండ సత్యనారాయణ మూర్తి, పి ఎస్ ఎన్ రాజు,చౌటపల్లి నాగు, మోటేపల్లి శ్రీనివాస్, శివ, తో పాటు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# వేలంకలో దేవరమ్మ తల్లి ఆలయం వద్ద మహా అన్నదాన కార్యక్రమం

ఎరికిరెడ్డి కుటుంబీకుల ఆధ్వర్యంలో 3 వేల మందికి పైగా అన్నదానం

11 రోజుల పాటు జరగనున్న తల్లి సంబరాలు





**కిర్లంపూడి,(అఖండభూమి న్యూస్ ఫిబ్రవరి 13):** కాకినాడ జిల్లా కిర్లంపూడి మండలం వేలంక గ్రామంలో వేంచేసియున్న ఎరికిరెడ్డి కుటుంబీకుల ఆడపడుచు శ్రీ శ్రీ శ్రీ దేవరమ్మ తల్లి అమ్మవారి ఆలయ 10వ వార్షికోత్సవం సందర్భంగా ఎరికిరెడ్డి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో గ్రామ ప్రజల సహాయ సహకారాలతో శుక్రవారం సుమారు 3000 మందికి పైగా మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా కమిటీ సభ్యులు అమ్మవారితో పాటు ఆలయాన్ని పచ్చి పూలతో సర్వాంగ సుందరంగా అలంకరించారు.11 రోజుల పాటు ఉత్సవాలను నిర్వహించడంలో భాగంగా అమ్మవారి ఉత్సవ విగ్రహాలను పలు రకాల సాంస్కృతిక కార్యక్రమాలతో గ్రామ పుర వీధుల్లో ఊరేగించడంతో పాటు భజన కీర్తనలు,విశేష పూజలు భక్తి శ్రద్దలతో నిర్వహించారు.ఈ అన్నదాన కార్యక్రమంలో గ్రామపెద్దలు,ప్రజలందరూ పాల్గొని అమ్మ వారి తీర్థప్రసాదాలు స్వీకరించారు.ఈ సందర్భంగా ఎరికిరెడ్డి కుటుంబ సభ్యులు మాట్లాడుతూ తమ పూర్వీకుల నుండి మా ఇంటి ఇలవేల్పు అయిన దేవరమ్మ అమ్మవారి సంబరాలు చేయడం ఆనవాయితీగా వస్తుందని తెలియచేసారు.కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లిగా దేవరమ్మ అమ్మవారు ప్రసిద్ధికెక్కారని, కొలిచిన వారిని కంటికి రెప్పలా కాపాడే దేవరమ్మ అమ్మవారి సంబరాలు గ్రామ ప్రజల సహకారంతో మరింత ముందుకు తీసికెళుతున్నామని వివరించారు.ఈ మహా అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న గ్రామ పెద్దలకి,ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియచేశారు.దేవరమ్మ అమ్మవారి కృపా కటాక్షాలతో గ్రామ ప్రజలు సుభిక్షంగా ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు.


# కామరాజుపేట పీఎం శ్రీ జిల్లా పరిషత్ హై స్కూల్ లో డ్రగ్స్ నియంత్రణ కార్యక్రమం..






**గోకవరం ఫిబ్రవరి 13 (అఖండ భూమి న్యూస్):** గోకవరం మండలం కామరాజుపేట గ్రామంలో ఉన్న శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో డ్రగ్స్ నియంత్రణ గంజాయి మహమ్మారిని తరిమికొట్టే కరపత్రాలు ముద్రించి గ్రామ సర్పంచ్ అడపా వెంకట్రావు ఏఎంసి చైర్మన్ అడపా భారత్ స్కూల్ కమిటీ చైర్మన్ రాధాకృష్ణ కలిసి విద్యార్థుల తో కరపత్రాలు పంచిపెట్టడం జరిగిందని ప్రధానోపాధ్యాయులు ఎం నాగేంద్ర కుమార్ తెలిపారు ఈ కార్యక్రమంలో విద్యార్థులు విద్యార్థిని లు ర్యాలీగా పాల్గొని విజయవంతం చేశారు..

# మహాశివరాత్రి ఉత్సవాలకు ముస్తాబ్ అవుతున్న బుగ్గ మల్లేశ్వర స్వామి దేవాలయం



**మాచవరం ఫిబ్రవరి 13 (అఖండ భూమి న్యూస్):** మాచవరం మండలంలోని మొర్జంపాడు సమీపంలో గల భ్రమరాంబ సమేత బుగ్గ మల్లేశ్వర స్వామి దేవాలయంలో మహాశివరాత్రి వేడుకలకు సిద్ధం చేశారు. ఈ సందర్భంగా శాశ్వత ధర్మకర్త మండాది హరినాథ్ మాట్లాడుతూ మహాశివరాత్రి సందర్భంగా దేవాలయాన్ని ప్రత్యేక రంగులతో విద్యుత్ కాంతులతో సుందరంగా అలంకరించామని శివరాత్రి పర్వదినాన వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కల్పించకుండా అన్ని రకాల ఏర్పాట్లు చేస్తున్నామన్నారు అలాగే దాతల సహాయంతో మహా అన్నదాన కార్యక్రమం ప్రత్యేక అభిషేకాలు నిర్వహిస్తామన్నారు అలాగే ఈ దేవస్థానానికి మహాశివరాత్రి తెల్లవాళ్లు జాగారం చేసే భక్తులకు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు అలాగే మాచవరం ఎస్సై పవన్ కుమార్ ఆధ్వర్యంలో ప్రత్యేక బందోబస్తు కూడా ఏర్పాటు చేస్తున్నామన్నారు మహాశివరాత్రి సందర్భంగా బుగ్గ మల్లేశ్వర స్వామి వారిని దర్శించుకోవాలని ఆలయ ధర్మకర్తల కోరారు

# 10 కోట్ల రూపాయల వ్యయంతో గోకవరం తానా సెంటర్లో వంతెన...





**గోకవరం ఫిబ్రవరి 13 (అఖండ భూమి న్యూస్):** గోకవరం గ్రామంలో టానా సెంటర్ వద్ద 10 కోట్ల రూపాయల వ్యయంతో త్వరలో నూతన వంతెన నిర్మాణం ప్రారంభం కానున్నదని ఆర్ అండ్ బి అధికారులు తెలిపారు. గోకవరం టౌన్ సెంటర్లో పురాతన కాలం నాడు బ్రిడ్జి నిర్మించి 120 సంవత్సరాలు కానున్నది. ప్రస్తుతం వంతెన మీద ట్రాఫిక్ రద్దీపరితంగా పెరగడంతో పాటు వంతెనఇరుకుగా ఉండటం తో వంతెన శిధిలావస్థకు చేరుకుంది. దీంతో వంతెనపై వాహనాల రాకపోకలు పెరిగి ట్రాఫిక్ నిలిచిపోతుంది. కేంద్ర ప్రభుత్వం నూతనంగా విజయనగరం వరకు నిర్మిస్తున్న రహదారి ఈ మార్గం గుండానే వెళ్తుంది. గత కొంతకాలంగా ఈ వంతెన కోర్టువి వాదంలో చిక్కుకొనడంతో వం తేన నిర్మాణం ఆగి పోయింది. కోర్టు వివాదం ముగిసిపోవడంతో వశీత న నిర్మాణ పనులు ప్రారంభం కానున్నాయి . దీనితో ఈ ప్రాంత ప్రజల కష్టాలు తీరాయి.న్నారు

# పేద మహిళకు వైద్య ఖర్చుల కొరకు చైతన్యజ్యోతి ఫ్రెండ్స్ సర్కిల్ వారి చేయూత



**యర్రగొండపాలెం ఫిబ్రవరి 13 (అఖండ భూమి న్యూస్):** యర్రగొండపాలెం పట్టణంలోని జిల్లా పరిషత్ హై స్కూల్ లోని ఆయాగా పనిచేయుచున్న మరియమ్మ అనారోగ్యంతో బాధపడుతుందని,ఈమెకు ఆయాపని వలన వచ్చే ఆదాయం తప్ప ఇతరత్రా ఎలాంటి ఆర్థికవనరులు లేవని, కనుక ఆమెకు వైద్యం నిమిత్తం మంగళగిరి లోని హాస్పిటల్ నందు ఆపరేషన్ చేయించుకొనవలెనని అందులకుగాను ఖర్చు అవుతుందని మరియు అక్కడ మందులకు అయ్యే ఖర్చులకు గాను ఆర్థికంగా ఇబ్బంది ఉన్నందున ఇతరుల సహాయాన్ని కోరుతున్నట్లుగా తెలుసుకొని చైతన్య జ్యోతి ఫ్రెండ్స్ సర్కిల్ సభ్యులు, ఎంఈఓ పి ఆంజనేయులు, పుల్లలచెరువు ఎంఈఓ ఇందిరా ప్రసాద్, ఎం జె ప్రసాద్,అన్నం రాజు మురళీకృష్ణ, వి కోటేశ్వరరావు, వంశి, వీరాచారి,మల్లికార్జున, ఎస్-ఎస్ వి ఎస్ కృష్ణ, నాగయ్య, బాబులు నాయక్, అందరి సహకారంతో అనారోగ్యంతో బాధపడుతున్న మరియమ్మ పేద మహిళ వైద్య ఖర్చుల నిమిత్తం అందజేశారు.బాదితురాలు మరియమ్మకు చైతన్యజ్యోతి ఫ్రెండ్స్ సర్కిల్ సభ్యులు అందించారు.ఈ సందర్భంగా సభ్యులు పి ఆంజనేయులు మాట్లాడుతూ వై. పాలెం మండలములో గాని ఇతర ప్రదేశాలలోని ఎవరికీ ఏ ఆపద సంభవించినా, ఎవరికీ ఏ కష్టం వచ్చినా వెంటనే స్పందించి వారికి ముందుగా సహాయమును అందించడంలో మన చైతన్యజ్యోతి సభ్యులు ముందంజలో ఉంటారని, ఈ కార్యక్రమానికి తమ సహాయ సహకారములను అందించిన సభ్యులందరిని అభినందించారు. ఈ కార్యక్రమంలో టి వీరాచారి, ఎం. రవీంద్రబాబు,షేక్ మహబూబ్ బాషా, జ్యోతి ప్రసాదరావు, పాల్గొన్నారు.

# అక్రమ అరెస్టులను ఖండిస్తాము వై యస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ - మార్గాని భరత్





....

**రాజమహేంద్రవరం ఫిబ్రవరి 13 (అఖండ భూమి న్యూస్):** ఈ రోజు రాజమండ్రి సెంట్రల్ జైలు ములాఖాత్ లో మాజీ మంత్రి అంబటి రాంబాబు ను కలసిన మాజీ ఎంపీ మార్గాని భరత్, మాజీ శాసన సభ స్పీకర్ తమ్మినేని సీతారాం, మాజీ జడ్జి జడ శ్రవణ్...లి రాష్ట్రంలో రాక్షస పాలన, రెడ్ బుక్ రాజ్యాంగం పైన ధ్వజమెత్తిన భరత్. ఇంతకంటే అనైతికంగా మాట్లాడినా వాళ్ళ మీద చర్యలు లేవు ....

**అంబటి రాంబాబు చాలా ధైర్యంగా వున్నారన్న భరత్**

ఇవాళ రాజమండ్రి సెంట్రల్ జైలు నందు అక్రమ అరెస్టుకు గురైన మాజీ మంత్రి అంబటి రాంబాబు ను కలిసిన మాజీ శాసనసభ స్పీకర్ తమ్మినేని సీతారాం మాజీ జడ్జ్ జడ శ్రవణ్ మాజీ ఎంపీ జాతీయ అధికార ప్రతినిధి మార్గాని భరత్ కలవడం జరిగింది రాష్ట్రంలో రెడ్ బుక్ రాజ్యాంగం అమలుపరుస్తున్న లోకేష్ మన రాజ్యాంగాన్ని అలాగే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారిని అవమానించడమే అని మార్గాని భరత్ పేర్కొన్నారు. ఇళ్ల పైన రౌడీ మూకలతో దాడి చేసిన వాళ్లపై కేసులు కట్టకుండా బెయిల్ పైన బయటకు పంపడం అలాగే పొరపాటున నోటిమాట జారినందుకు అంబటి రాంబాబు మరియు జోగి రమేష్ ఇళ్ల పైన రాక్షసంగా దాడి చేయడం, మాట జారినందుకు క్షమాపణ చెప్పినా కూడా లేని కేసులు అంటగట్టి ఇవాళ సెంట్రల్ జైల్లో కాపు సింహం అంబటి రాంబాబు ను పెట్టడం అన్నది అమానుషం.. మాజీ మంత్రి అంబటి రాంబాబు పైన సుమారు 47 కేసులు పెట్టడం అన్నది చాలా అమానుషం దీనిని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తున్నది. మన తెలుగు రాష్ట్ర ప్రజలకు స్త్రీలను అత్యంత ఘోరంగా చూసే రాష్ట్రం మీ ఇంటిలో వాళ్లేనా స్త్రీలు మిగిలిన వాళ్ళు స్త్రీలు కాదా పెట్రోల్ బాంబులతో దాడి చేశారు అప్పుడు ఇంట్లో స్త్రీలు మాత్రమే నివసిస్తున్నారు. వాళ్ళకి ఏమన్నా జరగడానికి జరిగితే దానికి బాధ్యత ఎవరు వహిస్తారు, అక్కడి స్థానిక ఎమ్మెల్యే చెప్పకనే చెప్పారు ఈ దాడి చేయించింది మేమే అని అయినా గాని లా అండ్ ఆర్డర్ న్యాయవ్యవస్థ అన్నిటిని మసిపూసి మారేడు కాయ చేసి ఈ రకంగా ప్రవర్తించడం కూటమి ప్రభుత్వం చేస్తున్న నిర్వాకం. ఇవాళ అధికారం మీది కనుక మీరు ఇష్టం వచ్చినట్టు చెలాయిస్తున్నారు రేపు అన్న రోజున మన జడా శ్రావణ్ చెప్పినట్టు మీరు ముగ్గురు మూడు విమానాలు పట్టుకుని పారిపోయే పరిస్థితి వస్తుందని ఈ సందర్భంగా తెలియజేస్తున్నానన్న భరత్.. అలాగే తిరుపతి లడ్డు విషయంలో తీర్పు మీకు అనుకూలంగా రాకపోయేసరికి ఇలాంటి అకృత్య కార్యాలకు తెరలేపిన కూటమి ప్రభుత్వం.. మీరు చేస్తున్న ప్రజాస్వామిక కార్యక్రమాలను ప్రజలు గమనిస్తున్నారని తప్పక దీనికి మూల్యం చెల్లించాల్సి వస్తుందని ఈ సందర్భంగా భరత్ మీడియా ముఖంగా అన్నారు...

# రాజకీయ కక్షతో కూటమి ప్రభుత్వం పాలన కొనసాగిస్తుంది-జడ శ్రవణ్ కుమార్

అంబటి రాంబాబు చేసిన తప్పేంటి?

ప్రజల ప్రాథమిక హక్కులను కాలరాస్తున్న కూటమి ప్రభుత్వం

కూటమి ప్రభుత్వానికి బుద్ధి చెప్పేందుకు ప్రజల సిద్ధంగా ఉండాలి

మాజీ మంత్రి ముద్రగడ నివాసంలో జరిగిన ప్రెస్ మీట్లో జడ శ్రవణ్ కుమార్ వ్యాఖ్యలు





**ప్రత్తిపాడు ఫిబ్రవరి 13 (అఖండ భూమి న్యూస్):** కాకినాడ జిల్లా కిర్లంపూడిలో మాజీ మంత్రి,వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పిఏసి సభ్యులు ముద్రగడ పద్మనాభంను,ప్రత్తిపాడు వైసీపీ ఇంచార్జి ముద్రగడ గిరిబాబుని మాజీ అసెంబ్లీ స్పీకర్ తమ్మినేని సీతారాం,జై భీమ్ రావ్ భారత్ పార్టీ అధ్యక్షులు జడ శ్రవణ్ కుమార్,మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా,జై భీమ్ రావ్ భారత్ పార్టీ ఉపాధ్యక్షులు దాడిశెట్టి వీరబాబు తదితరులు మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా జడ శ్రావణ్ కుమార్ మీడియాతో మాట్లాడుతూ మాజీ మంత్రి అంబటి రాంబాబు ఇంటిపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండించారు.రాజకీయాలకు సంబంధం లేని మహిళలు మరియు పిల్లల మీద దాడులు చేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని,ప్రస్తుత కూటమి ప్రభుత్వం తన అధికారాన్ని దుర్వినియోగం చేస్తోందని విమర్శించారు.పోలీసుల సమక్షంలోనే ఈ దాడులు జరగడం విచారకరమని ఆయన విమర్శించారు.ముద్రగడ పద్మనాభం లాంటి వ్యక్తులు మా లాంటి వ్యక్తులకు రోల్ మోడల్ గా ఉన్నంత వరకు రాజకీయాలు స్పష్టంగా లో,సూటిగా నడిపించడానికి మేము పూర్తి స్థాయిలో మద్దతు తెలుపుతామని అన్నారు.ముఖ్యమంత్రి,ఉప ముఖ్యమంత్రి,హోం మంత్రి, ఎంటైర్ కూటమి ప్రభుత్వం ప్రజల ప్రాథమిక హక్కులను తుంగలో తొక్కి పబ్లిక్ గా వాళ్ళ పొలిటికల్ అజెండా అమలు చేస్తున్నారన్నారు. అలాంటి సంస్కృతిని ప్రోత్సహిస్తున్న కూటమి ప్రభుత్వానికి 2029లో బుద్ధి చెప్పే రోజు ఖచ్చితంగా ఉంటుందని ఆయన అన్నారు.ఇంట్లో ఉండగా మహిళలు,చిన్న పిల్లల మీద దాడి చేసి చంపే ప్రయత్నం చేస్తే ఆ ఘటనను ఖండించక పోవడంపై ధ్వజమెత్తారు.ఆ రోజు చంద్రబాబు భార్య భువనేశ్వరి మీద అసెంబ్లీలో ఒక మాట అంటే మేము అందరం చంద్రబాబుకు మద్దతుగా రాలేదా అని గుర్తు చేసారు.రాజకీయాలకు సంబంధం లేని మహిళల ఇళ్ల మీద దాడులు చేస్తూ,రాజకీయాలకు సంబంధం లేని వారి ఇళ్లను మారణాయుధాలతో ధ్వంసం చేస్తారా అని కూటమి ప్రభుత్వం మీద మండిపడ్డారు.మాజీ మంత్రులు ఇంటిపై దాడి చేసిన వ్యక్తులను ఏ జైలు లో పెట్టారని జడ శ్రవణ్ కుమార్ ప్రశ్నించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ అంగూరి లక్ష్మీ శివకుమారి,వైసీపీ రాష్ట్ర యువజన విభాగ కార్యదర్శి బదిరెడ్డి గోవింద్,ఆర్టిఐ జిల్లా అధ్యక్షులు గౌతు స్వామి,సీనియర్ నాయకులు గొల్లపల్లి కాశీ విశ్వనాథ్,ప్రత్తిపాడు మండల వైసీపీ అధ్యక్షులు రామిశెట్టి నాని,ఏలేశ్వరం మండల రూరల్ అధ్యక్షులు గొల్లపల్లి సురేష్,నాయకులు సామంతుల సూర్యకుమార్,ప్రత్తిపాడు నియోజకవర్గ ఎస్సి సెల్ అధ్యక్షులు గుడాల వెంకటరత్నం,మాజీ సర్పంచ్ పెంటకోట నాగబాబు తదితరులు పాల్గొన్నారు.

# తామరాడ లో కొండ రాజుల బాబు పండుకలో పాల్గొన్న తుమ్మలపల్లి రమేష్





**కాకినాడ జిల్లా కిర్లంపూడి ఫిబ్రవరి 13 (అఖండ భూమి న్యూస్):** జగ్గంపేట నియోజకవర్గంలో కిర్లంపూడి మండలం తామరాడ గ్రామం లో జనసేన నాయకులు గోకేడ ప్రసాద్ వారి పొలాల వద్ద నిర్వహించిన కొండ రాజుల బాబు పండుగకు ముఖ్యఅతిథిగా పాల్గొన్న జగ్గంపేట జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్. ముందుగా నియోజకవర్గం జనసైనికులు నాయకులతో కలిసి కొండ రాజుల బాబు వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నిర్వహించిన విందు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ సర్పంచ్ తుమ్మలపల్లి సాయి గుణశేఖర్, తామరాడ సర్పంచ్ తోట అయ్యన్న,తామరాడ ఎంపీటీసీ గోకేడ రాజా, రామవరం ఎంపీటీసీ దొడ్డా శ్రీను, తిరుమలాయపాలెం ఎంపీటీసీ చక్రారావు,జిల్లా కార్యదర్శి బాలు, కిర్లంపూడి మండల అధ్యక్షులు గంధం ప్రభాకర్, మేడిబోయిన శ్రీను, ఐటీ కోఆర్డినేటర్ అరినే రాజేష్,కుంచె కోటి,జగ్గంపేట మండల అధ్యక్షులు మరిసే రామకృష్ణ, గండేపల్లి మండల అధ్యక్షులు శివ, మాదారపు వీరబాబు, ఎలుబండి శివ,దాడి చిన్న బుజ్జి,కాకిలేటి బాబ్జి, కందా వెంకటరమణ,పదిలం మురళి, దోసపాటి సుబ్బారావు, కన్నబాబు, పోసిబాబు, సద్గురు మూర్తి, పల్లా ప్రసాద్, సుబ్రహ్మణ్యం,కురుమల్ల నాగేశ్వరావు కుంచె రాజు, గంధం శ్రీను, పాలెం బాబీ, గోకేడ పండు, రమణ మరియు జగ్గంపేట నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న జనసైనికులు నాయకులు భారీ స్థాయి లో పాల్గొన్నారు

# ముఖ్యమంత్రి కి ధన్యవాదాలు తెలిపిన 108 అంబులెన్స్ ఉద్యోగులు .




**పత్తికొండ ఫిబ్రవరి 13 (అఖండ భూమి న్యూస్):** ఆంధ్రప్రదేశ్ 108 అంబులెన్స్ ఉద్యోగు లకు ఎన్నికల ముందు ఇచ్చిన హామీల ను నెరవేర్చినందుకు ముఖ్యమంత్రి చం ద్రబాబునాయుడుకు ధన్యవాదాలు తె లిపారు.శుక్రవారం 108 యూనియన్ జి ల్లా సహాయ కార్యదర్శి మహమ్మద్ అ లీ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ హాస్పి టల్ ఆవరణంలో108 వాహనం దగ్గర ముఖ్యమంత్రి ప్లే కార్డులతో చేత పట్టు కొని హర్షం వ్యక్తం చేస్తూ ఆనంతరం వా రు మాట్లాడుతూ సర్వీస్ లో ఉద్యోగు లుగా పనిచేస్తున్న ఈ.యం.టి మరి యు పైలెట్ లకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గత జీతం కన్న అదనంగా రెండు వేల రూపాయలను పెంచి 5సం",నుండి10సం" సర్వీస్ పూర్తి చేసుకొన్న ఉద్యోగులకు ఆటోమేటిక్ స్లా బ్ అప్గ్రేడేషన్ చేయడానికి నిర్ణయం తీ సుకోవడం ద్వారా మరింత ఆర్థిక వెసు లుబాటును కల్పించే విధంగా ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం పట్ల ఈ.యం.టి మరియు పైలెట్లు అందరూ సంతోషించా రు ఈ నెల నుండి స్లాబ్ అప్గ్రేడ్ చేసిన జీతాలు చేతికి అందడంతో రాష్ట్ర వ్యా ప్తంగా ఉన్న ఉద్యోగులు అందరూ ఆంధ్ర ప్రదేశ్ 108 సర్వీస్ లో ఏకైక సంఘం అ యిన ఏపీ 108 సర్వీసెస్ కాంట్రాక్ట్ ఎం ప్లాయీస్ యూనియన్ (ఎ-138 జఃఖ అనుబంధం) ఉద్యోగ సంఘంగా ప్రభు త్వానికి ధన్యవాదాలు తెలిపారు.ఈ కా ర్యక్రమంలో చెన్నకేశవులు,శాంతరాజు తదితరులు పాల్గొన్నారు

# మహాశివరాత్రి భక్తులకు పూర్తిస్థాయిలో సౌకర్యాలను ఏర్పాటు చేయాలి

తాసిల్దార్ సిహెచ్ పద్మావతి



**( రేపల్లె నియోజకవర్గ ఇంచార్జ్: సిహెచ్ రాంబాబు. చెరుకుపల్లి, ఫిబ్రవరి 13, అఖండ భూమి న్యూస్ )** మండల పరిధిలోని గుల్లపల్లి గ్రామంలో ఆదివారం నాడు మహాశివరాత్రి పండుగ సందర్భంగా ఆలయాలకు వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా తగిన ఏర్పాట్లను ముందస్తుగా చేసి ఉంచాలని తాసిల్దార్ సిహెచ్ పద్మావతి ఆలయ కమిటీ నిర్వాహకులకు సూచించారు. శుక్రవారం మండలంలోని గుల్లపల్లి,పలు శివాలయాల్లో మహాశివరాత్రి ఏర్పాట్లను ఆమె పరిశీలించారు. భక్తుల రద్దీ దృష్ట్యా వారికి మంచినీరు , మందులు, వృద్ధులకు, వివిధ ప్రతిభావంతులకు ప్రత్యేక దర్శన క్యూలైన్లు ఏర్పాటు చేయాలని సూచించారు. సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి నిఘాన ఎప్పటికప్పుడు పరిరక్షించాలన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ సురేష్, విఆర్ఓ రమేష్ , ఆలయ శాశ్వత ధర్మకర్త పొందుపల్లి సత్యనారాయణ, ఆయా ఆలయాల కమిటీ సభ్యులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తిరుమల శ్రీవారి సన్నిధిలో ఎస్టీ కమిషన్ చైర్మన్ ప్రత్యేక ప్రార్థనలు

## గిరిజన ప్రాంతాల అభివృద్ధికి దైవ ఆశీస్సులు కోరిన సోళ్ళ బొజ్జి రెడ్డి

**రంపచోడవరం, ఫిబ్రవరి 13 (అఖండ భూమి న్యూస్):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ శ్రీ సోళ్ళ బొజ్జి రెడ్డి తిరుమల తిరుపతి దేవస్థానంలో శ్రీ వెంకటేశ్వర స్వామిని భక్తిశ్రద్ధలతో దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. కుటుంబ సమేతంగా తిరుపతి నుండి తిరుమల వరకు మెట్ల మార్గం ద్వారా కాలినడకన కొండపైకి చేరుకోవడం విశేషంగా నిలిచింది. సంప్రదాయ దుస్తుల్లో, నియమ నిష్ఠలతో స్వామివారి సన్నిధికి చేరుకుని దర్శనం చేయడం భక్తి భావానికి ప్రతీకగా నిలిచింది. కాలినడక ప్రయాణం మొత్తం భక్తి వాతావరణంలో సాగింది. మార్గమధ్యంలో పలువురు భక్తులు చైర్మన్‌ను పలకరించగా, ఆయన కూడా స్వామి సేవలో నిమగ్నమై సాధారణ భక్తుడిగా ముందుకు సాగారు. కొండపైకి చేరుకున్న అనంతరం ఆలయ అధికారుల ఏర్పాట్ల మధ్య స్వామివారి దర్శనం



చేసుకుని, తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. దర్శనం సందర్భంగా గిరిజన ప్రాంతాల సమగ్రాభివృద్ధి, సంక్షేమ పథకాల సమర్థ అమలు కోసం ప్రత్యేక ప్రార్థనలు చేశారు. రాష్ట్రంలోని అతి దూర ప్రాంతాల్లో నివసిస్తున్న గిరిజనులకు ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి ఫలాలు పూర్తిస్థాయిలో చేరాలని, వారి విద్య, వైద్యం, ఉపాధి రంగాల్లో మరింత పురోగతి సాధించాలని స్వామివారిని వేడుకున్నారు. గిరిజనుల సేవలో మరింత శక్తి, నిబద్ధత, దైవ అనుగ్రహం కలగాలని ప్రార్థించారు. అనంతరం తిరుమల తిరుపతి దేవస్థానం అధికారులతో సమావేశమై ఆలయ నిర్వహణ, భక్తులకు కల్పిస్తున్న సౌకర్యాలు, భవిష్యత్ అభివృద్ధి పనులపై వివరాలు తెలుసుకున్నారు. భక్తులకు అందిస్తున్న సదుపాయాలపై సంతృప్తి వ్యక్తం చేసినట్లు సమాచారం. తిరుమలలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, పారిశుద్ధ్య నిర్వహణ, భక్తుల రద్దీ నియంత్రణ చర్యలపై కూడా ఆరా తీశారు. తిరుమల పర్యటన ముగించుకుని అనంతరం రంపచోడవరం నివాసానికి చేరుకున్నారు. చైర్మన్ చేసిన ఈ కాలినడక దైవదర్శనం గిరిజన ప్రాంతాల అభివృద్ధిపై ఆయన ఉన్న నిబద్ధతకు నిదర్శనంగా నిలిచిందని స్థానికులు అభిప్రాయపడ్డారు.

# గండేపల్లి లో 30 లక్షలతో సిమెంట్ రోడ్డుకు శంకుస్థాపన చేసిన రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ పోతుల మోహనరావు





**కాకినాడ జిల్లా గండేపల్లి ఫిబ్రవరి 13 (అఖండ భూమి న్యూస్):** కూటమి ప్రభుత్వంలో గ్రామీణ రోడ్లకు మహర్దశ పట్టిందని అధ్వానంగా ఉన్న రోడ్లన్నీ కూటమి ప్రభుత్వం కోట్లాది రూపాయలతో నిర్మించడం జరుగుతుందని గండేపల్లి మండల టిడిపి అధ్యక్షులు, రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ పోతుల మోహన్ రావు అన్నారు. గండేపల్లి గ్రామ టిడిపి అధ్యక్షులు బొల్లంరెడ్డి రామకృష్ణ ఆధ్వర్యంలో గండేపల్లి లోని విప్పర్ల సుబ్బరాజు ఇంటి నుండి టాశీకాల వీర్రాజు ఇంటి వరకు ఉపాధి హామీ నిధులు 30 లక్షల రూపాయలతో నిర్మిస్తున్న సిమెంట్ రోడ్డుకు శుక్రవారం రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ పోతుల మోహన రావు శంకుస్థాపన చేశారు. జగ్గంపేట నియోజకవర్గంలోని సిమెంట్ రోడ్లు జ్యోతుల నెహ్రూ హయాంలోనే ఎక్కువ నిర్మించడం జరిగిందని కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత గ్రామీణ రోడ్లన్నీ తారు రోడ్లుగా మార్చి మిగిలి ఉన్న సిమెంట్ రోడ్లన్నీ కూడా పూర్తి చేయడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వెంపాటి రాజు, ఆళ్ల సత్తిబాబు, యలమాటి కాశి, సుంకవిల్లి రమేష్, పైల వెంకన్న, ముంగర సూర్యరావు, పోతుల బుల్లిదొర, మాచిన బాబురావు, కంటిపూడి జిమ్మీ, బోల్లిన వేణు,చాగంటి కృష్ణమోహన్, వెంపాటి రాంబాబు, ఉండవల్లి రాధాకృష్ణ, పెనుగాడి నాగరాజు, సానిపినీ తాతారావు, గువ్వల గాంధీ,కొమ్ముకూరి శ్రీను, యడ్ల వీరబాబు, మాచిన హరిబాబు,గూనూరి ముసలయ్య, తదితరులు పాల్గొన్నారు.

## విద్యలో పోటీ తత్వంతోనే విద్యార్థులకు ఉజ్వల భవిత



**శంఖవరం ఫిబ్రవరి 13 (అఖండ భూమి న్యూస్):** విద్యను అభ్యసించడంలోనూ, ప్రతిభ చూపడంలోనూ విద్యార్థుల్లో పోటీ తత్వం నెలకొన్నప్పుడే వారి ఉజ్వల భవితకు, ఉన్నత శిఖరాలకు బాసటగా నిలుస్తుందని విజయవాడ రైల్వే డివిజనల్ వినియోగదారుల కమిటీ సభ్యుడు గొర్లి నాగేశ్వరరావు అన్నారు. శంఖవరం మండలంలోని కత్తిపూడి గ్రామంలో జనసేన నేత నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో పదవ తరగతి పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఎంపిక చేసి, వారిలో ప్రథమ బహుమతి 10వేలు, ద్వితీయ బహుమతి 7,500, తృతీయ బహుమతి 5వేల రూపాయలను కాకినాడ పార్లమెంటు సభ్యుడు తంగెళ్ళ ఉదయ్ శ్రీనివాస్ చేతుల మీదుగా అందించడం జరుగుతుందన్నారు. అంతేకాకుండా విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులను, విద్యార్థుల తల్లిదండ్రులను ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ చేతుల మీదుగా సత్కరిస్తామన్నారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని స్ఫూర్తిగా తీసుకొని పోటీ తత్వంతో విద్యనార్జించి మంచి ఉత్తీర్ణత సాధించాలని నాగేశ్వరరావు ఆకాంక్షించారు.

## రాష్ట్రస్థాయి ఎడ్ల పోటీల్లో పాల్గొన్న ఎమ్మెల్యే యరపతినేని విజేతలకు బహుమతులు పంపిణీ







**మాచవరం ఫిబ్రవరి 13 (అఖండ భూమి న్యూస్):** మాచవరంలో శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ గోపయ్య స్వామి వారి కల్యాణ వేడుకలు పురస్కరించుకొని గత మూడు రోజులుగా నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి ఎడ్ల పోటీల్లో గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు పాల్గొన్నారు. ముందుగా ఎడ్ల జతలకు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు అనంతరం పోటీల్లో గెలుపొందిన విజేతలకు షీల్డ్ మరియు నగదును అందజేశారు. అలాగే ఈ ఎడ్ల పోటీలు నిర్వహించిన నిర్వహణ కమిటీకి లక్ష రూపాయల విరాళాన్ని ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు అందజేశారు ఈ కార్యక్రమంలో టిడిపి కన్వీనర్ బడిగుంచల వెంకటేశ్వర్లు సీనియర్ టిడిపి నాయకులు కొల్లి కృష్ణ చిటిప్రోలు నరసింహారావు చల్లపల్లి నరసింహారావు పుసులూరి రామయ్య హనుమంతరావు శ్రీనివాసరావు ఏదుల వీరేశ్వర రావు ఎడ్ల పోటీల నిర్వహణ కమిటీ సభ్యులు దేవస్థాన కమిటీ సభ్యులు పాల్గొన్నారు

## రైతులకు యూనిక్ ఐడి తప్పనిసరి





**వెల్దుర్తి ఫిబ్రవరి 13 (అఖండ భూమి న్యూస్):** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించే వ్యవసాయ రాయితీ పథకాలు పొందాలంటే రైతులకు తప్పనిసరిగా యూనిక్ ఐడి ఉండాలనిలి సహాయ వ్యవసాయ సంచాలకులు పత్తికొండ, మోహన్ విజయ్ కుమార్ తెలిపారు వ్యవసాయ రాయితీ పథకాలైన పీఎం కిసాన్, అన్నదాతా సుఖీభవ, పంటల బీమా, రాయితీపై విత్తనాలు మరియు పనిముట్లు, యూరియా మరియు ఇతర ఎరువులు, మద్దతు ధరపై పంట దిగుబడుల అమ్మకం, సున్నా వడ్డీ వంటి రాయితీ పథకాలకు రైతు యూనిక్ ఐడి నెంబరును తప్పనిసరి చేయడం జరిగిందని తెలిపారు వెల్దుర్తి రైతు సేవ కేంద్రంలో రైతుల యూనిక్ ఐడి నమోదు కార్యక్రమాన్ని తనిఖీ చేసి యూనిక్ ఐడి నమోదు చేసుకొని రైతులకు సమాచారం అందించి త్వరితగతిన నమోదు కార్యక్రమాన్ని పూర్తి పూర్తిచేయాలని రైతు సేవా కేంద్రం సిబ్బందికి ఆదేశించారు పత్తికొండ నియోజకవర్గం లోని రైతు సోదరులందరూ కూడా యూనిక్ ఐడి నమోదు చేసుకొనుట కొరకు మీ గ్రామంలోని రైతు సేవా కేంద్రం సిబ్బందిని సంప్రదించాలని సహాయ వ్యవసాయ సంచాలకులు పత్తికొండ వారు తెలియజేశారు రైతులు యూనిక్ యూనిక్ ఐడి నమోదు కొరకు వెళ్లేటప్పుడు పట్టాదారు పాస్ బుక్, ఆధార్ కార్డు మరియు ఆధార్ తో అనుసంధానమైన మొబైల్ నెంబరు తప్పనిసరిగా తీసుకువెళ్లాలి వెల్దుర్తి మండలంలో పంట నమోదు కార్యక్రమం 80% పూర్తయింది. ఫిబ్రవరి 26 తారీకుతో పంట నమోదు కార్యక్రమం ముగుస్తుంది. గడువులోపు పంట నమోదు కార్యక్రమాన్ని పూర్తి చేయాలని సిబ్బందిని కోరారు

హాజరైన అధికారులు

శ్రీ మోహన్ విజయ్ కుమార్ సహాయ వ్యవసాయ సంచాలకులు – పత్తికొండ ఆర్ అక్బర్ బాషాలి మండల వ్యవసాయ అధికారి, వెల్దుర్తి వ్యవసాయ విస్తరణా అధికారులు, మాలిని దేవి, సంధ్యా రాణి మరియు రైతులు పాల్గొన్నారు.

# బిజెపి, బిఆర్ఎస్ పార్టీల చీకటి ఒప్పందాలకు తగిన గుణపాఠం చెప్పిన ప్రజలు

## ప్రభుత్వ విప్ బీర్ల...



**ఆలేరు ఫిబ్రవరి 13 (అఖండ భూమి న్యూస్):** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వాన్ని అడ్డుకునేందుకు బిజెపి, బిఆర్ఎస్ పార్టీల చీకటి ఒప్పందాలకు యాదాద్రి భువనగిరి జిల్లాలో ప్రజలు తగిన బుద్ధి చెప్పారని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బీర్ల ఐలయ్య అన్నారు. శు క్రవారం నాడు ఆలేరు, యాదగిరిగుట్ట మున్సిపాలిటీ ఎన్నికలలో మున్సిపల్ చైర్మన్ పదవిని కైవసం చేసుకునేందుకు స్పష్టమైనస్థానాల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు గెలిచిన అనంతరం ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్, బీజేపీలు కలిసి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రభంజనాన్ని ఎక్కడ తట్టుకోలేకపోయాయని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన అభివృద్ధికి ఈ ఫలితాలే నిదర్శనం అని చెప్పారు. పేదల సంక్షేమం, రైతుల అభ్యున్నతి, యువతకు అవకాశాలు కల్పించడం ప్రజా ప్రభుత్వంలో నిరంతరం కొనసాగుతుందని తెలిపారు, తెలంగాణలో మహిళలకు పెద్దపీట వేసిన ప్రభుత్వంగా కాంగ్రెస్ ప్రభుత్వం నిలిచిందని వివరించారు. మున్సిపల్ ఎన్నికలలో మహిళలు పెద్దఎత్తున కాంగ్రెస్ పార్టీకి మద్దతు తెలిపారని వివరించారు. ఈ విజయాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అంకితం చేస్తున్నామని అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షునిగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఆరు మున్సిపాలిటీలను భారీ మెజారిటీతో గెలిపించడం ఎంతో ఆనందంగా ఉందని చెప్పారు. ఆలేరు నియోజకవర్గంలోని మున్సిపాలిటీల్లో కూడా కాంగ్రెస్ పార్టీకి విశేష ఆదరణ లభించిందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీకి బీఆర్ఎస్, బీజేపీలు ఎక్కడ పోటీ ఇవ్వలేకపోయాయని అన్నారు. ప్రజా ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలపై ప్రజల విశ్వాసం స్పష్టంగా ఈ ఎన్నికలలో ప్రకటించారని అన్నారు. ప్రజా ప్రభుత్వం పై ప్రజల నమ్మకంతోనే ఆరు మున్సిపాలిటీలను ముఖ్యమంత్రి సహకారంతో భారీ స్థాయిలో అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. గత రెండేళ్లలో



చేసిన పనులను చూసి ప్రజలు కాంగ్రెస్ పార్టీకి గొప్ప విజయాన్ని అందించడం మరువలేనిదని చెప్పారు. రాబోయే జెడ్పిటిసి, ఎంపిటిసి సభ్యుల ఎన్నికలలో కూడా 90 శాతానికి పైగా సీట్లు గెలుచుకుంటామనే విశ్వాసం వ్యక్తం చేశారు. ఇది ప్రజా ప్రభుత్వానికి ప్రజలు ఇచ్చిన ఆశీర్వాదం అని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజాపాలనకు ఈ ఫలితాలు నిదర్శనం అని కొనియాడారు. రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి దిశగా తీసుకెళ్తాం అని హామీ ఇచ్చారు. యాదాద్రి భువనగిరి జిల్లాకు పెద్ద ఎత్తున నిధులు తీసుకువచ్చి అభివృద్ధి చేస్తామని భరోసా వ్యక్తం చేశారు. ముఖ్యంగా వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ విజయానికి సహకరించిన కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి, చామల కిరణ్ కుమార్ రెడ్డి లందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఇంతటి విజయాన్ని అందించిన ప్రజానీకానికి ప్రత్యేక ధన్యవాదాలు చెప్పారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ పక్షాన గెలిచిన మున్సిపల్ కౌన్సిలర్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు....

## ఐటిఐ కాలేజీకి పక్కా భవనం నిర్మించాలని ముఖ్యమంత్రి కి వినతిపత్రం అందజేసిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ



**కాకినాడ జిల్లా జగ్గంపేట అమరావతి ఫిబ్రవరి 13 (అఖండ భూమి న్యూస్):** గత టిడిపి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్రంలో మూడు ఐటిఐ కాలేజీలు సాంక్షన్ చేయగా అప్పటి, ఇప్పటి జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ అభ్యర్థన మేరకు అందులో జగ్గంపేటకు ఒక కాలేజీని సాంక్షన్ ఇచ్చారు. అప్పటినుండి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఐటిఐ కాలేజీకి కొన్ని తరగతి గదులు కేటాయించి అక్కడే సాంకేతిక విద్యను అందిస్తున్నారు. అసెంబ్లీ శీతాకాల సమావేశాలకు హాజరైన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ శుక్రవారం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ని కలిసి ఐటిఐ కాలేజీకి పక్కా భవనం నిర్మించేందుకు నిధులు కేటాయించాలని వినతిపత్రం అందజేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు స్పందిస్తూ తొందరలోనే ఐటిఐ కాలేజీ భవనానికి నిధులు కేటాయిస్తానని హామీ ఇచ్చారు.

## జగ్గంపేట కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లో ట్రోమా సెంటర్ ఏర్పాటు చేయాలి.. అసెంబ్లీలో ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ



**కాకినాడ జిల్లా జగ్గంపేట అమరావతి ఫిబ్రవరి 13 (అఖండ భూమి న్యూస్):** రాష్ట్ర శాసనసభ శీతాకాల సమావేశాల్లో జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ జాతీయ రహదారి లో ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని కానీ ప్రమాదాలు జరిగినప్పుడు రోడ్డు ప్రమాదాల్లో గాయపడిన వారికి వైద్య సదుపాయం సకాలంలో అందటం లేదని అందుచేత ప్రతి 50 కిలోమీటర్లకు ట్రోమా సెంటర్ ఏర్పాటు చేయాలని ముఖ్యంగా రాజమండ్రి కి తునికి సెంటర్ పాయింట్ గా ఉన్నటువంటి జగ్గంపేటలో జాతీయ రహదారిని అనుకుని నూతనంగా కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ఏర్పాటు చేయడం జరిగిందని అక్కడ ట్రోమా సెంటర్ ఏర్పాటు చేసుకోవడానికి అనువుగా సకల సదుపాయాలు కలవని కాబట్టి జగ్గంపేటలోట్రోమా సెంటర్ ఏర్పాటు చేయాలని కోరిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

## దాచేపల్లిలో నేడు విద్యుత్తు అంతరాయం ఏఈ .భగవాన్



**మాచవరం ఫిబ్రవరి 13 (అఖండ భూమి న్యూస్):** దాచేపల్లి సబ్ స్టేషన్ పరిధిలోని నడికుడి నారాయణపురం ఇండస్ట్రియల్ లలో శనివారం విద్యుత్తు అంతరాయం కలుగుతుందని విద్యుత్ ఏఈ భగవాన్ శుక్రవారం తెలిపారు. ఈ ప్రాంతాల్లో ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు సబ్ స్టేషన్ లోని 33 కెవి లెవెన్ కె.వి మరమ్మత్తులు నిర్వహిస్తున్నామన్నారు విద్యుత్ వినియోగదారులు తమ సిబ్బందికి సహకరించాలని ఏఈ భగవాన్ కోరారు మరమ్మత్తులు పూర్తిగా గాని వెంటనే విద్యుత్తు ప్రసారం జరుగుతుందన్నారు

## SI పవన్ కుమార్ ఆధ్వర్యంలో పోయిన మొబైల్ ఫోన్లను గుర్తించి యజమానులకు అప్పగించే ప్రత్యేక కార్యక్రమం





**గోకవరం ఫిబ్రవరి 13 (అఖండ భూమి న్యూస్):** సాంకేతిక పరిజ్ఞానం సహాయంతో ఫోన్లను ట్రేస్ చేశారని తెలిపారు. ఈ నెలలో పోయినట్లు ఫిర్యాదు అందిన మొత్తం 12 మొబైల్ ఫోన్లను రికవర్ చేసి, వాటి విలువ సుమారు రూ. 2,40,000 గా అంచనా వేశారు. రికవర్ చేసిన ఫోన్లను ఈ రోజు సంబంధిత యజమానులకు అధికారికంగా అందజేశారు. ఈ సందర్భంగా ూ× గారు ఎచీఎ పవన్ కుమార్ గారు మాట్లాడుతూ, ప్రజలు తమ మొబైల్ ఫోన్ పోయిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని, అలాగే జవత్‌త్శుశ్రీ జునబఅజూఎవత్ ×నవత్‌థ్ఎ =వస్త్రఅర్‌వతీ (జజు×=) పోర్టల్‌లో వివరాలు నమోదు చేయాలని సూచించారు. ప్రజల సహకారంతో మరిన్ని కేసులను త్వరగా పరిష్కరించగలమని తెలిపారు. ప్రజలు తమ విలువైన వస్తువుల విషయంలో జాగ్రత్తగా ఉండాలని, అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు.

## శివరాత్రి ఉత్సవాలకు భారీగా తరలి రావాలి

–వీరంరెడ్డి కాశీబాబు





**కిర్లంపూడి, ఫిబ్రవరి 13 (అఖండ భూమి న్యూస్):** కాకినాడ జిల్లా కిర్లంపూడి మండలం భూపాలపట్నం గ్రామంలో ఏలా నది తీరాన వేంచేసియున్న శ్రీ పర్వత వర్ధిని సమేత పంచాయతన రామలింగేశ్వర స్వామి ఆలయ వద్ద నిర్వహించే శివరాత్రి ఉత్సవాలకు భక్తులు భారీగా తరలి రావాలని భూపాలపట్నం గ్రామ సర్పంచ్,మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వీరంరెడ్డి కాశీబాబు కోరారు.జగ్గంపేట సిఐ,వైఆర్కె.శ్రీనివాస్,ఎంపీడీఓ బావిశెట్టి హరికృష్ణ,తహసీల్దార్ జె చిరంజీవిలతో కలిసి శివరాత్రి ఉత్సవ ఏర్పాట్లను పరిశీలించారు.ఈ సందర్భంగా కాశీబాబు మాట్లాడుతూ శివరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లను చేస్తున్నట్లు అయిన తెలిపారు.ఆదివారం శివరాత్రి రోజున ఏలా నదిలో పవిత్ర స్నానమాచరించి,స్వామివారిని దర్శించుకుని తీర్థ ప్రసాదములు స్వీకరించాలని కాశీబాబు ఈ సందర్భంగా కోరారు.వారి వెంట రెవిన్యూ సిబ్బంది,పోలీస్ సిబ్బంది, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## విధ్యార్థుల్లో ప్రతిభ వెలికితీసేందుకే వృత్తి విధ్యా కోర్సులు

టెక్స్టైల్ పరిశ్రమను సందర్శించిన శంఖవరం హైస్కూలు విద్యార్థులు



**శంఖవరం ఫిబ్రవరి 13 (అఖండ భూమి న్యూస్):** విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసేందుకు వారి ఆసక్తి మేరకు వృత్తి విద్యా కోర్సులను అభ్యసించడం ద్వారా వారిలో నైపుణ్యత పెరిగి, ఆయా రంగాల్లో రాణిస్తారని శంఖవరం పిఎమ్ శ్రీ హైస్కూలు ప్రధానోపాధ్యాయుడు బొమ్మిశెట్టి జగ్గారావు అన్నారు. మండల కేంద్రం శంఖవరంలోని జెడ్పి హైస్కూలులో వృత్తి విద్యా కోర్సుల్లో ఆటోమోటివ్, అగ్రికల్చర్, బ్యాంకింగ్ రంగాల్లో రెండేళ్ళగా శిక్షణ పొందిన విద్యార్థులు రావికంపాడులోని టెక్స్టైల్ పరిశ్రమను, చేబ్రోలులోని పట్టు పరిశ్రమను, ఆదర్స్ ఇంజనీరింగ్ కళాశాలలోని సైన్స్ లాబ్ లను సందర్శించి, పలు అంశాలపై విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో వృత్తి విద్యా కోర్సు ఉపాధ్యాయులు దుర్గా మణికంఠ, డి పార్వతి, మాధురి, హరికృష్ణ, కిశోర్, సూర్యావతి తదితరులు పాల్గొన్నారు.

## పబ్లిక్ ఇమేజ్ కార్యక్రమ నిర్వహణ



**కాకినాడ ఫిబ్రవరి 13 (అఖండ భూమి న్యూస్):** రోటరీ గోల్డెన్ జూబ్లీ క్లబ్ ఆధ్వర్యంలో పబ్లిక్ ఇమేజ్ సేవా కార్యక్రమంలో భాగంగా క్లబ్ అధ్యక్షులు డాక్టర్ టీవీ గోపీనాథ్ ఆధ్వర్యంలో కార్యదర్శి డాక్టర్ సానా ప్రవీణ్ చే రోటరీ సభ్యుల వాహనాలపై ధరించే రోటరీ స్టిక్కర్స్ ను శుక్రవారం రోటరీ అసిస్టెంట్ గవర్నర్ అప్పసాని కృష్ణకుమారి ఆవిష్కరించారు. క్లబ్బు ప్రత్యేక సమావేశం ఉపాధ్యక్షులు మాజేటి పవన్ అధ్యక్షతన రోటరీ సమావేశ మందిరంలో జరిగింది. రోటరీ సభ్యులు తమ వాహనాలకు ఏర్పాటు చేసే ప్రత్యేక రోటరీ వీల్ స్టిక్కర్లను సభ్యులందరికీ ఉచితంగా పంపిణీ చేయడం జరుగుతుందని కార్యదర్శి డాక్టర్ సానా ప్రవీణ్ ప్రకటించారు. డాక్టర్ గోపినాథ్ ఆధ్వర్యంలో గత 8 మాసాలుగా అనేక సేవా కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించామని చెప్పారు. కార్యక్రమంలో క్లబ్ కోశాధికారి ఉదయ్ చక్రవర్తి,చిరంజీవి రెడ్డి, నల్లమిల్లి మాచారెడ్డి, భూపేంద్ర, దాసరి సాయి కృష్ణ, వరశు రామ్, సోనీ బుజ్జి, ఉమామహేశ్వరరావు పలువురు పాల్గొన్నారు.

అఖండ భూమి

శనివారం 14-02-2026

## బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఫుడ్ ఫెస్టివల్

రకరకాల వంటలతో స్టాళ్లు ఏర్పాటు చేసిన విద్యార్థులు



**బెల్లంపల్లి ఫిబ్రవరి 13(అఖండ భూమి న్యూస్):** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం ఫుడ్ ఫెస్టివల్ ఏర్పాటు చేసినట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ కాంపల్లి శంకర్ తెలిపారు.కళాశాల ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్ కోఆర్డినేటర్ ఎంఏ రేష్మ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించినట్లు పేర్కొన్నారు.కళాశాల అకాడమిక్ కార్యక్రమాలలో భాగంగా ఈ ఫుడ్ ఫెస్టివల్ చేపట్టినట్లు చెప్పారు.

**ఘుమఘుమలాడిన వంటకాలు**

ఈ సందర్భంగా విద్యార్థులు వండి తీసుకువచ్చిన వంటకాలు కళాశాల వాతావరణంలో ఘుమఘుమలాడాయి. రవ్వ లడ్డు, గులాబ్ జామ్,మోతిచూర్ లడ్డు, నువ్వుల పట్టి, పల్లి పట్టి తదితర మిఠాయిలతో పాటు గారెలు, ముద్ద గారెలు, మక్కా గారెలు, మిర్చి బజ్జి వంటి కారపు ఆహార పదార్థాలు సైతం ఆకట్టుకున్నాయి. వాటిని ప్రిన్సిపాల్ మరియు అధ్యాపకులతో పాటు విద్యార్థులు కూడా రుచి చూసి ఆయా విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ కాంపల్లి శంకర్, ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్ కోఆర్డినేటర్ ఎంఏ రేష్మ,అసిస్టెంట్ ప్రొఫెసర్లు,అధ్యాపకులు,సూపర్డెంట్ పి శ్రీనివాస్ బోధనేతర సిబ్బంది,విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు...

## అంధకారంలో గాంధీనగర్...







**మోత్కూరు ఫిబ్రవరి 13.(అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూరు మున్సిపాలిటీ పరిధిలోని గాంధీనగర్ ఎస్సీ కాలనీలో శుక్రవారం నాడు మధ్యానం చెట్టును డీ కొట్టడంతో విరిగిన చెట్టు మూడు విద్యుత్ స్తంభాలు విరిగి పడటంతో స్పందించిన విద్యుత్ అధికారులు రెండు స్తంభాలను తొలగించి, మరొకటి అలాగే వదిలేయడంతో నడిరోడ్డుపై వేలాడుతున్న విద్యుత్ తీగలు . ఎప్పుడూ ఏ ప్రమాదం జరగనుందోనని కాలనీ వాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. విద్యుత్ సరఫరా లేక కాలనీ వాసులు అంధకారంలో బిక్కు బిక్కు మంటూ గడుపుతున్నారు. వెంటనే విద్యుత్ అధికారులు స్పందించి విద్యుత్ సరఫరా చేయాలని కోరారు.

## బస్వాపూర్ రిజర్వాయర్కు నీటిని విడుదల చేసిన ప్రభుత్వ విప్





**ఆలేరు ఫిబ్రవరి 13.(అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా బస్వాపూర్ రిజర్వాయర్ కు మల్లన్న సాగర్ 15వ కాల్వ నుండి నీటిని శుక్రవారం నాడు ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య విడుదల చేశారు. జగదేపూర్ మండలం పీర్లపల్లి గ్రామం వద్ద ఉన్న 15వ కాల్వ ప్యాకేజీ నుండి గేట్ వాల్‌ను తిప్పి, రైతుల కోరిక మేరకు నీటిని విడుదల చేశారు. ఈ నీటి విడుదలతో యాదగిరిగుట్ట పరిసర ప్రాంతాల రైతులకు సాగునీటి సమస్యకు ఉపశమనం లభించనుందని అన్నారు. నీటిని విడుదల చేసిన అనంతరం గంగమ్మకు కొబ్బరికాయలు కొట్టి, పూలు చల్లి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు మంచి పంటలు పండించి, ఆర్థికంగా అభివృద్ధి చెందాలని గంగమ్మ తల్లిని ప్రార్థించారు. రైతుల సంక్షేమం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అన్నారు, సాగునీటి అందుబాటు ద్వారా వ్యవసాయం అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. రైతుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని నీటి పంపిణీ చేపట్టినట్లు చెప్పారు. భవిష్యత్తులో రైతులకు అవసరమైన సహాయం అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎన్నికలలో ఖాతా తెరిచిన కవిత






**హైదరాబాద్ ఫిబ్రవరి 13.(అఖండభూమి న్యూస్):** మున్సిపల్ ఎన్నికలలో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత నేతృత్వంలోని ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ (ఎఐఏఫ్బి) అభ్యర్థులు 10 వార్డులకు గాను 08 స్థానాలను కైవసం చేసుకుని ఛైర్మెన్ పదవిని సొంతం చేసుకున్నారు....

## చైర్ పర్సన్, వైస్ చైర్మన్ రేసులో గెరిగంటి ఫ్యామిలీ..?

కామారెడ్డి మున్సిపల్ కింగ్ మేకర్ బీఆర్ఎస్..



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; ఫిబ్రవరి 13 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి మున్సిపాలిటీ ఎన్నికలలో ఏ పార్టీకి పూర్తిస్థాయిలో మెజార్టీ రాకపోవడంతో ప్రస్తుతం బీఆర్ఎస్ పార్టీ కింగ్ మేకర్ గా మారింది. కామారెడ్డి మున్సిపల్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ 19 , బిజెపి పార్టీ 16, బీ ఆర్ఎస్ పార్టీ 11, స్వతంత్ర అభ్యర్థులు 3 కౌన్సిలర్లుగా విజయం సాధించడంతో హాంగ్ పరిస్థితి ఏర్పడింది. ఏ పార్టీకి పూర్తిస్థాయి మొత్తం 49 కౌన్సిలర్ల గాను 25 మంది కౌన్సిలర్ల మెజార్టీ అవసరం ఉండడంతో క్లిష్ట పరిస్థితులు ఏర్పడ్డాయి. స్వతంత్ర అభ్యర్థులతో పాటు బీ ఆర్ఎస్ పార్టీ మద్దతు తప్పనిసరి కావడంతో కాంగ్రెస్, బిజెపి పార్టీ మద్దతు దారుల కోసం అన్వేషణ చేపట్టారు. విజయం సాధించిన ఆయా పార్టీలు కౌన్సిలర్లను తమ ఆధీనంలో ఉంచుకోవడంతో మద్దతు కోసం చర్చలు చేపడుతున్నారు. కింగ్ మేకర్ టిఆర్ఎస్ పార్టీ మద్దతు తప్పనిసరి కావడంతో ఏ పార్టీకి మద్దతు ఇస్తారు అని ఆయా పార్టీల శ్రేణులు ఉత్కంఠగా ఎదురు చూస్తున్నారు. బీఆర్ఎస్ పార్టీలో 11 మంది కౌన్సిలర్లు విజయం సాధించగా వారిలో 46వ వార్డులో గేరిగంటి స్వప్న లక్ష్మీనారాయణ, 47 వ వార్డులో గేరిగంటి లక్ష్మీనారాయణ భార్యాభర్తలు విజయం సాధించగా టిఆర్ఎస్ పార్టీ తరఫున పూర్తిస్థాయిలో మద్దతు లేకుండా ఇతరులు మద్దతు అందిస్తే చైర్పర్సన్, వైస్ చైర్మన్ రేసులో గెరిగంటి ఫ్యామిలీ ఉన్నట్లు ప్రకటించారు. కామారెడ్డి మున్సిపాలిటీ పై ఎవరి మద్దతుతో ఏ పార్టీ జెండా ఎగరవేస్తుందో వేచి చూడాల్సిందే. ఊహించని తరహాలో చైర్పర్సన్, వైస్ చైర్మన్ పేరు తెరమీదకి రావడంపై కామారెడ్డి పట్టణ ప్రజలు చర్చించుకుంటున్నారు.

## వివిధ మున్సిపాలిటీలలో మండల ఆడపడుచుల విజయం











**రాజపేట ఫిబ్రవరి 13. (అఖండభూమి న్యూస్):** ఫిబ్రవరి 11న జరిగిన మున్సిపల్ ఎన్నికలలో రాజపేట మండలానికి చెందిన ఆడపడుచులు వివిధ పట్టణాలలో కౌన్సిలర్ గా విజయం సాధించి, మండలానికి పేరు ప్రఖ్యాతలు తీసుకువచ్చారు. శుక్రవారంనాడు జరిగిన ఓట్ల లెక్కింపులో రాజపేట మండలంలోని నమిలి గ్రామానికి చెందిన గుడి కంటి వెన్నెల రాము (ఆరే వెన్నెల) జనగామ మున్సిపాలిటీలో బిఆర్ఎస్ పక్షాన 9వ వార్డు నుండి విజయం సాధించారు. మండలంలోని పుట్టగూడెం గ్రామానికి చెందిన బిట్టు సరోజ హరీష్ యాదగిరిగుట్ట మున్సిపాలిటీ ఎన్నికలలో ఐదో వార్డ్ నుండి కాంగ్రెస్ పార్టీ తరఫున బరిలోకి దిగి గెలుపొందారు. రాజపేట మండల కేంద్రానికి చెందిన భువనేశ్వరి శివ బిఆర్ఎస్ పార్టీ పక్షాన యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని మున్సిపాలిటీ పరిధిలోని ఒకటో వార్డు నుండి బిఆర్ఎస్ పక్షాన విజయాన్ని సొంతం చేసుకున్నారు. ఆలేరు మున్సిపాలిటీ పరిధిలోని ఏడవ వార్డులో కాంగ్రెస్ తరఫున పోటీ చేసి , విజయం సాధించిన బీజన బలమని భాస్కర్ మండలంలోని నరసాపురం గ్రామానికి చెందిన ఆడపడుచు. రాజకీయంగా మహిళలు అభివృద్ధి చెందేందుకు సహకరించిన భర్తలు ఆదర్శంగా నిలిచారు. రిజర్వేషన్లు అనుకూలించడంతో మహిళలను పోటీల్లో నిలబెట్టి తమ శక్తి, యుక్తులను అడ్డుపెట్టి గెలిపించడంలో కృషిచేసి, విజయం సాధించారు. నాలుగు గ్రామాలకు చెందిన మండల ప్రజలు ఈ ఎన్నికల ఫలితాలలో హర్షం వ్యక్తం చేస్తూ, సంబరాలు జరుపుకున్నారు. యాదగిరిగుట్ట మున్సిపల్ ఎన్నికలలో ఏడవ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పెలిమెల్లి లావణ్య శ్రీధర్ విజయం సాధించడానికి హర్షిస్తూ రాజపేట కాంగ్రెస్ నాయకులు లావణ్యను శాలువాలతో సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. మున్సిపల్ ఎన్నికల సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నమిలి మహేందర్ గౌడ్ నేతృత్వంలో వార్డులోని ప్రతి ఇంటికి వెళ్లి లావణ్య గెలుపు కోసం చేసిన కృషి ఫలించిందని ఈ సందర్భంగా పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## కామారెడ్డి బల్దియా విజేతలు వీరే...




**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; ఫిబ్రవరి 13 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి మున్సిపల్ లో 49 వార్డుల కౌంటింగ్ కలెక్టర్ ప్రాంగణంలోని కార్యాలయం సమీపంలోని ఏ ఎమ్ సీ గోదాంలో శుక్రవారం నిర్వహించారు. ఒకటో వార్డు కాంగ్రెస్ అభ్యర్థి మహేష్, రెండో వార్డ్ కాంగ్రెస్ అభ్యర్థి ధరావత్ మోతిలాల్, మూడో వార్డులో ఇండిపెండెంట్ అభ్యర్థి షేక్ బబ్లు, నాలుగవ వార్డ్ కాంగ్రెస్ అభ్యర్థి షేక్ జావిద్, ఐదవ వార్డ్ కాంగ్రెస్ అభ్యర్థి త హాసిన్ ఉన్నిసా, ఆరవ వార్డ్ కాంగ్రెస్ అభ్యర్థి నీట్టు గంగాధర్, 7వ వార్డు బిఆర్ఎస్ అభ్యర్థి ఫారిన్, ఎనిమిదో వార్డ్ బిజెపి అభ్యర్థి శ్రీధర్ రెడ్డి, తొమ్మిదవ వార్డ్ బిజెపి అభ్యర్థి నరేందర్ రెడ్డి, పదవ వార్డ్ బిజెపి అభ్యర్థి కాసర్ల మాధవి, 11వ వార్డు బిజెపి అభ్యర్థి కాసర్ల రాణి శ్రీనివాస్, 12వ వార్డు బి ఆర్ ఎస్ అభ్యర్థి కాసర్ల గోదావరి, 13వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి కొత్తపల్లి లలిత, 14వ వార్డ్ కాంగ్రెస్ అభ్యర్థి రామ్ శెట్టి హర్షిత, 15వ వార్డ్ కాంగ్రెస్ అభ్యర్థి సూరోజ్ వనిత, 16వ వార్డ్ బిజెపి అభ్యర్థి యాడారం ప్రియాంక, 17 వ వార్డు బి.ఆర్.ఎస్ అభ్యర్థి లోలం శ్రీనివాస్, 18 వ వార్డు, 19వ వార్డు బిజెపి అభ్యర్థి భాను ప్రకాష్, 20వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి కళ్లెం సావిత్రి, 21వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి తాటి లావణ్య, 22వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి ఆఫ్రిన్ సుల్తానా, 23వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి సుల్తానా బేగం, 24వ వార్డ్ 25వ వార్డు బిజెపి అభ్యర్థి డాకి అరవింద్ రాజ్, 26వ వార్డు బిజెపి అభ్యర్థి గంట మధు కృష్ణ, 27వ వార్డు టిఆర్ఎస్ అభ్యర్థి గోపు బాలమణి, 28వ వార్డు బిఆర్ఎస్ అభ్యర్థి మామిండ్ల లక్ష్మణ్, 29వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి అంజాద్, 30 వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి ఫాతిమా, 31 వ వార్డు బి ఆర్ ఎస్ అభ్యర్థి సయ్యద్ అజీజ్, 32 వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి గ్యార అఖిల, 33 వ వార్డు బిజెపి అభ్యర్థి కుంటా లక్ష్మారెడ్డి, 34వ వార్డు బిజెపి అభ్యర్థి గాండ్ల సుజిత, 35వ వార్డు బిజెపి అభ్యర్థి భోజన్న గారి వినోద, 36వ వార్డు బిజెపి అభ్యర్థి కైరాహుల్ గౌడ్, 37వ వార్డ్ బిఆర్ఎస్ అభ్యర్థి అరకల ప్రభాకర్ యాదవ్, 38వ వార్డు ఇండిపెండెంట్ అభ్యర్థి ఇప్ప ఉమారాణి, 39వ వార్డ్ బిజెపి అభ్యర్థి మోటూరి శ్రీకాంత్, 40 వ వార్డ్ ఇండిపెండెంట్ అభ్యర్థి సాహెబ్ నాగమణి, 41వ వార్డ్ కాంగ్రెస్ అభ్యర్థి కాళ్ల రాజమణి, 42వ వార్డు బిజెపి అభ్యర్థి పెద్ద బోయిన శ్వేత, 43 వ వార్డు బిజెపి అభ్యర్థి తోట వంశీకృష్ణ, 44వ వార్డు బిజెపి అభ్యర్థి ప్రీతి, 45వ వార్డ్ టిఆర్ఎస్ అభ్యర్థి పిట్ల వేణుగోపాల్, 46వ వార్డ్ బిఆర్ఎస్ అభ్యర్థి గరిగంటి స్వప్న, 47 వ వార్డు బిఆర్ఎస్ అభ్యర్థి గరిగంటి లక్ష్మీనారాయణ, 48 వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి కాంగ్రెస్ అభ్యర్థి ఫిరోజ్ సుల్తానా, 49వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి పేరు లో గెలిచినట్లు ఎన్నికల అధికారులు ప్రకటించారు, వారికి కౌన్సిలర్ లు గా నియామక పత్రాలను రిటర్నింగ్ ఆఫీసర్లు అందజేశారు.

# కోటి నిధుల తన్నా

# గొప్ప నిధి బ్రహ్మగుండం

- ఆలయం చుట్టూ ఉద్యానవనం మధ్యలో బ్రహ్మగుండేశ్వరుడు.
- మహిమలు గల క్షేత్రం బ్రహ్మ గుండ క్షేత్రం.
- 15 ఆదివారం రాత్రి కళ్యాణం.. 17 రథోత్సవం.
- సర్వ దోష విమోచన ఆలయం బ్రహ్మేశ్వరుడి సన్నిధి.
- దాతల సహకారంతో ఉచిత బస్సు సౌకర్యం ఏర్పాట్లు.
- వెల్దుర్తి సమీపాన నిలిచిన బ్రహ్మ గుండ క్షేత్రం భక్తులను ఆకర్షణకు గురిచేస్తుంది.
- జాగరణ రాత్రి దాతలు సహకారంతో అల్పాహార విందులు ఏర్పాటు.
- భక్తులకు మెరుగైన సౌకర్యాలు ఏర్పాటు..
- బ్రహ్మగుండ క్షేత్రంలోని పాత కోనేరు నందు దేవకన్యలు నీటి మీద కోలన్నలు ఆడేవారు.









**కర్నూలు ప్రతినిధి (వెల్దుర్తి) ఫిబ్రవరి 13 (అఖండ భూమి న్యూస్)** : వెల్దుర్తి పట్టణానికి నాలుగు కిలోమీటర్ల దూరంలో వెలసిన కామేశ్వర సహిత బ్రహ్మేశ్వర స్వామి ఆలయం ఉంది. ప్రముఖ శైవ క్షేత్రాలలో ముఖ్యమైన క్షేత్రం బ్రహ్మగుండేశ్వర క్షేత్రం. ఈ క్షేత్రానికి అనుకొని మెనీ రహదారి ఏర్పడడంతో భక్తులకు రాకపోకలు ఎంతో సౌకర్యావర్ధంగా ఉంది. దీంతో భక్తులు ఎల్లవేళలా వచ్చి మొక్కులు తీర్చుకుంటారు. ఈ ఆలయానికి చుట్టూ కొన్ని దశాబ్దాల కాలం నుండి ఉన్నటువంటి వృక్షాలు ఉన్నాయి. ఈ వృక్షాలకు ఎంతో మహిమలు గలవు. ఈ వృక్షాలు ఒక ఉద్యానవనంలా ఏర్పాటు కావడం జరిగింది. ఈ వృక్షాలను ఎక్కి క్రిందికి దూకితే ప్రాణాలు ఉండవని చరిత్ర ఆనవాలు తెలుపుతున్నాయి. అదేవిధంగా ఈ బ్రహ్మేశ్వరుని సన్నిధి నందు సర్పములు కాటు మనుషులకు కాటు వేస్తే ప్రాణాపాయం ఉండదని చరిత్ర చెబుతోంది. ఈ ఆలయానికి రెండు కోనేరులు కలవు పాత కోనేరు నందు దేవకన్యలు నీటి మీద కోలన్న ఆటలు ఆడేవారు అని చరిత్ర మానవాళి చెబుతున్నాయి.

**బ్రహ్మగుండ క్షేత్రం యొక్క చరిత్ర :** బ్రహ్మగుండం క్షేత్ర మహాత్యము పూర్వము ద్వాపర యుగమున “జనమేజయ” మహారాజు సర్పయాగం నిర్వహించి సర్పశాపము వలన కుష్టు వ్యాధి పీడితుడాయెను. ఆ వ్యాధి నివృత్తి కొరకై “బ్రహ్మేశ్వర స్వామి” వారిని ప్రతిష్ఠ చేసినట్లు చారిత్రక ఆధారముగా కనబడుచున్నది. ధర్మాంగదుడను రాజు ఋషి శాపము వలన సర్పాకృతిని పొందెను. తీర్థయాత్ర సందర్శనముల వలన శాపవిమోచనము కలుగునని ధర్మాంగదుని సతీమణి తెలుసుకొని సర్పాకృతి గల తన భర్తను తలమీద వుంచుకొని కాశీ ప్రయాగాది సమస్త తీర్థక్షేత్రములు తిరిగిననూ శాప విముక్తి కలుగలేదు. చివరికి శ్రీ బ్రహ్మగుండేశ్వర స్వామి క్షేత్రం నందలి పుష్కరిణిలో స్నానం ఆచరించి బ్రహ్మేశ్వరుని సేవించగా సర్పాకృతి గల ధర్మాంగదుడు శాపవిమోచితుడై తిరిగి మానవునిగా అవతరించెను. ఇటువంటి మహిమాన్వితమైన శ్రీ బ్రహ్మగుండేశ్వర స్వామి క్షేత్ర దర్శనం భక్తాదులకు సమస్త సుఖశాంతులు,ఆయురారోగ్య ఐశ్వర్యములు కలుగజేయుననుటలో సందేహం లేదు. ప్రతి సంవత్సరం భక్తుల రవాణా సౌకర్యార్థం కొరకు ఉచిత బస్సులు సౌకర్యం ఏర్పాటు చేస్తారు. అదేవిధంగా మహా శివరాత్రి రోజు జాగరణ చేయడానికి వచ్చిన భక్తులకు రక్షణ అర్థం గా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేస్తారు. విద్యుత్తు దీపాలు చుట్టూ ఏర్పాటుచేసి భక్తులకు ఎక్కడ కూడా ఇబ్బందులు లేకుండా ఈవో రామాంజనేయులు ఏర్పాట్లు చేస్తున్నారు.

**శివరాత్రి ఉత్సవాలు ఘనంగా**

ఈ నెల 15వ తేదీ ఆదివారం అర్ధరాత్రి శివరాత్రి జాగరణ నిర్వహించనున్నారు. రాత్రి 12.45 గంటలకు శివపార్వతుల కల్యాణ మహోత్సవం జరుగుతుంది. నాటక ప్రదర్శన ఉంటుంది. 16వ తేదీన ప్రత్యేక పూజలు, 17వ తేదీన మహా రథోత్సవం వైభవంగా నిర్వహించనున్నారు. ఉత్సవాల సందర్భంగా వెల్దుర్తి నుంచి బ్రహ్మగుండ క్షేత్రానికి ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తున్నట్లు ఆలయ ఈఓ ఆంజనేయులు, ఉత్సవ నిర్వాహకుడు బొమ్మన రాజశేఖరరెడ్డి తెలిపారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామివారి కృప పొందాలని ఆలయ అధికారులు కోరారు.



# బీజేపీకే 'మహా' పీఠం



మహారాష్ట్ర ఎన్నికల్లో భారీ విజయం సాధించిన మహాయుతి కూటమి సీఎం అభ్యర్థిని ఖరారు చేసేందుకు చాలా రోజులే తీసుకున్నది. ఎట్టకేలకు ముఖ్యమంత్రిగా దేవేంద్ర ఫడ్నవీస్ గద్దెనెక్కారు. చివరి నిమిషం దాకా సీఎం పదవి కోసం పట్టుబట్టిన ఏక్‌నాథ్ షిండే తన బెట్టు వీడి ఓ మెట్టు దిగి ఉప ముఖ్యమంత్రి పదవి తీసుకునేందుకు సిద్ధపడ్డారు. రెండో ఉప ముఖ్యమంత్రి పదవిలో అజిత్ పవార్ యథావిధిగా ఒదిగిపోయారు. కూటమిలో అత్యధిక స్థానాలకు పోటీ చేసి సొంతంగా మెజారిటీ సాధించాలనుకొని రంగంలోకి దిగిన బీజేపీ మ్యాజిక్ ఫిగర్‌కు కొద్ది దూరంలోనే ఆగిపోయింది. కేంద్రంలో మోదీ సర్కార్ లాగే ఇక్కడా బీజేపీకి మిత్రుల అవసరం తప్పనిసరైంది. అందుకే అత్యున్నత పదవిపై అంతగా మల్లగుల్లాలు పడాల్సి వచ్చింది. ఏదేమైనప్పటికీ కూటమి పక్షాల మెడలు వంచి ఫడ్నవీస్‌కు పట్టం కట్టించి తన పంతం నెగ్గించుకున్నది. దీంతో మహారాష్ట్ర మరోసారి పూర్తిగా బీజేపీ వశమైపోయిందని భావించవచ్చు. బీజేపీ అధినాయకత్వం తరఫున సీఎం ఎంపిక తతంగంలో పాల్గొన్న కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ 'డబుల్ ఇంజిన్ సర్కారు' ఏర్పడినట్టు వ్యాఖ్యానించడమే అందుకు ఓ సూచనగా భావించాలి. ఫలితాలు వెలువడిన తర్వాత పక్షం రోజుల పాటు సుదీర్ఘంగా సాగిన బేరసారాల ఫలితంగా ఏక్‌నాథ్ షిండే తన సీఎం అవతారాన్ని చాలించాల్సి వచ్చింది. శివసేనను చీల్చి బీజేపీని అధికారానికి చేరువగా తెచ్చినందుకు, రెండున్నరేండ్లు అధికారంలో కొనసాగడమే కాకుండా మరోసారి కూటమిని గెలుపుబాట పట్టించినందుకు తనకే మరోసారి సీఎం పదవి ఇవ్వాలనే వాదనపై బీజేపీని ఆయన ఒప్పించలేకపోయారు. అయితే, చివరి నిమిషం దాకా ఉత్కంఠ మాత్రం కలిగించారు. బీజేపీ నాయకత్వం ఆయనకు ఏయే హామీలిచ్చి దారికి తెచ్చుకుందో తెలియదు. రెండో స్థానంలో సర్దుకునేందుకు షిండే అంగీకరించక తప్పలేదు. దీనిని కేవలం ఒకటో స్థానం నుంచి రెండో స్థానంలోకి మారడంగా మాత్రమే చూడలేం. తాజా పరిణామాలను నిశితంగా గమనిస్తే షిండే రాజకీయ భవితవ్యం డోలాయమానంలో పడినట్టేనని చెప్పవచ్చు. ఆయన మరోసారి సీఎం అయ్యే అవకాశాలు ఇక లేనట్టేనని భావించాలి. పైగా షిండే వర్గం సంఖ్యాబలం కూడా బీజేపీని లొంగదీసుకునే స్థాయిలో లేకపోవడం గమనార్హం. ఒకవేళ షిండే వర్గం మద్దతు లేకపోయినా అజిత్ పవార్ వర్గం అండతో సర్కారు ఏర్పాటుచేసే అవకాశం బీజేపీకి ఉండనే ఉన్నది. నిన్న షిండే శివసేనను చీల్చినట్టుగానే రేపు బీజేపీ షిండే వర్గాన్నీ చీల్చి తన అధికారాన్ని పదిలం చేసుకున్నా ఎవరూ చేయగలిగింది ఏమీ లేదు. ఎందుకంటే సొంత ఎజెండాను అమలు చేసేందుకు పూర్తి అధికారం తనకే ఉండాలని ఆ పార్టీ కోరుకుంటుందనేది జగమెరిగిన సత్యం. దేశంలో అప్రతిహత ఆధిపత్యాన్ని కోరుకునే బీజేపీ షిండే వంటి ప్రాంతీయ పార్టీల నేతలను వాడుకొని ఆపై వదిలించుకుంటుంది. ఇది జగమెరిగిన సత్యం. థాక్రే కుటుంబానికి నమ్మకద్రోహం చేసిన షిండేను బీజేపీ ఎన్నటికీ విశ్వసించదు గాక విశ్వసించదు. పైకి కాంగ్రెస్ ముక్త్ భారత్ అంటుండవచ్చు. కానీ, అంతిమంగా ప్రాంతీయ పార్టీలను లేకుండా చేయడం ఆ పార్టీ లక్ష్యమనేది గుర్తుంచుకోవాలి. మహారాష్ట్ర పరిణామాలు బీహార్ సీఎం నితీశ్ కుమార్ వంటివారికి కనువిప్పు కావాలి.

# గ్యాస్ట్రిక్ బెలూన్‌తో ఊబకాయానికి చెక్

**సిలికాన్ బెలూన్ తయారుచేసిన అమెరికా పరిశోధకులు**

**కడుపును నిండుగా ఉంచి.. తక్కువ తినేలా చేస్తుంది!**



న్యూయార్క్: ఊబకాయాన్ని తగ్గించేందుకు ఉపయోగపడే కొత్త గ్యాస్ట్రిక్ బెలూన్‌ను అమెరికాలోని మసాచుసెట్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ(ఎంఐటీ)కి చెందిన పరిశోధకులు రూపొందించారు. సిలికాన్‌తో తయారుచేసిన ఈ బుడగను కడుపులోకి పంపించి, ఆహారం తక్కువ తినేలా చేయవచ్చు. తద్వారా శరీర బరువును అదుపులో ఉంచుకోవచ్చు. ఈ గ్యాస్ట్రిక్ బెలూన్‌కు సంబంధించిన వివరాలు 'డివైజ్' అనే జర్నల్‌లో ప్రచురితమయ్యాయి. ఇప్పటివరకు ఉన్న గ్యాస్ట్రిక్ బెలూన్‌లను ఊబకాయుల కడుపులోకి పంపించి సెలైన్ నింపుతారు. దీంతో వారి కడుపు నిండుగా అనిపించి ఆహారం తక్కువ తీసుకుంటారు. అయితే, ఒకసారి ఈ బుడగ ఉన్నట్టు శరీరం అలవాటు చేసుకుంటే దీని సమర్థత తగ్గిపోతుంది. ఈ నేపథ్యంలో ఎంఐటీకి చెందిన ఇంజినీర్లు కొత్త డిజైన్‌తో గ్యాస్ట్రిక్ బెలూన్‌ను అభివృద్ధి చేశారు.

**కడుపు లోపల బెలూన్.. బయట పంప్**

సిలికాన్‌తో చేసిన ఈ బెలూన్‌ను కడుపులోకి పంపించిన తర్వాత ఆహారం తీసుకునే ముందు గాలి ఊదాలి. దీంతో తినే ఆహార పరిమాణం తగ్గుతుంది. తిన్న తర్వాత బెలూన్ నుంచి గాలి తీసేయాలి. ఇలా చేయడం వల్ల మిగతా గ్యాస్ట్రిక్ బెలూన్ల కంటే ఎక్కువగా కాలం ఈ బెలూన్ సమర్థంగా పని చేస్తుందని ఎంఐటీ అసోసియేట్ ప్రొఫెసర్ జియోవన్ని ట్రావెర్సో తెలిపారు. నోటితో ఆహారం తీసుకోలేని వారికి ఫీడింగ్ ట్యూబ్‌ను కడుపులోకి పంపించినట్టుగానే ఈ గ్యాస్ట్రిక్ బెలూన్‌ను కూడా పంపిస్తారు. దీనికి అనుసంధానంగా బయట చర్మానికి ఒక చిన్న పంప్‌ను ఏర్పాటుచేస్తారు. దీని ద్వారా కడుపు లోపలి బెలూన్‌లోకి అవసరమైనప్పుడు గాలి పంపించొచ్చు లేదా తీసేయొచ్చు. ఈ బుడగను జంతువులపై ప్రయోగాలు జరపగా, అవి తినే ఆహారం 60 శాతం మేర తగ్గిపోయిందని తేలింది. ప్రస్తుత ఊబకాయ చికిత్సలు ఫలించని వారికి ప్రత్యామ్నాయంగా ఈ గ్యాస్ట్రిక్ బెలూన్‌ను వినియోగించవచ్చని పరిశోధకులు చెప్తున్నారు.

# దడపుట్టిస్తున్న బ్లీడింగ్ ఐ వైరస్ 15 రోజుల్లో 150 మంది మృతి



కాంగో, డిసెంబర్ 6: ప్రపంచ దేశాలు 'బ్లీడింగ్ ఐ వైరస్' మహమ్మారికి గజగజ వణకుతున్నాయి. ప్రస్తుతం ఆఫ్రికాను వేధిస్తున్న ఈ వైరస్ అక్కడి నైరుతి కాంగోలో తొలిసారి బయటపడింది. ఈ అంతుచిక్కని వ్యాధి కాంగోలోని క్వాంగో ప్రావిన్సులో మారణహోమాన్ని సృష్టిస్తుంది. కేవలం 15 రోజుల్లో దాదాపు 150 మందిని పొట్టనబెట్టుకుంది. దీంతో ఆ దేశ ఆరోగ్య అధికారులు హెల్త్ ఎమర్జెన్సీ జారీ చేశారు. నవంబర్ 10 నుంచి నవంబర్ 25 మధ్య కాంగో ప్రావిన్స్‌లోని పాంజీ హెల్త్ జోన్‌లో ఈ మరణాలు సంభవించాయి. అంతుచిక్కని మరణాలను గల కారణాలను అన్వేషించడానికి రోగుల నుంచి నమూనాలు సేకరించేందుకు ఒక వైద్య బృందం పాంజీ హెల్త్ జోన్ చేరుకుంది. అక్కడి ప్రాంతీయ ఆరోగ్య మంత్రి అపోలినైర్ యుంబా ప్రకారం. దీని అనారోగ్య లక్షణాలు ఫ్లూని పోలి ఉన్నట్లు తెలిపారు. రోగుల్లో అధిక జ్వరం, తీవ్రమైన తలనొప్పి, దగ్గు, రక్తహీనత వంటి లక్షణాలు కనిపిస్తున్నాయి. దీనికి చికిత్స అందుబాటులో లేకపోవడంతో అనేక మంది రోగులు తమ ఇళ్లలోనే మృత్యువాత పడుతున్నారు. డెమొక్రాటిక్ రిపబ్లిక్ ఆఫ్ కాంగోలోని ఆరోగ్య అధికారులు సమస్యాత్మక ప్రదేశాల్లో జనాల అనారోగ్యంపై నిఘా ఉంచారు. ఇది అంటువ్యాధని, మృతదేహాల దరిదాపుల్లోకి కూడా ఎవ్వరూ రావొద్దంటూ అక్కడి ప్రజలకు హెచ్చరికలు జారీ చేశారు. ఇక్కడి ఆరోగ్య సమస్యను పరిష్కరించడానికి, వైద్య సామాగ్రిని సరఫరా చేయాలని ఆరోగ్య మంత్రి అపోలినైర్ యుంబా దేశీయ, విదేశీ భాగస్వాముల సహాయం కోరారు. రోగుల సంఖ్య పెరుగుతూనే ఉంది. పరిస్థితి చాలా ఆందోళనకరంగా ఉంది. స్థానిక ఎపిడెమియాలజీ ప్రకారం, ఈ వ్యాధి మహిళలు, పిల్లలను తీవ్రంగా ప్రభావితం చేస్తున్నట్లు పేర్కొంది. మరణాల సంఖ్య వేగంగా పెరుగుతోందని, ఒక్క నవంబర్ 25వ తేదీన దాదాపు 67 మరణాలు నమోదైనట్లు అక్కడి ఆరోగ్య అధికారులు వెల్లడించారు. చైనా నుంచి శరవేగంగా ప్రపంచ దేశాలకు ప్రయాణించిన కోవిడ్ -19 వ్యాప్తితో కోట్లాది మంది ప్రాణాలు వదిలారు. కాంగోలో విజృంభిస్తున్న ఈ కొత్త వైరస్‌ను కట్టడి చేయకుంటే మరోమారు ప్రమదం ముంచుకొచ్చే అవకాశం ఉందని ప్రపంచదేశాలు ఆందోళన చెందుతున్నాయి.

# ఉమ్మడి నల్లగొండ జిల్లాలో హస్తం హవా...



**ఆలేరు ఫిబ్రవరి 13. (అఖండభూమి న్యూస్):** ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఫిబ్రవరి 11న జరిగిన మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపు శుక్రవారం నాడు జరిగింది. ఈ ఎన్నికల ఫలితాలలో నల్లగొండ కార్పొరేషన్ లో 48 స్థానాలకు గాను కాంగ్రెస్ 27, బిఆర్ఎస్ 09, బిజెపి 04, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత నేతృత్వంలోని ఫార్వర్డ్ బ్లాక్ 04, ఎంఐఎం 02 స్థానాలు గెలుచుకోగ మిర్యాలగూడెం మున్సిపాలిటీ పరిధిలోని 48 స్థానాలకు గాను కాంగ్రెస్ 31, బిఆర్ఎస్ 14, బిజెపి 01, ఇండిపెండెంట్ లు రెండు స్థానాలలో విజయాలు సాధించారు. చండూరు మున్సిపాలిటీలోని మొత్తం పది స్థానాలకు గాను కాంగ్రెస్ 06, బిఆర్ఎస్ 03, సిపిఐ ఒక స్థానాలను గెలుచుకుంది. చిట్యాల మున్సిపాలిటీ పరిధిలో 12 స్థానాలకు గాను కాంగ్రెస్ పార్టీ 09, బిఆర్ఎస్ 02, ఇండిపెండెంట్ 01 స్థానాన్ని కైవసం చేసుకున్నారు. దేవరకొండ మున్సిపాలిటీలో మొత్తం 20 స్థానాలకు గాను కాంగ్రెస్ పార్టీ 11, బిఆర్ఎస్ 05, బిజెపి 01, ఇండిపెండెంట్ 03 స్థానాలను గెలుచుకున్నారు. హాలియా మున్సిపాలిటీలో మొత్తం 12 స్థానాలకు గాను కాంగ్రెస్ పార్టీ 11, బిఆర్ఎస్ పార్టీ ఒక స్థానాలను గెలుచుకుంది. నందికొండ మున్సిపాలిటీలో మొత్తం 12 స్థానాలకు గాను కాంగ్రెస్ పార్టీ 11 గెలుచుకోగా ఒక స్థానంలో ఇండిపెండెంట్ విజయం సాధించారు. సూర్యపేట జిల్లాలోని హుజూర్నగర్ మున్సిపాలిటీలో మొత్తం 28 స్థానాలకు గాను కాంగ్రెస్ 19, బిఆర్ఎస్ 04, సిపిఎం 01, సిపిఐ 01, ఇండిపెండెంట్ లు మూడు స్థానాలలో విజయం సాధించారు. కోదాడ మున్సిపాలిటీలో మొత్తం 35 స్థానాలకు గాను కాంగ్రెస్ 27, బిఆర్ఎస్ 03, ఇండిపెండెంట్లు 05 స్థానాలలో విజయం గెలిచారు. సూర్యపేట మున్సిపాలిటీలో 408 స్థానాలకు గాను కాంగ్రెస్ 31, బిఆర్ఎస్ 11, బిజెపి 01, ఇండిపెండెంట్లు ఐదు స్థానాలను కైవసం చేసుకున్నారు. నేరేడుచర్ల మున్సిపాలిటీలో 15 స్థానాలకు గాను కాంగ్రెస్ 09, బిఆర్ఎస్ 05, ఇండిపెండెంట్ 01 స్థానంలో విజయం సాధించారు. తిరుమలగిరి మున్సిపాలిటీలో మొత్తం 15 స్థానాలకు గాను కాంగ్రెస్ 05 గెలవగా బిఆర్ఎస్ పార్టీ 10 స్థానాలలో గెలుపొంది చైర్మన్ పదవిని సొంతం చేసుకునేందుకు అర్హత సాధించింది. యాదాద్రి భువనగిరి జిల్లాలోని యాదగిరిగుట్టలో 12 స్థానాలకు గాను కాంగ్రెస్ పార్టీ 08, బిఆర్ఎస్ పార్టీ 01, బిజెపి 02, సిపిఐ 01, స్థానాలలో విజయం సాధించారు. భువనగిరి జిల్లా కేంద్రంలోని మున్సిపాలిటీలో 35 స్థానాలకు గాను కాంగ్రెస్ పార్టీ 22, బిఆర్ఎస్ 04, బిజెపి 04, ఇండిపెండెంట్ లు 05 స్థానాలలో గెలుపొందారు. ఆలేరు మున్సిపాలిటీలో మొత్తం 12 స్థానాలకు గాను కాంగ్రెస్ పార్టీ 07, బిఆర్ఎస్ 03, బిజెపి పార్టీ అభ్యర్థులు 02, స్థానాలలో విజయం సాధించారు. మోత్కూర్ మున్సిపాలిటీలో మొత్తం 12 స్థానాలకు గాను కాంగ్రెస్ పార్టీ 08, బిఆర్ఎస్ 03, ఇండిపెండెంట్ ఒక స్థానంలో గెలుపొందారు. భూదాన్ పోచంపల్లి మున్సిపాలిటీలో మొత్తం 13 స్థానాలకు గాను కాంగ్రెస్ పార్టీ 06, బిఆర్ఎస్ 05, బిజెపి 01, ఇండిపెండెంట్ ఒక స్థానంలో విజయం సాధించారు. చౌటుప్పల్ మున్సిపాలిటీలో మొత్తం 20 స్థానాలకు గాను కాంగ్రెస్ పార్టీ 13, బిఆర్ఎస్ పార్టీ 03, బిజెపి 03, సిపిఎం పార్టీ అభ్యర్థులు 01 స్థానంలో గెలుపొందారు. అఖండ భూమి న్యూస్ ఎన్నికల ఫలితాలను ముందుగా ఊహించినట్లే జిల్లాలోని అన్ని స్థానాలలో కాంగ్రెస్ పార్టీ స్పష్టమైన మెజార్టీ సాధించి, తిరుగులేని శక్తిగా ఆవిర్భవించింది....

# రాయబారమంటే అదొక్కటే కాదు



మహాభారతం అనగానే తెలుగువారికి ముందుగా శ్రీకృష్ణపరమాత్మ, కౌరవ పాండవులు, భగవద్గీత ఎలా యాదికి వస్తాయో.. శ్రీకృష్ణ రాయబారం కూడా అలాగే యాదికొస్తుంది. తెలుగు భాష మీద, తెలుగు పద్యాల మీద, తెలుగు పౌరాణిక సినిమాల మీద కాస్త పట్టు ఉన్నవారికి తిరుపతి వేంకట కవులు రాసిన 'పాండవోద్యోగ విజయములు'లోని పద్యాలు, అదిగో ద్వారక..శ్రీకృష్ణుని పడకసీను పద్యాలు వంటివి కూడా యాదికి వస్తాయి. ఇక శ్రీకృష్ణ రాయబారంలోని 'మామా సాత్యవతేయి పౌత్ర తమ్ముని కొడుకులు సగ పాలిమ్మనిరి అటుల యిష్టపడరేనియు అయిదూళ్లిమ్మనిరి అయిదుగురకు.. చెల్లియో చెల్లకో తమరు సేసిన యెగ్గులు సైచిరందరున్..' వంటి పద్యాలు గుర్తుకొస్తాయి.వేదవ్యాస భగవానుడు సంస్కృత భాష లో జయసంహిత పేరుతో మహాభారతాన్ని మొదట రాశారు. పంచమ వేదం అనదగిన మహాభారతం వేదవ్యాస మహర్షి రచన అన్నది ఎంత నిజమో.. మహాభారతంలోని సత్యవతీ సుతుడు సాత్యవతేయుడు కృష్ణద్వైపాయన వేద వ్యాసుడు అన్నది అంతే నిజం. కాబట్టి, వేద వ్యాసుని మహాభారతం రచన వాస్తవానికి అతి దగ్గరగా ఉంటుందని చెప్పవచ్చు. వ్యాస మహాభారతాన్ని చాలామంది కవులు వివిధ భాషల్లోకి అనువదించారు. మనం కవిత్రయంగా పిలుచుకు నే నన్నయ్య, తిక్కన, ఎర్రనలు తెలుగులో అనువదించారు. అంతేకాదు, దీని ఆధారంగా అనేక నాటకాలు, సినిమాలు వచ్చాయి. తెలుగులో మహాభారత వృత్తాంతం ఆధారంగా వచ్చిన అనేక సినిమాలు కథాపరంగా గాడి తప్పాయి. ముఖ్యంగా రాయబారాల విషయానికొస్తే శ్రీకృష్ణ రాయబారం ఒక్కటే మన సినిమాల్లో ఉంటుంది. నిజానికి వ్యాస మహాభారతంలో నాలుగు రాయబారాలు ఉంటా యి. కవిత్రయం రాసిన మహాభారతంలోనూ నాలుగు రాయబారాలుంటాయి. కానీ, శ్రీకృష్ణ రాయబారం మాత్రమే తెలుగునాట బాగా ప్రాచుర్యం పొందింది. అది తెలుగు నాటకాలు, సినిమాల ప్రభావమేనని చెప్పవచ్చు. ఇక మహాభారతంలోని రాయబారాల విష యానికొస్తే.. పాండవుల అరణ్యవాసం, అజ్ఞాత వాసం పూర్తయ్యాక విరాటరాజు ఉత్తర గోసంర క్షణ విషయంలో కౌరవులకు, అర్జునునికి నడుమ యుద్ధం జరుగుతుంది. ఆ యుద్ధంలో అర్జునుడి దే పైచెయ్యి అవుతుంది. కర్ణుడు కూడా ఓడిపోతా డు. ఆ తర్వాత విరాట మహారాజు, శ్రీకృష్ణుడు, ద్రుపదుడు, బలరాముడు, సాత్యకి, పాండవు లు, వారి హితులు ఒకచోట సమావేశమవుతారు. అప్పుడు పాండవుల రాజ్యం గురించి శ్రీకృష్ణుడు ప్రస్తావిస్తాడు. సమావేశంలోని అందరి ఆలోచనలను మన్నించి ద్రుపదుడు తన అగ్ర పురోహితుడిని కౌరవుల వద్దకు రాయబారిగా పంపుతాడు. ఇదే మొదటి రాయబారం. దీన్నే బ్రాహ్మ ణ రాయబారం అంటారు. హస్తినలో బ్రాహ్మణ రాయబారం జరుగుతుంది. పాండవుల అరణ్య, అజ్ఞాతవాసాలు పూర్తయ్యాయని, వారి రాజ్యం వారికివ్వాలనే అంశమే బ్రాహ్మణ రాయబారంలో ఉంటుంది. ఆ తర్వాత హస్తినలోనూ రాయబారం అంశం చర్చకు వస్తుంది. సంజయుడిని కౌరవులు తమ రాయబారిగా పంపుతారు. 'ఏదేమైనా యుద్ధం వద్దు. సుయోధనుడు ఎవరి మాట వినడు. మీరు రాజ్యాన్ని కోరవద్దు..' అన్నట్లు ఈ రాయబారం సాగుతుంది. అప్పుడు తానే కౌరవసభకు వస్తానని సంజయునితో శ్రీకృష్ణుడు చెబుతాడు. పాండవుల వద్ద నుంచి వచ్చిన సంజయుని మాటలు విని మొదట ధృతరాష్ట్రుడు భయపడతాడు. ఇక్కడే విదుర నీతులు ఉంటాయి. ఆ తర్వాత శ్రీకృష్ణ రాయబారం ఉంటుంది. ఇది మూడో రాయబారం. హస్తినకు వచ్చిన శ్రీకృష్ణుడిని ధృతరాష్ట్రుడు సాదరంగా స్వాగతం పలుకుతాడు. శ్రీకృష్ణుడు మరుసటి రోజు తను వచ్చిన విషయం చెప్పడానికి కౌరవసభకు వెళతాడు. అక్కడ జరిగిన చర్చే శ్రీకృష్ణుడిని బంధించే వరకు వెళ్తుంది. ఆ తర్వాత శకుని కుమారుడైన ఉలూకుని రాయబారం ఉంటుంది. ఇది నాలుగవ రాయబారం. ఇది తొడగొట్టు, మెడకొట్టు, పడగొట్టు అన్నట్లు ఉంటుంది. ఇలా మహాభారతంలో నాలుగు రాయబారాలు ఉంటాయి. ఈ నాలుగు రాయబారాలను నిశితంగా పరిశీలిస్తే, ఇవి సామదానభేదదండోపాయ ధర్మాలను కలిగి ఉంటా యి. ఓవైపు యుద్ధ సన్నాహాలు చేసుకుంటూనే కౌరవ, పాండవులు రాయబారాలను నడిపిస్తారు. ఒకసారి తెలుగు సాహిత్య చరిత్రను పరిశీలిస్తే కవిత్రయం అనువదించిన మహాభారతం, రకరకాల ప్రక్రియల్లో మహాభారతాలు రాసిన కవులు స్వేచ్ఛ పేరుతో అందులోని పాత్రల గుణగణాలను ఇష్టం వచ్చినట్లు మార్చేశారని చెప్పక తప్పదు. అలాగే వ్యాస భారతంలో లేని అనేక కట్టుకథలను కల్పించి రాశారు. ఇదెంత వరకు సమంజసం. ఉదాహరణకు నన్నయ్య, తిక్కన, ఎర్రనలు అంటే ఇష్టం ఉన్నవారు వారి భారతమే వాస్తవం అంటారు. అంతేతప్ప, వ్యాస భారతాన్ని పరిశీలించరు. అభిమానం హద్దులు దాటితే అవాస్తవమే వాస్తవం అవుతుంది. నేటి సినిమాల్లో జరుగుతున్నది అదే. కాబట్టి, ఇప్పటికైనా మన వేద పురాణేతిహాసాల మీద అభిమానం ఉన్న పండితులు వాస్తవాలను గ్రహించాలి. లేకుంటే రాముడుకు సీత ఏమవుతుంది? పంచ పాండవుల్లో అర్జునుడు ఉంటే బాగుంటుందా? కర్ణుడు ఉంటే బాగుంటుందా? అనే అర్థ రహిత చర్చలే అగ్రపీఠాన నిలుస్తాయి.

## ప్రపంచదేశాలు భాగ్యనగరం వైపు చూసేలా చేస్తామన్న

# సీఎం రేవంత్ ఇంతకు సర్కార్ యాక్షన్ ప్లాన్ ఏంటి



హైదరాబాద్‌ను కాలుష్య రహిత నగరంగానూ మారుస్తానంటున్నారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. అందులో భాగంగానే రూ. 5,942 కోట్లు నిధులకు పరిపాలన అనుమతులు ఇస్తూ పురపాలక శాఖ ఉత్తర్వులు జారీ చేశారు. నార్త్ టు సౌత్.. సిటీలన్నీ సమస్యలకు కేరాఫ్ అడ్రస్. ఆర్థిక రాజధాని నుంచి మొదలుకుని దేశ రాజధాని వరకు నగరాలన్నీ నరకప్రాయమే. ఏ సిటీ చూసినా ఏమున్నది గర్వకారణమన్నారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. కానీ హైదరాబాద్ నగరాన్ని మాత్రం అందరూ గర్వపడేలా తీర్చిదిద్దుతానన్నారు. ప్రపంచదేశాలు భాగ్యనగరం వైపు చూసేలా అంతర్జాతీయ నగరంగా మారుస్తానన్నారు. ఇంతకు ప్రభుత్వం యాక్షన్ ప్లాన్ ఏంటి గ్రేటర్ హైదరాబాద్‌ను గ్రేటెస్ట్‌గా ఎలా మారుస్తారు ఏ దేశమైనా హైదరాబాద్‌ను ఓ రోల్ మోడల్‌గా తీసుకోవాలంటోంది అధికార కాంగ్రెస్ ప్రభుత్వం.హైదరాబాద్‌ని అంతర్జాతీయ నగరంగా మార్చడమే ధ్యేయంగా ముందుకెళ్తోంది. అందులోభాగంగానే.. హైదరాబాద్ సిటీ ఇన్నోవేటివ్ అండ్ ట్రాన్స్‌ఫర్మేటివ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రాజెక్టులో భాగంగా పలు ఫ్లై ఓవర్ల నిర్మాణాలు, రోడ్ల విస్తరణకు ప్రభుత్వం భారీగా నిధులు కేటాయించింది. 5,942 కోట్ల రూపాయల నిధులకు పరిపాలన అనుమతులు ఇస్తూ పురపాలక శాఖ ఉత్తర్వులు జారీ చేశారు. తక్షణమే టెండర్లు పిలిచి ఈ నిధులతో పనులను చేపట్టనున్నారు. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఆరు జోన్లలో 5 ప్యాకేజీల కింద పనులను చేపట్టనున్నారు. అందులో భాగంగా సికింద్రాబాద్ జోన్‌లోని ఏవోసీ సెంటర్ చుట్టూ ప్రత్యామ్నాయ రహదారుల నిర్మాణం కోసం అత్యధికంగా 940 కోట్ల రూపాయలు విడుదలకు అనుమతులు ఇచ్చింది ప్రభుత్వం. శేరిలింగంపల్లి జోన్‌లో ఖాజాగూడ, ఐఐఐటీ జంక్షన్, విప్రో జంక్షన్ల అభివృద్ధికి రూ. 837 కోట్లు, మియాపూర్ ఎక్స్ రోడ్డు నుంచి ఆల్విన్ ఎక్స్ రోడ్డు వరకు ఆరు వరుసల ఫ్లైఓవర్, హైదరాబాద్‌ను కాలుష్య రహిత నగరంగానూ మారుస్తానంటున్నారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. అందులో భాగంగానే రూ. 5,942 కోట్లు నిధులకు పరిపాలన అనుమతులు ఇస్తూ పురపాలక శాఖ ఉత్తర్వులు జారీ చేశారు. నార్త్ టు సౌత్.. సిటీలన్నీ సమస్యలకు కేరాఫ్ అడ్రస్. ఆర్థిక రాజధాని నుంచి మొదలుకుని దేశ రాజధాని వరకు నగరాలన్నీ నరకప్రాయమే. ఏ సిటీ చూసినా ఏమున్నది గర్వకారణమన్నారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. కానీ హైదరాబాద్ నగరాన్ని మాత్రం అందరూ గర్వపడేలా తీర్చిదిద్దుతానన్నారు. ప్రపంచదేశాలు భాగ్యనగరం వైపు చూసేలా అంతర్జాతీయ నగరంగా మారుస్తానన్నారు. ఇంతకు ప్రభుత్వం యాక్షన్ ప్లాన్ ఏంటి గ్రేటర్ హైదరాబాద్‌ను గ్రేటెస్ట్‌గా ఎలా మారుస్తారు ఏ దేశమైనా హైదరాబాద్‌ను ఓ రోల్ మోడల్‌గా లింగంపల్లి నుంచి గచ్చిబౌలి వైపు మూడు వరుసలతో అండర్ పాస్ నిర్మాణానికి రూ.530 కోట్లు విడుదల చేసింది. ఇటు ఖైరతాబాద్ జోన్ పరిధిలో రేతిబౌలి నుంచి నానల్ నగర్ జంక్షన్ వరకు మల్టీ లెవల్ ఫ్లైఓవర్ నిర్మాణానికి రూ.398 కోట్లు విడుదల చేస్తూ పురపాలక శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. హైదరాబాద్‌ను కాలుష్య రహిత నగరంగానూ మారుస్తానంటున్నారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. అందులో భాగంగానే ఎలక్ట్రిక్ వాహనాలను తీసుకొస్తామన్నారు. ప్రస్తుతం నగరంలో తిరుగుతున్న డీజిల్ బస్సులు, ఆటోలను ఔటర్ రింగు రోడ్డు అవతలికి పరిమితం చేస్తామని తెలిపారు. రానున్న రెండేళ్లలో 3వేల ఎలక్ట్రిక్ బస్సులను అందుబాటులోకి తెస్తామని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. మొత్తంగా మరికొన్ని సంవత్సరాల్లో నయా హైదరాబాద్‌ను చూస్తారంటున్నారు సీఎం రేవంత్. అన్నివిధాలా అభివృద్ధి చేస్తూ ప్రపంచదేశాలు హైదరాబాద్‌వైపు చూసేలా చేస్తామంటున్నారు.

Editor, Printed, Published and Owned by"MASAPOGU ESWARAIAH ,"H.No - 77/1361-E-2-2-E, Faruk Nagar, (Srinivasa Nagar), Aditya Nagar, Kallur Estate, Kallur(M), Kurnool Dist-518003, Andhra Pradesh, R N I , APTEL 2 0 2 2 / 8 4 0 4 2"Printed at SK PUBLICATIONS, S.NO-46-683-A, BUDHAWARA PETA, KURNOOL DIST-518002, AP. E-mail : akhandabhoomitelugudaily@gmail.com, Cell : +91 9440912389, 9490315559